# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 56 | బుధవారం 26-02-2025 | పేజీలు : 12 | వెల-6





## శ్రీ మహానందీశ్వరస్వామి వారి దేవస్థానము

మహానంది - నంద్యాల జిల్లా

## 2025 మహా శివరాత్రి బ్రహ్మోత్సవముల ఆహ్వానము

2025-మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవములు తేది:24.02.2025 నుండి 01.03.2025 వరకు అత్యంత వైభవముగా జరుగును.



### కార్యక్రమము వివరములు

| తేది & వారము | ఉదయం | సాయంత్రం | రాత్రి |
|---|---|---|---|
| 24-02-2025 సోమ వారం | -- | ధ్వజారోహణం | మయూర వాహన సేవ |
| 25-02-2025 మంగళ వారము | సూర్యప్రభ వాహన సేవ | -- | సింహ వాహన సేవ |
| 26-02-2025 బుధవారము | రావణ వాహన సేవ | -- | నంది వాహన సేవ |
| మహాశివరాత్రి: | రాత్రి గం.10:00ల నుండి లింగోద్భవ కాల మహారుద్రాభిషేకము<br>రాత్రి గం.3:00ల నుండి శ్రీ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవము | | |
| 27-02-2025 గురు వారం | శేష వాహన సేవ | -- | పుష్ప పల్లకి సేవ |
| 28-02-2025 శుక్ర వారం | అశ్వ వాహన సేవ | రథోత్సవము | పుష్పశయనోత్సవము |
| 01-03-2025 శని వారం | మహాపూర్ణాహుతి & నాగబలి పూజ | త్రిశూల స్నానము ధ్వజ అవరోహణం | తెప్పోత్సవం |

కావున భక్తులు లక్షలాదిగా తరలి వచ్చి శివరాత్రి బ్రహ్మోత్సవములను ప్రత్యక్షముగా వీక్షించి సకల ఐశ్వర్యములను పొందగలరని కోరుచున్నాము. మరియు దేవస్థానము నందు నిర్మించబోవు వసతి గదులు, కాటేజీలు నిర్మించుటకు మరియు దేవస్థానము నందలి నిత్యాన్నదాన పథకమునకు గాను మహోన్నత మహారాజ పోషకులు రూ.1,00,116/- మహారాజ పోషకులు రూ.51,116/-, రాజ పోషకులు రూ.25,116/-, పోషకులు రూ.5,116/- విరాళములుగా చెల్లించి శ్రీ స్వామి అమ్మవార్ల అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము.

ఎన్.శ్రీనివాస రెడ్డి




### కడప జిల్లాలో మాజీ సీఎం జగన్

# రెండు రోజుల పర్యటన


**పల్లె వెలుగు ప్రతినిధి: ఫిబ్రవరి : 25** మ.12 గంటలకు పులివెందుల నివాసానికి చేరుకోనున్న జగన్ పలు ప్రైవేటు కార్యక్రమాలలో పాల్గొననున్న జగన్ అనంతరం పులువెందుల నివాసంలో ప్రజాదర్బార్ కార్యక్రమం రాత్రికి పులివెందులలో బస రేపు గుంత బజార్ లో నూతనంగా నిర్మిస్తున్న ఎల్.వి ప్రసాద్ ఐ హాస్పిటల్ ను ప్రారంభించనున్న జగన్ ప్రారంభం అనంతరం హెలికాప్టర్ లో బెంగళూరుకు పయనం



# సర్వం శివమయం!



# దగాపడ్డ రాష్ట్ర పునర్నిర్మాణం



- రాష్ట్రంలోని ప్రజలందరికీ వర్తింపు
- ప్రీమియం ప్రభుత్వమే కడుతుంది
- ఎన్టీఆర్ వైద్యసేవ కింద 25 లక్షలు
- గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల ఇళ్ల స్థలం
- ప్రార్థనాలయాల జోలికొస్తే వెన్నెముక విరగ్గొడతాం
- గవర్నర్ ప్రసంగానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలుకూటమి ఏర్పాటు లక్ష్యమిదే: చంద్రబాబు
- 2026 జూన్ 12 నాటికి 5 లక్షల ఇళ్ల నిర్మాణం
- స్కూల్స్ తిరిగి ప్రారంభించేనాటికి మెగా డీఎస్సీ
- మేలో తల్లికి వందనం..
- ఈ ఏడాదే అన్నదాతా సుఖీభవ
- ఒక్కో రైతుకు 3 విడతల్లో రూ.20 వేల సాయం
- ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా 'సూర్యఘర్' పథకం

అమరావతి, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. "రాష్ట్రంలోని ప్రజలందరికీ రూ.2,50,000 ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తున్నాం. ఇందుకు అవసరమైన ప్రీమియం ప్రభుత్వమే బీమాసంస్థలకు చెల్లిస్తుంది. ఆ తర్వాత రూ.25 లక్షల వరకు అయ్యే వైద్యం ఖర్చులను ఎన్టీఆర్ వైద్యసేవ కింద అందజేస్తాం" అని ప్రకటించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ మంగళవారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడారు. దగాపడ్డ రాష్ట్రాన్ని పునర్నిర్మించడం కోసమే తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిశాయని చెప్పారు. "నేను నాలుగో సారి ముఖ్యమంత్రి అయ్యాను. ఇంతకుముందు మూడుసార్లలో ఎప్పుడూ ఇంతటి ఆర్థికపరమైన ఇబ్బందులు లేవు. రాష్ట్ర అభివృద్ధి కోసం సకాలంలో స్పందించి కేంద్రం అందిస్తున్న సహకారం లేకపోతే చాలా ఇబ్బందుల్లో పడేవాళ్లం. ఒకప్పుడు కరెంటు లేని పరిస్థితి నుంచి ఇప్పుడు ఇంటిపైనే కరెంటు తయారుచేసుకునే స్థాయికి వచ్చాం. గౌరవ సభను గౌరవించే సంస్కారం లేని పార్టీ(వైసీపీ) నేడు అసెంబ్లీకి రావడం లేదు. అసెంబ్లీ అంటే గౌరవం. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఒక వేదిక. ఒక పవిత్ర దేవాలయం." అని చంద్రబాబు అన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..ప్రతిపక్ష హోదా ఇచ్చేది నేను కాదు.. ప్రజలు "41 ఏళ్ల నా రాజకీయ జీవితంలో ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీ జరగనిస్తాం.. లేదంటే వెళ్లిపోతామనే రాజకీయపార్టీని ఎన్నడూ చూడలేదు. ప్రజలు 11 సీట్లిచ్చారు. 11 గంటలకు వచ్చారు. 11 నిమిషాలున్నారు. 11:11 నిమిషాలకు వెళ్లిపోయారు. ఈ 11 నిమిషాల్లోనే స్పీకర్‌ను, గవర్నర్‌ను అవమానించారు.

# మహా శివరాత్రికి ముస్తాబవుతున్న ముచ్చట్ల




బేతంచెర్ల ఫిబ్రవరి 25 పల్లె వెలుగు నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం బేతంచెర్ల పట్టణము నుండి డోన్ కు వెళ్లే రహదారిలో,హెచ్ కొట్టాల గ్రామ బస్ స్టేజీ నుండి, సుమారు నాలుగు కిలో మీటర్ల దూరంలో ముచ్చట్ల క్షేత్రం ఉన్నది. ఆహ్లాదకరమైన వాతావరణంలో, ఎత్తైన కొండ కోనల నడుమ, పచ్చటి పచ్చిక బయల్లతో,జళజళ పారే సెలయేరు ప్రక్కన,పురాతన శైవ దేవాలయం కలదు..ముక్కోటి దేవతలు దివి నుంచి భువికి దిగి వచ్చి, ఈ ప్రాంతంలో విహరించి ఇక్కడి కోనేరులో జళకాలాడి, శివలింగాన్ని ప్రతిష్టించి పూజించి,ముచ్చటగా సంభాషించుకొని,వచ్చివెళ్లే వారని, ముక్కోటి దేవతలు నడయాడిన ఈ ప్రాంతం ముచ్చట్లగా పేరు గాంచిందని పురాణ గాథ.అలాగే శ్రీ పోతులురు వీర బ్రహ్మేంద్ర స్వామి వారు ఈ ముచ్చట్ల ప్రాంతంలో తపస్సు చేశారని,గ్రంధాలు రచించారని ,భీమునిపాడు గడివిడి అచ్చమ్మకు హితభోద చేశారని గ్రంధాలలో ఈ ముచ్చట్ల క్షేతం వ్రాయ బడిందని పెద్దల మాట. ఆగస్త్యమహా ముని ఈ ఆలయంలో శివ లింగాన్ని ప్రతిష్టించారని గ్రంధాలలో ఉన్నదని వేద పండి తుల మాట. నిర్మాణుష్యమైన, అటవీ ప్రాంత మైన ఈ ముచ్చట్ల క్షేత్ర పరిసరాల గుహలలో, మునులు తపస్సు ఆచరించే వారని పూర్వికులు చెప్పినమాట.ఈ ముచ్చట్ల దేవాలయాన్ని సుమారు 600 సంవత్సరాల పైన,రాజుల ఏలు బడి కాలంలో, రాళ్లపై అందమైన శిల్ప కళలతో ఎత్తయిన గాలి గోపురం నిర్మించారు. కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో ఉన్న,శ్రీ గోరంట్ల మాధవ స్వామి దేవాలయ గాలి గోపురం ముచ్చట్ల దేవాలయ గాలి గోపురం ఒకే నమూనాతో రాజుల కాలంలో నిర్మించారని జనం మాట.అలాగే బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన రెడ్డి గారి సుబ్బమ్మ, శతబ్ధాల క్రితం గాలి గోపురం,ఆలయ పునః నిర్మాణం చేశారు.తర్వాత కాలంలో బేతంచెర్ల కు చెందిన కీర్తి శేషులు రావు బహదూర్ బి.పి.శేషారెడ్డి ముచ్చట్ల దేవాలయము చుట్టూ, బలమైన పచ్చబండ రాళ్ళతో, పటిష్టమైన ప్రహారి గోడను, తేరు రథ శాలను నిర్మించారు. సుమారు 15 సంవత్సరాల క్రితం యామసాని పాండు రంగారెడ్డి వారి సోదరులు యామసాని జగన్ మోహన్ రెడ్డి,భాస్కర రెడ్డి రూ.3.80 లక్షలు సొంతంగా,సిజిఎఫ్ గ్రాంట్ ద్వారా రూ.15.20 లక్షలు, మొత్తంగా రూ.19 లక్షలతో ముచ్చట్ల శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవాలయ జీర్ణోద్ధారణ పనులు చేసి,విగ్రహాలను పునః ప్రతిష్టించారు.ఆలయ ధర్మకర్తగా యామసాని జగన్ మోహన్ రెడ్డి, శ్రీ స్వామి అమ్మ వార్ల సేవా కార్య క్రమాలను దగ్గరుండి కొన సాగిస్తున్నారు.అలాగే ఎపి.రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో హెచ్.కొట్టాల గ్రామ బస్ స్టేజీ దగ్గర నుండి ముచ్చట్ల దేవస్థానం వరకు రూ.3 కోట్ల వ్యయంతో,నూతనముగా బిటి.రోడ్ ను వేయించారు. అలాగే దేవాలయంలో వివిధ అభివ ృద్ధి పనులు చేయుట కొరకు సిజిఎఫ్ గ్రాంట్ నుండి ,1 కోటి 90 లక్షలు మంజూరుచేయించారు. ఇందుకు గ్రామ దాతల ద్వారా 38లక్షలు మ్యాచింగ్ కాంట్రి భ్యూషన్ చెల్లించడమైనది.డోన్ మండలం చిన్న మల్కాపురం నకు చెందిన కె. శివయ్య ఇనుప రథమును చేయించారు.కాలి నడకను,ఎద్దుల బండ్ల రస్తాను మార్చి, అందంగా మంచి తారు రోడ్ అందుబాటు లోకి రావడం వల్ల అన్ని రకాల వాహనాలలో భక్తులు, ప్రజలు తరలి వచ్చి,శ్రీ ముచ్చట్ల మల్లిఖార్జున స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహిస్తున్నారు.ఈ మహా శివరాత్రికి శ్రీ ముచ్చట్ల క్షేతం రంగు రంగుల విద్యుత్ కాంతులతో ముస్తాబు అవుతున్నది.





# చెంచుల అభివృద్ధికి నిధుల కొరత లేదు.





## చెంచుల రాజధాని పెచ్చేరువులో చెంచులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశం

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 25 . పల్లె వెలుగు ):నల్లమల అరణ్యంలోని చెంచుల అభివ ృద్ధికి నిధుల కొరత లేదని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం చెంచుల సంక్షేమం కోసం ప్రత్యేక కొత్త పథకం ఏర్పాటు చేసి వారి అభివ ృద్ధి, సంక్షేమం కోసం అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.శ్రీశైలం పాదయాత్రగా వెళ్ళుతూ నల్లమల అరణ్యంలోని చెంచుల రాజధాని పెచ్చేరువు చెంచుగూడెంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెంచు మహిళలు, గూడెం పెద్దలతో వారి సమస్యలు తెలుసుకునేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. క్రూర మ ృగాలు, విష సర్పాల మధ్య కనీస వసతులకు దూరంగా బ్రతుకుతున్నామని, అటవీ అధికారుల వేధింపులు తొలగించాలని, ఇప్పటికే ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గ ృహాల నిర్మాణం పనులు చేయకుండా అటవీ అధికారులు అడ్డుపడుతున్నారని, తదితర సమస్యలను వినతి పత్రం ద్వారా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి చెంచు మహిళలు అందించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ 20 రోజుల క్రితమే నంద్యాల పార్లమెంట్ పరిధిలోని చెంచులకు 600 లకు పైగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా పక్కా గ ృహాలు మంజూరు చేయడం జరిగిందని, సిద్దేశ్వరం, బలపాలతిప్ప, జానాలచెంచు గూడెంలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ. 4.40 కోట్ల తో తారు రోడ్డు మంజూరు చేయడం జరిగిందని, రూ. 1.50 కోట్ల నిధులతో ఈ గూడెంలలో విద్యుత్ సరఫరాకు నిధులు మంజూరు చేయించి కరెంటు పనులు పూర్తి చేశామన్నారు. చెంచు చిన్నారులను బడులకు పంపించేందుకు, వారిలో అవగాహనా కల్పించేందుకు తాను చెంచు గూడెంలలో పర్యటన చేశానని ఆమె అన్నారు. గిరిజన పాఠశాలల్లోని సమస్యలు కూడా పరిష్కరిస్తాం అన్నారు. నంద్యాల జిల్లా లోని 46 చెంచు గూడెంలు అభయారణ్యం ( కోర్ ఏరియా ) నిషేదిత పరిధిలో ఉన్నాయని పులుల సంరక్షణతో పాటు చెంచుల అభివ ృద్ధి కూడా ముఖ్యమని, అటవీ చట్టాలకు లోబడి వారి అనుమతితో చెంచుల బాగుకోసం కూడా క ృషి చేస్తాం అన్నారు. కొందరు అటవీ అధికారులు చెంచులను ఇబ్బంది పెడుతున్నారని తనకు ఫిర్యాదు రావడంతో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. శ్రీశైలం లోని ఐటీడీఏ ను ప్రక్షాళన చేసి, అక్కడ గిరిజనేతర ఉద్యోగులను తొలగించి గిరిజన ఉద్యోగులను మాత్రమే ఐ టీ డి ఏ లో విధులు నిర్వహించేలా చూడాలని ఎంపీ శబరి ని చెంచు గూడెం ల పెద్దలు కోరగా మీ డిమాండ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ద ృష్టికి తీసుకొని పోతా అని ఎంపీ శబరి హామీ ఇచ్చారు. గత వైసీపీ పాలనకన్నా మెరుగైన సేవలు చెంచులకు టీడీపీ ప్రభుత్వం అందిస్తుందని ఆమె భరోసా ఇచ్చారు.

## శబ్ద సౌందర్యపు నిధి ఓంకారం..!!

కొండకోనల్లో ఓంకార శబ్దం వినిపిస్తుంటే
తనువులో కణకణము ధ్యానం చేస్తుంది
ముచ్చటైన కొండ గిరుల్లో లింగాకారం
స ృష్టికి మహాకారమై దర్శనమిస్తుంది..!!
జ్ఞానపు దీపాల వెలుగులే ఓంకారం
నిరాకారపు జీవితాన్ని సహకారం చేస్తూ
వ్యామోహాలను కాల్చివేస్తే శబ్ద తరంగం
అజ్ఞానాన్ని చీల్చివేసే ఖడ్గమే ఓంకారం..!!
అక్షరాల అక్షంతల రూపమే ఓంకారం
కమ్ముకున్న నిరాశను తొలగిస్తూ
పెదవులపై విరబూసిన మందహాసం
శివ ధ్యానంలో కురిపించే సంపదే ఓంకారం..!!
పంచామ ృతపు రుచులను అందిస్తూ
నోటిలో అల్లుకున్న సంబరం ఓంకారం
భగవంతునికి సాక్షి భూతంగా నిలిచి
శ్వాసలో ధ్యాసలా నిలిచిందే ఓంకారం..!!
త్రివేణి సంగమ తరంగమే ఓంకారం
స్మశానములో తాండవమే కదిలితే
హ ృదయములో ఉప్పొంగే నాదం
నటరాజ లీలా విన్యాసం రూపమే ఓంకారం..!!
త్రినేత్రుని అగ్ని రూప సందర్శనం
కైలాసగిరి నిర్మలమైన రూపం ఓంకారం
సప్త స్వరాలతో కదులుతూ
విశ్వమంతా నర్తించే మహా రూపం ఈ ఓంకారం..!!

కొప్పుల ప్రసాద్
నంద్యాల
9885066235

## రీ సర్వే పనులను పరిశీలించిన డోన్ ఆర్డివో నరసింహులు.

బేతంచెర్ల ఫిబ్రవరి 25 పల్లె వెలుగు బేతంచెర్ల మండలం బుగ్గాని పల్లె గ్రామంలో రీ సర్వే గ్రామాన్నిమంగళవారం డోన్ ఆర్డివో నరసింహులు సందర్శించడం జరిగింది.రీ సర్వే ఏ విధంగా జరుగుతున్నది,రీసర్వే పట్ల ప్రజల్లో ఏ అభిప్రాయం ఉన్నదని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందఠరేగా ఆర్డీవో నరసింహులు మాట్లాడుతూ బుగ్గానిపల్లె గ్రామంలో 32 బ్లాకులుగా విభజించి, ఒక్కొక్క బ్లాక్ రోజుకు 20 ఎకరాలు రీ సర్వే చేస్తారని అన్నారు.ప్రస్తుతం రెండు టీములు పనిచేస్తున్నాయని, రైతులకు ముందుగానే ఇంటి దగ్గర 19 నోటీసులు ఇవ్వబడునని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో రైతులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డీవో నరసింహులు తోపాటు బేతంచెర్ల మండల తహసీల్దార్ ఎస్ రమేష్ బాబు, డిఐవోఎస్ సురేష్, రీ సర్వే డిటి జె.మహేశ్వర్ రెడ్డి మండల డిప్యూటీ సర్వే నాగరాజు నాయక్, గ్రామ విఆర్వో, గ్రామ సర్వేయర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మార్చిలో జరిగే ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి విద్యార్థులకు ఉచిత బస్సు కల్పించాలి



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ఫిబ్రవరి, 25 మార్చిలో జరిగే ఇంటర్మీడియట్ మరియు 10వ తరగతి విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(%ూ×ూఫీ%)కడప జిల్లా సంయుక్త కార్యదర్శి బి. పీటర్ ఆధ్వర్యంలో ప్రొద్దటూర్ ప్రజా రవాణా అధికారి డిఎం అలగే సిఐ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.లి తధితరులు పాల్గొన్నారు. పట్టణం సంయుక్త కార్యదర్శి నాని , పట్టణ ఉపాధ్యక్షుడు రాహుల్ , వాసు

## కుంభమేళాలో స్మార్ట్ ఫోన్‌ను గంగలో ముంచిన మహిళ...



## బైన పల్లె లో బండలాగుడు వ ృషభ రాజముల పోటీలు.



బేతంచెర్ల ఫిబ్రవరి 25 పల్లె వెలుగు ). మహాశివరాత్రిని పురస్కరించుకొని బేతంచెర్ల మండలం బైనపల్లె గ్రామ పెద్దల, రైతుల ఆధ్వర్యంలో శ్రీశ్రీ శ్రీ నాగ మల్లేశ్వర స్వామి దేవాలయం నందు,ఈ నెల 27 వతేది గురువారం ఉదయం 11గంటల 35 ని.శుభ లగ్నమందు శ్రీ పార్వతీ పరమేశ్వరులకు వివాహము జరుగును.శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యానోత్సవ శుభ సందర్భంగా 28 వతేది శుక్రవారం నాడు ఉదయం 7 గంటలకు, పాల పండ్ల వ ృషభ రాజములకు బండ లాగుడు పందెం పోటీలు నిర్వహింతురు.ఈ బండలాగుడు పోటీలలో గెలుపొందిన జత వ ృషభ రాజములకు మొదటి బహుమతి 25 వేలు, రెండవ బహుమతి 20 వేలు, మూడవ బహుమతి 15 వేలు, నాల్గవ బహుమతి 10 వేలు, ఐదవ బహుమతి 5 వేలు రూపాయలును గ్రామ పెద్దలు అందజేయుదురు.పూర్తి వివరాలకు 96035 08859 మరియు 96523 97293 ఫోన్ నెంబర్లను సంప్రదించ వచ్చునని బైనపల్లె గ్రామ పెద్దలు తెలియ జేశారు.

## ఇతరులతో మనం పోల్చుకోకూడదు



మంత్రాలయం ఫిబ్రవరి25 పల్లె వెలుగు (ప్రతినిధి) మనం ఇతరులతో పోల్చుకుని మనశ్శాంతి లేకుండా ఉండటం అనారోగ్య సమస్యలకి దారి తీస్తుంది. ఒకసారి స్వామి వివేకానందుని ఆయన ఆశ్రమమునకు వచ్చి ఒక వ్యక్తి స్వామిని దర్శించుకున్నాడు. అతను స్వామికి పాద నమస్కారం చేసి స్వామీ నాజీవితమంతా విచారమే. నేను బాగా చదువుకున్నాను. నేను రోజంతా చాలా కష్టపడి పని చేస్తాను. కానీ సరైన ప్రతిఫలం దొరకడం లేదు. జీవితంలో విజయం సాధించ లేకపోతున్నాను. నాసమస్య పరిష్కారానికి మీరే దారి చూపాలి అని కోరాడు. ఆవ్యక్తి మాటలను, తీరును గమనించిన వివేకానందుడికి, అతడి సమస్యేమిటో అర్థం అయ్యిది. వివేకానందుడికి సమీపంలోనే ఆయన పెంపుడు కుక్క ఉంది. అది ఆయన చుట్టూ తిరుగుతోంది. తనసహాయం కోసం వచ్చిన వ్యక్తికి, ఆ కుక్కను చూపిస్తూ ఈకుక్కను, మీరు కొంత దూరం తీసుకు వెళ్ళండి. కాసేపు తిరిగి రండి. ఆతరువాత మీసమస్యకు సమాధానం నేను చెబుతాను అన్నారు వివేకానందుడు. శునకంతో సహా ఆవ్యక్తి బయలుదేరాడు. అటూ ఇటూ తిరిగాడు. కొంతసేపటి తరువాత వివేకానందుడి దగ్గరకు వచ్చాడు. ఆవ్యక్తి ముఖాన్ని వివేకానందుడు గమనించారు. అతనిలో ఎలాంటి అలసట కనిపించడం లేదు. కానీ కుక్క మాత్రమే, ఆయాసంతో రొప్పుతోంది. మీరూ కుక్కా ఒకే దూరం తిరిగారు. కానీ మీలో ఏ మార్పూ లేదు. కానీ కుక్క చాలా అలసిపోయినట్టు కనబడుతోంది. ఏం జరిగిందని అడిగారు వివేకానందుడు. స్వామీ నేను నాదారిలో నేరుగా నడిచాను. కుక్క ఒక చోట కుదురుగా లేకుండా నానుంచి దూరంగా పరిగెట్టేది. మళ్ళీ నాదగ్గరకు తిరిగి వచ్చేది. ఆపరుగుల వల్ల అది బాగా అలసిపోయింది అని చెప్పాడు.ఇంతకుముందు మీరు అడిగిన ప్రశ్నకు సమాధానం అదే. మీరు, కుక్క ఒకే దారిలో వెళ్ళారు. దూరం కూడా ఒకటే. కానీ కుక్క అటూ ఇటూ పరుగులెత్తి అలసి పోయింది. మీరు ఒక అంతస్తులో నివసిస్తున్నారు అనుకోండి. నేరుగా అక్కడికి వెళ్ళకుండా పై అంతస్తుకూ, కింది అంతస్తుకూ తిరుగుతూ ఉంటే శ్రమ తప్ప ప్రయోజనం ఉండదు. మన రోజువారీ జీవితాలకు కూడా అదే వర్తిస్తుంది. మీరొక వైద్యుడు అనుకోండి నేను ఇంజనీర్‌ని అయితే ఇంకా బాగా సంపాదించేవాణి? అనుకుంటే, ప్రస్తుతం చేస్తున్న పనిలో మీకు త ృప్తి ఉండదు. ఇంజనీర్ చేసే పని మీరు చేయలేరు కదా? ఇక మీకు అసంత ృప్తి తప్ప మిగిలేది ఏముంటుంది? ఇలాంటి ఆలోచనల వల్ల మీరు చేసే వ ృత్తి దెబ్బతింటుంది. ఎంత కష్టపడినా ఏకాగ్రత లేకపోతే అంతా వ ృథా. కాబట్టి మీకు ఏవ ృత్తిలో నైపుణ్యం ఉందో ఆవ ృత్తిలో మనసు లగ్నం చెయ్యండి. ద ృష్టి అంతా మీరు చేసే పనిమీదే ఉంచండి. ఇతరులతో మిమ్మల్ని పోల్చుకోకండిఅని చెప్పారు వివేకానందుడు.

## కుటుంబం సభ్యులకు ఆహ్వానం లేదు.



మంత్రాలయం ఫిబ్రవరి25 పల్లె వెలుగు (ప్రతినిధి) సతిదేవి తాను శివుడికి చెప్పినప్పుడు పిలవని పేరంటానికి వెళ్ళవద్దని వారిస్తాడు. కాని సతి మొండి పట్టుదల వలన శివుడు నందిని తోడుగాపొమ్మంటాడు. సతియజ్ఞశాలకి వచ్చినప్పుడు తన అక్కలు కాని తన పరిచారికలు ఎవర్నూ తనను పలకరించలేదు. స్వాగతం క్షుడా చెప్పలేదు. అయిన సతి తన ఇంట్లో తనకు స్వాగతం ఏమటని అనుకొని నేరుగా యజ్ఞశాలకి వెళ్లింది. అక్కడ దక్షుడు సతిని నిన్ను ఎవర్నూ పిలిచారు. ఎందుకు వచ్చావనీ అడిగాడు. శ్మాశనంలో తిరిగే కపాలికుడితో వుండే నీకు యజ్ఞంలో పాల్గొనే అర్హత లేదన్నాడు. అలా సతిని అవమానించాడు.శివుడిని ధ్దుషించాడు. సతికి శివుడిని అలా ధ్దుషించడం సహించ లేకపోయింది.ఆమె సహనం కోల్పయింది. యజ్ఞంలోకి ధ్దుకి ఆత్మహత్య చేసుకుంది. ఆఅగ్నిలో దహించుకొని పోయింది. విషయం తెలిసి శివుడు రుద్రుడై పోయాడు. ఇక ఆయజ్ఞశాల కాస్తా యుద్దరంగంగా మారి పోయింది. సతి కాలిన దేహం ముందు శివుడు గట్టిగా రోధించాడు. దిక్కుతోచక సతి లేని జీవితం జీవించలేక సతి దేహాన్ని భ్దుజాన వేసుకొని పిచ్చివాడై లోకాలన్నీ తిరుగుతున్నాడు. యుగాలు గడిచిపోతున్నాయి. శివుడు సతిని భ్దుజాన వేసుకొని తిరుగుత్దు భ్దులోకానికి వచ్చాడు. తరువాత లోకంలో శివుడి బాధ్యతలు కరువు అయినాయి కనుక ప్రజలు ఆపదల్లో కష్టాలలో చిక్కుకు పోయారు. విషయం తెలుసుకొన్న విష?వు సతి దేహాన్ని 52 ఖండాలుగా చేసాడు. అవి భ్దుమి మీద పడిన ప్రదేశాలు శక్తి పీఠాలుగా అయినాయి. ఇక శివుడు సతి పార్ధివదేహం వదిలాక మ్హెహం వీడి మాయను క్రమంగా జయించి హిమాలయ పర్వత ప్రాంతంలోని రహస్యగుహాలో ధ్యాన నిముగ్నుడైనాడు. కాలగఠరేలో యుగాలు దొర్లిపోయాయి. సతి హిమవంతుని పుత్రికగా జన్మించింది. హిమవంతుని పుత్రిక కనుక హైమవతి అని అంటారు.పర్వతరాజు పుత్రిక కనుక పార్వతీ అని పిలిచే వారు. పార్వతి క్రమంగా పెద్ద దైయింది.హిమవంతుడు శివుడికి సేవలు చేసేందుకు పార్వతిని నియమిస్తాడు పార్వతి శివుని చ్దుసాక ప్దుర్వజన్మ జ్ఞాపకం వలన తను అపరిపక్వ మనసుతో శివుడికి ధ్దురమైందనీ తెలుసుకొని ఇక ఈజన్మలో పరిపక్వత సాధించడం కోసం శివుడిని పొందటం కోసం ఘ్దెరమైన తపస్సు ధ్యానం చెసింది. శరీరం శుష్కించి పోయ్యెదాక ధ్యానం చేసింది. కేవలం ఎండిపోయిన ఆకులు తిని ధ్యానం చేసింది కనుక అపర? అని అంటారు య్హెగ నిష్టలో సకల శక్తులు సాధించింది. అపరిపక్వ మనస్థితి నుండి పరిపక్వ స్థితికి చేరింది. గత జన్మలో చేసిన పొరబాట్లను సరిదిద్దు కోవాలనుకుంది. శివుడుని వివాహానికి ఒప్పించింది. సకల సంప్రదాయాలతో సకల లాంఛనాలతో , వివాహం చేసుకుంది. శివుడిని వివాహం చేసుకొని లోకమాత బాధ్యతలు తీసుకొంది. ఇక్కడ సతి అంటే అపరిపక్వ జీవుడికి ప్రతీక. సాధన లేకుండా ధ్యానం లేకుండా శివుడిని పొందలేరు అనే విషయం స్దుచిస్తుంది. అదే పార్వతి పరిపక్వత సాధించింది. తపస్సుచేసి శక్తులు అష్ట సిద్దులు పొందింది. య్హెగసాధన చేసి మనసుని నిశ్చలంగా చేసుకొని పరమాత్మ అయిన పరమేశ్వరుడుని చేరుకుంది. పార్వతి మాత పరిపక్వత సాధించిన జీవుడికి ప్రతీక. ధ్యానసాధన తపస్సు ద్వారా శివుడిలో ఐక్యం కావచ్చని ఈకథ ద్వారా మనకు య్హెగ సాధన వలనే మనిషి శివుడిలో లీనమై పోతాడు.

## ముఖ్యమంత్రి వక్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి

### -జానో జాగో



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 25 పల్లె వెలుగు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశంలో కేంద్ర వక్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని జానో జాగో జాతీయ కార్యదర్శి మహబూబ్ బాషా అడ్వకేట్ సౌదాగర్ సయ్యద్ అసదుల్లా డిమాండ్ చేశారు.ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ వక్ సవరణ బిల్లును వ్యతిరేకించే తీర్మానాన్ని రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి, కేంద్ర ప్రభుత్వానికి పంపాలని అన్నారు.ముఖ్యమంత్రి మీరు సెక్యులర్ వాదిగా అని నిరూపించుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం వక్ సవరణ బిల్లును తెచ్చే క్రమంలో ముస్లింల రాజ్యాంగ హక్కులను పూర్తిగా తొలగించే కుట్రలకు పాల్పడుతున్నదని ఇంతవరకు దేశంలోని ముస్లి%శీ%ల తిండి, బట్ట, హక్కుల గురించి బీజేపీ అనేక విమర్శలు చేస్తోందని వారన్నారు.

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 56 | బుధవారం 26-02-2025 | పేజీలు : 12 | వెల-6




## కేసముద్రం మిర్చి యార్డును సందర్శించిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

### సీఎం మిర్చికి మద్దతు ధర సాధించాలని డిమాండ్.



**కేసముద్రం, (నంది పత్రిక):** ముఖ్యమంత్రి ఢిల్లీకి పోతారా.. ప్రధాని మోదీ కాళ్లు పట్టుకుంటారా.. ఏం చేస్తారో మాకు సంబంధం లేదు. కానీ ఖచ్చితంగా మిర్చికి రూ.25 వేల మద్దతు ధర సాధించాల్సిందేనని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగ ృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. సోమవారం ఎంపి వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ మహబూబాబాద్ ఎంపీ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, సీనియర్ నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, ఇతర సీనియర్ నాయకులతో కలిసి కేసముద్రం మార్కెట్ లోని మిర్చి యార్డును సందర్శించి, రైతుల స్థితిగతులు, మద్దతు ధర గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కూడా మిర్చి ధరలు తగ్గగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి లొల్లి లొల్లి చేశారని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం ఒక మాట కూడా మాట్లాడడం లేదన్నారు. ధరలు తగ్గి రాష్ట్ర వ్యాప్తంగా మిర్చి రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

-మిగతా4లో







# సభకు ఎందుకు వెళ్లానురా దేవుడా !

**ఆత్మరక్షణలో పడిపోయిన వైఎస్ జగన్**

**ప్రభుత్వ టెండర్లలో స్టార్టప్‌లకు అవకాశం**

**రూ.50 లక్షల విలువైన టెండర్లలో పాల్గొనవచ్చు**

**అనుభవం, టర్నోవర్, ఈఎండీ అవసరం లేదు**

**స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం**

**ఐటీ వర్గాల హర్షం**

**సభ్యత్వం పోతుందని హడావుడిగా గవర్నర్ ప్రసంగానికి**

**కానీ, దానిని 'హాజరు'గా పరిగణించరని తెలిసి అవాక్కు**

**స్వార్థం కోసం ఇంత డ్రామానా అంటూ విమర్శలు**

-మిగతా4లో

బడ్జెట్ సమావేశాల తొలి రోజున గవర్నర్ ప్రసంగం సందరేగా శాసనసభకు ఎందుకు వెళ్లానురా దేవుడా! అంటూ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ తల పట్టుకుంటున్నారని పార్టీవర్గాలు చెబుతున్నాయి. సభకు వరుసగా అరవై రోజులపాటు గైర్హాజరైతే సభ్యత్వం రద్దవుతుందని డిప్యూటీ స్పీకర్ రఘురామక ృష?రాజు చేసిన ప్రకటన వలలో వైసీపీ పడింది. దీంతో... ఆదరాబాదరాగా సోమవారం జగన్ అసెంబ్లీకి వెళ్లి హాజరు పట్టికలో సంతకం చేశారు. గవర్నర్ ప్రసంగం మొదలు కావడానికి రెండు నిమిషాల ముందు సభకు వచ్చి.. ఆయన ప్రసంగం ప్రారంభించిన తొమ్మిదో నిమిషంలో తన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి జగన్ వాకౌట్ చేశారు. అలా.. 'అరవై రోజుల' గండం తప్పించుకున్నానని ఆయన భావించారు. మంగళవారం జగన్, వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాలేదు. పులివెందుల వెళ్లిన జగన్.. బుధవారం బెంగళూరుకు చేరుకుంటారు. తిరిగి వచ్చే మంగళవారం ఆయన తాడేపల్లి చేరుకుంటారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అప్పటికి ఆయనకు ప్రతిపక్ష నేత హోదాను ఇస్తూ అసెంబ్లీ నిర?యం తీసుకుంటేనే ఆయన సమావేశాలకు హాజరవు తారని ఈ వర్గాలు అంటున్నాయి. బడ్జెట్ సమావేశాలు మార్చి 21వ తేదీతో ముగుస్తాయి. అయితే, జగన్ మెడపై వేలాడుతున్న కత్తి ఇప్పటికీ తొలగిపోలేదని అసెంబ్లీ వ్యవహారాలతో పరిచయం ఉన్న వారు చెబుతున్నారు. గవర్నర్ ప్రసంగం ఉన్న రోజును శాసనసభా వ్యవహారాలు జరిగినట్లుగా పరి గణించరని తేల్చి చెబుతు న్నారు.అంటే, వ్రతం చెడింది. కానీ, ఫలం మాత్రం దక్కలేదన్నమాట! ప్రతిపక్ష హోదా రానందుకు అసెంబ్లీలో అడుగు పెట్టరాదని జగన్ నిర?యించుకున్న విషయం తెలిసిందే. అయితే, శాసనమండలిలో ప్రతిపక్ష హోదా ఇప్పటికీ వైసీపీకి ఉంది.

**దేవనకొండ మండలం కేంద్రంలో మట్టి మాఫియా దందా..**

## నీ అవ్వతగ్గేదేలే....?

**రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో మట్టి తవ్వకాలు.... జరుగుతున్నాయా..?**

**మామూళ్ల మత్తులో అధికారులు చర్యలు తీసుకోవడంలో..... నిర్లక్ష్యమేంటి....?**



**పల్లె వెలుగు** ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కోట్లాది రూపాయల మట్టిని.... అక్రమంగా మట్టి మాఫియా తరలిస్తున్నా....మామూళ్ల మత్తులో అధికారులు..... ఉన్నారని విమర్శలు వెల్లువెత్తుతున్న.... చర్యలు తీసుకోవడంలో.... రెవెన్యూ అధికారులు..... నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. సంబంధిత శాఖ నుంచి అనుమతి పొందకుండా.....కొండలు గుట్టలు... కొండంత తవ్వకాలు....జరుపుతున్న చూసీచూడనట్లుగ....వ్యవహరిస్తున్న అధికారులు,.....ప్రజాప్రతినిధుల తీరు పట్ల.....సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఎస్ఎల్‌బీసీ సొరంగంలో బురద తీయడం సవాలే అంటున్న నిపుణులు



## గవర్నర్ అంటే అంత లెక్కలేని తనమా?:

**ఏపీ అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజున గవర్నర్ ప్రసంగం**

**తీవ్ర నిరసనలు తెలిపిన వైసీపీ సభ్యులు**

**నేడు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ**

**వైసీపీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్**



4లో

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజున గవర్నర్ ప్రసంగం సందరేగా వైసీపీ సభ్యులు వ్యవహరించిన తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో స్పందించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై నేడు అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందరేగా పవన్ ప్రసంగిస్తూ... గౌరవ గవర్నర్ గారు ప్రసంగిస్తుంటే వైసీపీ నేతలు దారుణంగా ప్రవర్తించారని మండిపడ్డారు. ఇలాంటి నేతలను ఇన్ని సంవత్సరాలుగా చంద్రబాబు నాయుడు గారు ఎలా తట్టుకుని నిలబడగలిగారా? అని నిన్నటి ఘటన తర్వాత నాకని పించింది అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "చంద్రబాబు గారికి హ్యాట్సాఫ్.. అలాంటి వారిని ఎదుర్కోవాలంటే ఎంతో ధైర్యం, తెగువ ఉండాలి. నిన్న సభలో గొడవ చేసిన వైసీపీ నేతలు... గవర్నర్ గారు సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్నప్పుడు ఆయన కళ్లలోకి చూడగలిగేవారా? చట్టాలు చేయాల్సిన వారే ఉల్లంఘిస్తే ఎలా? నిబంధనలు మాకు పట్టవనేలా వైసీపీ నాయకులు ప్రవర్తిస్తున్న తీరు ప్రజలంతా గమనిస్తున్నారు. గత ఐదేళ్లుగా వారు చేసిన అరాచకాలు, దౌర్జన్యాలు, గొడవలు భరించలేకే ప్రజలు మా మీద నమ్మకంతో ఇంతటి బాధ్యతనిచ్చారు.పరిపాలనలో సమూల మార్పులు తెస్తున్నాం. ప్రభుత్వానికి తన ప్రసంగం ద్వారా దిశానిర్దేశం చేసిన గవర్నర్ గారికి ధన్యవాదాలు

## మే నెలలో తల్లికి వందనం అమలు చేస్తాం....

**సూపర్-6 హామీల అమలుపై ప్రశ్నిస్తున్న వైసీపీ**

**అసెంబ్లీలో నేడు చంద్రబాబు కీలక ప్రకటన**

**ఎన్ని ఇబ్బందులున్నా మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామని వెల్లడి**



సూపర్-6 హామీల అమలుపై ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందంటూ వైసీపీ నేతలు విమర్శిస్తుండడంతో... సీఎం చంద్రబాబు నేడు అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తామని, ఆ వెంటనే అన్నదాత పథకం తీసుకువస్తామని చెప్పారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని అమలు చేస్తామని స్పష్టం చేశారు.

"విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు పూర్తిచేస్తాం. తల్లికి వందనం పథకంలో... ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి రూ.15 వేల చొప్పున ఇస్తాం. సాగుకు భరోసా ఇచ్చేలా రైతన్నకు కేంద్రం ఇచ్చే సాయంతో కలిపి మూడు విడతల్లో రూ.20 వేలు అందజేస్తాం. చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేల ఆర్థికసాయం చేస్తాం" అని చంద్రబాబు వివరించారు.

# పేదరిక నిర్మూలనే లక్ష్యం

**కక్ష సాధింపు చర్యలు మా విధానం కాదు**

**కలసికట్టుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం**

**మూడేళ్లలో అమరావతి కోర్ క్యాపిటల్ పూర్తి**

**విద్యా సంవత్సరం ప్రారంభంలోగా కొత్త టీచర్లు**

**ఏప్రిల్, మేల్లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ**

**రాష్ట్రం కోసమే కేంద్రానికి బేషరతుగా మద్దతు**

**శాసనమండలిలో మంత్రి నారా లోకేశ్**

-మిగతా4లో



"పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ మా ప్రభుత్వ లక్ష్యం. అభివ ృద్ధి, సంక్షేమం అమలు చేస్తాం. సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నాం. కక్షసాధింపు మా విధానం కాదు. రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిద్దాం. కలసికట్టుగా అభివ ృద్ధి చేసుకుందాం" అని మంత్రి నారా లోకేశ్ శాసన మండలిలో వైసీపీ సభ్యులను ఉద్దేశించి అన్నారు. "సాగునీటి ప్రాజెక్టులతోపాటు అన్ని ప్రాంతాల సమగ్రాభివ ృద్ధి మా లక్ష్యం. అమరావతికి సంపూర? మద్దతు ఇస్తున్నామని అసెంబ్లీలో నాటి ప్రతిపక్షనేత (జగన్) చెప్పారు. ప్రధాని మోదీ వచ్చి అమరావతి రాజధానికి శంకుస్థాపన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం అభివ ృద్ధి వికేంద్రీకరణలో భాగంగా ప్రతిజిల్లాకు ఒక యాక్షన్ ప్లాన్ ఇచ్చాం" అని అన్నారు. కాగా, మండలిలో వైసీపీ, టీడీపీ సభ్యుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్యుద్ధం జరిగింది. పలు అంశాలపై లోకేశ్ దీటుగా సమాధానం చెప్పారు.

**ఒక్క చాన్స్ పేరుతో రాష్ట్రానికి నష్టం**

2019లో ప్రజలు ఒక్క చాన్స్ మాయలోపడి వైసీపీకి అధికారం ఇవ్వడంతో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. గత ఐదేళ్లలో రాష్ట్రానికి పెట్టుబడులు రాలేదు. ఒక్క డీఎస్సీలేదు. మీరు మమ్మల్ని ప్రశ్నిస్తారా?

# పేదరిక నిర్మూలనే లక్ష్యం

జేట్యాక్స్‌ల కోసం పీపీఏలు రద్దు చేశారు. పీపీఎల రద్దు వల్ల ప్రధాన పెట్టుబడిదారులు పారిపోయారు. సంక్షేమం, అభివ ృద్ధి జోడెద్దులలాంటివి. అభివ ృద్ధి చేస్తే ట్యాక్సులు పెరుగుతాయి. గత ప్రభుత్వం అప్పులతో సంక్షేమం చేయడంతో రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో మునిగాం. ఆ అప్పులపై రూ.5వేల కోట్లు వడ్డీ కట్టాల్సిన పరిస్థితి. గత పాలకులు అమరావతిని సర్వనాశనం చేశారు" అని లోకేశ్ నిప్పులు చెరిగారు.

**నాపై 23 కేసులు పెట్టారు!** అయిదేళ్ల అరాచకపాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడ్డారని లోకేశ్ అన్నారు. "ప్రతిపక్ష నాయకులపై ఇష్టారాజ్యంగా కేసులు పెట్టారు. 8 నెలలుగా మేం ఒక్క తప్పుడు కేసు పెట్టలేదు. నాపై 23 కేసులు పెట్టారు. నా తల్లిని నన్ను, శాసనమండలి చైర్మన్ షరీఫను అవమానించారు. నా వద్ద ఆధారాలు ఉన్నాయి. టీడీపీ కార్యాలయంపై దాడి చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలపై యథేచ్ఛగా దాడులు చేశారు. మాపై బాధ్యత పెరిగింది. ఏపీ బ్రాండ్ పునరుద్ధరణకు కష్టపడుతున్నాం. మేం పెట్టుబడుల కోసం పారిశ్రామిక వేత్తల వద్దకు వెళుతుంటే మళ్లీ జగన్ రారని గ్యారెంటీ అడుగుతున్నారు" అన్నారు. 'ఇచ్చిన మాట ప్రకారం అయిదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు సాధిస్తాం. గత ఎనిమిది నెలల్లో 6.4 లక్షల కోట్లు పెట్టుబడులు రప్పించాం. వీటి ద్వారా 4.5 లక్షల ఉద్యోగావకాశాలు లభిస్తాయి. మెగా డీఎస్సీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల జాప్యమైంది. ఏప్రిల్, మే నెలల్లో ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరంలోనే కొత్త ఉపాధ్యాయులు స్కూళ్లకు వచ్చేలా చేస్తాం. పెన్షన్లు ఒకేసారి రూ.వెయ్యి పెంచాం. ఏటా 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించాం. ఏప్రిల్, మే నెలల్లో 'తల్లికి వందనం' అమలు చేస్తాం. అన్నదాత సుఖీభవను కూడా ఇస్తాం' అని చెప్పారు.

**రాష్ట్రం కోసం మద్దతు** రాష్ట్ర ప్రయోజనాల కోసమే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు కేంద్రానికి బేషరతుగా మద్దతు ఇస్తున్నారని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గవర్నర్ ప్రసంగాన్ని తెలుగు, ఇంగ్లి ష్‌లో ప్రచురించారని, ఈ రెంటి మధ్య తేడా ఉందని వైసీపీ సభ్యులు పేర్కొనడంతో మండలిలో గందరగోళం నెలకొంది. 4 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని గవర్నర్ ప్రసంగంలో ఉందని కల్యాణి అన్నారు. ఆమె ఈ వ్యాఖ్యలపై లోకేశ్ అభ్యంతరం తెలిపారు. తాము ఉద్యోగాలు ఇచ్చామని ఎక్కడా చెప్పలేదని, ఉద్యోగావకాశాలు కల్పించామనే చెప్పామని పేర్కొన్నారు. ఇక, టీడీపీ మద్దతు మీదే కేంద్రం ఆధారపడి ఉందని తాము చెబుతున్నట్లు కల్యాణి చెప్పిన అసత్యాలను వెనక్కి తీసుకోవాలని, ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని లోకేశ్ డిమాండ్ చేశారు. ఈ సమయంలో వాకౌట్ చేయబోయిన వైసీపీ సభ్యులను ఉద్దేశించి.. "వాకౌట్ చేయొద్దు. అన్నింటిపైనా చర్చిద్దాం" అని లోకేశ్ అన్నారు. "ఇంగ్లీషు మీడియం కావాలంటారు. మళ్లీ ఇంగ్లీషులో చెప్తే అర్థం కాదని అంటారు" అని వ్యాఖ్యానించారు. ఈ సమయంలో జోక్యం చేసుకున్న ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ "గవర్నర్ ప్రసంగం తెలుగు అనువాదంలో తేడా ఉందని, తప్పుంటే మార్చుకుంటామని చెప్పండి" అన్నారు. దీంతో టీడీపీ, వైసీపీ మధ్య మాటల యుద్ధం నడిచింది.

**ప్రతిపక్ష హోదా ఎలా అడుగుతారు?** "పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పార్లమెంటు గైడ్‌లైన్స్‌ను అనుసరించాల్సి ఉంది. దీనిలో లోక్‌సభ స్పీకర్ డైరెక్షన్‌లో 'కండిషన్స్ ఫర్ రికగ్నిషన్' పేజీ నెంబర్ 62లో 121-సీ పాయింట్‌లో టోటల్ నెంబర్ ఆఫ్ హౌస్‌లో పదో వంతు ఉంటేనే ప్రతిపక్ష హోదా ఇవ్వాలని ఉంది. 2009 అసెంబ్లీకి సంబంధించి కూడా అలాంటి నిబంధనలే ఉన్నాయి. మాజీ ముఖ్యమంత్రి 2019, జూన్‌లో చంద్రబాబుకు 23 మంది సభ్యులు ఉన్నారు, ఐదుగురిని లాగేస్తే 17 లేదా 18 మంది ఉంటారు. అప్పుడు ఆయనకు ప్రతిపక్ష హోదా ఉండదని చెప్పారు. ఇప్పుడు ఏ విధంగా ప్రతిపక్ష హోదా అడుగుతారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో సమస్యలపై చర్చ జరగాలి" అని శాసన మండలిలో మంత్రి లోకేశ్ అన్నారు.

**పులివెందుల ఎమ్మెల్యే ఏం చేశారు?** "కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానన్న పులివెందుల ఎమ్మెల్యే ఐదేళు ఏం చేశారు. గత ఐదేళ్లలో కేంద్రంలో అన్ని బిల్లులకూ సపోర్టు చేశారు. మరి ఏపీకి ఏం చేశారో? ఏం తెచ్చారో? వైసీపీ సభ్యులు సమాధానం చెప్పాలి" అని మండలిలో లోకేశ్ నిలదీశారు. ఏపీపీఎస్సీ చైర్మన్‌ను తాము బెదిరించామంటూ వైసీపీ సభ్యురాలు వరుదు కల్యాణి చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని వాటిని వెనక్కి తీసుకోవాలని, రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కాగా, ఆ వ్యాఖ్యలపై రికార్డులను పరిశీలించి అభ్యంతరకరంగా ఉంటే తొలగిస్తామని చైర్మన్ మోషేన్‌రాజు చెప్పడంతో సద్దుమణిగింది.

# కేసముద్రం మిర్చి యార్డును సందర్శించిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

గతేడాది క్వింటాలు మిర్చి ధర రూ.25 వేలు ఉండగా, ఈ సారి రూ.11 నుండి 13 వేలకు పడిపోయిందన్నారు. కేసీఆర్ పాలనలో రైతులకు న్యాయం జరిగిందని, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, ఒక ఎకరా మిర్చి పంట సాగు చేయడానికి రైతులకు రూ.2-3 లక్షలు ఖర్చవుతుందని, ప్రభుత్వం రైతులకు తక్షణమే గిట్టుబాటు ధరను కల్పించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మిర్చితో పాటు, పసుపుకు కూడా గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి ఎప్పుడూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చుట్టే ఉంటారని, ఓటుకు నోటు కేసులో కూడా ఒకరు ఏ1, మరొకరు ఏ3గా ఉన్నారు. అయినా కూడా మిర్చి రైతుల కష్టాలు సీఎంకు చెప్పడానికి వేం నరేందర్ రెడ్డికి ఒక్క నిమిషం దొరకడం లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని చెప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి రైతులకు నీళ్లు ఇవ్వడం లేదని, దాంతో మహబూబాబాద్ ప్రాంతంలో 3 లక్షల ఎకరాలు ఎండిపోయాయని అన్నారు. ఈ ఏడాది నీళ్లు విడుదల చేయాల్సిందేనని లేదంటే రైతుల తరపున తాము పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు నీలం దుర్గేష్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు, రైతు సంఘం నాయకులు సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ ఉద్యమకారులు ఊకంటి యాకూబ్ రెడ్డి, బిఆర్ఎస్ ఉమ్మడి కేసముద్రం కార్యనిర్వాహక అధ్యక్షుడు బొబ్బిలి మహేందర్ రెడ్డి, పిఎసిఎస్ కేసముద్రం చైర్మన్ దీకొండ వెంకన్న, మోడెం రవీందర్ గౌడ్, గుగులోత్ వీరు నాయక్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, ఘనపారపు రమేష్, భీమా నాయక్, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ సొరంగంలో బురద తీయడం సవాలే అంటున్న నిపుణులు

**11వ కిలోమీటర్ నుండి 13.50 కిలోమీటర్ వరకు బురద**
**11.50 కిలోమీటర్ వరకు వెళ్లి వెనక్కి వచ్చిన రక్షణ సిబ్బంది**
**కన్వేయర్ బెల్టుతో బురదను తొలగించాలని భావిస్తున్న సహాయక సిబ్బంది**

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో బురద పరిస్థితిని జీఎస్ఐ, ఎన్డీఆర్ఎఫ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ బురదను బయటకు తీయడం సవాలేనని నిపుణులు భావిస్తున్నారు. ఈ సొరంగంలో చాలా మేరకు బురద పేరుకున్నట్లుగా నిపుణులు భావిస్తున్నారు. బురదతో పాటు అధిక నీరు సహాయక చర్యలకు ఇబ్బందికరంగా మారింది. 11వ కిలోమీటర్ నుండి 13.50 కిలోమీటర్ వరకు బురద పేరుకుపోయి ఉందని గుర్తించారు. వివిధ ఏజెన్సీలకు చెందిన రక్షణ బ ృందాలు 11.50 కిలోమీటరు వరకు వెళ్లి వెనక్కి వచ్చాయి. సొరంగం 13.50 కిలోమీటర్ వద్ద టన్నెల్ బోరింగ్ మిషన్ ఉంది. 11.50 కిలోమీటర్ నుండి ఎయిర్ సప్లై పైప్ లైన్ వ్యవస్థ ధ్వంసమైనట్లుగా గుర్తించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో 200 మీటర్ల వరకు 15 అడుగుల ఎత్తులో బురద ఉందని నిపుణలు గుర్తించారు. అలాగే, సొరంగంలో 3,600 నుండి 5,000 లీటర్ల మేర నీటి ఊట ఉన్నట్లుగా గుర్తించారు. ప్రస్తుతం 10 వేల క్యూబిక్ మీటర్ల బురద ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. బురదను బయటకు తీయడం సవాలుగా మారినప్పటికీ, కన్వేయర్ బెల్టుతో బయటకు తీయాలని భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ప్రస్తుతం కన్వేయర్ బెల్టుకు మరమ్మతులు చేస్తున్నారు. రేపు సాయంత్రానికి మరమ్మతులు పూర్తయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. కన్వేయర్ బెల్టుతో గంటకు 800 టన్నుల బురదను బయటకు తోడే అవకాశం ఉంది.

# దేవనకొండ మండలం కేంద్రంలో మట్టి మాఫియా దందా..

## నీ అవ్వతగ్గేదేలే....?




దేవనకొండ మండల కేంద్రంలో ఉన్న కొండలు గుట్టలు .... లక్షల టన్నుల మట్టిని....ప్లాట్ లకు వివిధ కార్యకలాపాలకు.....మట్టిని తరలిస్తున్నారు. వ్యవసాయ పొలాల్లో చెరువు మట్టి ని..... గుట్టలుగా నింపినా అధికారుల కళ్ళకు మాత్రం...... కానరావడం లేదు. మంగళవారం ఉదయం నుంచి రాత్రి 10 గంటల సమయం వరకు మట్టి మాఫియా దందా చేస్తున్న.....స్థానిక రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. దేవనకొండ గేద్దరల్ల....ధోరణం నందు 20 కి పైగా..... మట్టి ట్రాక్టర్లను..... ముడుపులు తీసుకుని..... ట్రాక్టర్లను వదిలేసారనే ఆరోపణలు ప్రజలలో గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ రెండు రోజులలోనే రోజూ 20 లేదా 30 ట్రాక్టర్ల లో.....ఇప్పటికే కొన్ని లక్షల టన్నుల కు పైగా.....మట్టి ని తరలించారని... స్థానికులు పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు. కొండలు గుట్టలు లో మట్టి పారదర్శకంగా ఉండాలని జిల్లా అధికారులు సూచించిన......మార్గదర్శకాలను తుంగలోతొక్కి..... మట్టి మాఫియా అక్రమంగా...... మట్టిని తరలిస్తున్నారు. ఓవర్ లోడ్ తో పాటు రాత్రిపూట మట్టిని తరలిస్తున్నా..... మైనింగ్ ఇరిగేషన్ అధికారులు....రవాణా శాఖ సైతం.....చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది. చర్యలు తీసుకోవాల్సిన వారితో చూసీచూడనట్లుగా..... వ్యవహరిస్తుండటం.... ఎంతమేర మామూలు ముట్టాయో.... తెలిపేందుకు ఇదే నిదర్శనం. పొలాల్లో గుట్టలు గుట్టలుగా మట్టి నిల్వ ఉంచినా......చర్యలు తీసుకోవడంలో మాత్రం..... అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. మట్టి అక్రమ రవాణాపై విజిలెన్స్ అధికారులు ద ృష్టి సారించి.....మట్టి మాఫియా ఆగడాలను..... నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే....రెవెన్యూ.... మరియు విజిలెన్స్..... చట్టాలన్నీ..... మట్టి మాఫియాకు....చుట్టాలేమో.... అనే అనుమాణాలు .... నిజం అనడంలో సందేహం లేకపోలేదు...!

# సభకు ఎందుకు వెళ్లానురా దేవుడా!

దీంతో అక్కడి సమావేశాలకు వైసీపీ సభ్యులు హాజరవుతున్నారు. ఇది కూడా జగన్‌ను ఇరుకునపడేస్తోంది. శాసనమండలికివెళ్తూ . శాసనసభకు ఎందుకు వెళ్లరన్న ప్రశ్నలు చుట్టుముడుతున్నాయి. జగన్ రాజకీయం అంతా తన పదవులకోసం.....హోదాకోసమే తప్ప ప్రజాసమస్యల పరిష్కారంకోసం కాదా? అంటూ రాజకీయనిపుణులు ప్రశ్నిస్తున్నారు. జగన్ సోదరి, పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెండు అడుగులు ముందుకేసి.."దమ్ముంటే శాసనసభకు వెళ్లు. లేదంటే రాజీనామా చేయి" అంటూ సవాల్ విసిరారు. కాగా, ఈ నెల 28న బడ్జెట్ సెషన్‌కు, దానిపై తాను స్పందించేందుకు వచ్చే నెల మూడున జగన్ మరోసారి అసెంబ్లీకి వెళతారని ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ వాదనలను వైసీపీ వర్గాలు ఖండిస్తున్నాయి.

# గవర్నర్ అంటే అంత లెక్కలేని తనమా?:

. గత వైసీపీ పాలనలో ఎన్ని ఇబ్బందులుపెట్టినా బలంగా నిలబడగలిగామంటే ప్రజలకు మంచి చేయాలన్న బలమైన ఆకాంక్షే కారణం. 2024 ఎన్నికల తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశంలోనే వైసీపీ నాయకులకు తగిన గౌరవం ఇవ్వాలని సీఎం గారు అందరికీ చెప్పారు. అదే బాధ్యతతో మేం మెలుగుతున్నాం. భవిష్యత్తులోనూ ఇదే ప్రజాస్వామ్య స్ఫూర్తిని నింపుకుని సభలో హుందాతనం ప్రదర్శిస్తాం. నిన్న సభలో వైసీపీ చేసిన రాద్ధాంతానికి గవర్నర్ గారు ఇబ్బందిపడి ఉంటే ఆయనకు ప్రభుత్వం తరఫున మనసూర్తిగా క్షమాపణలు చెబుతున్నాను" అని పవన్ పేర్కొన్నారు.

# శ్రీకాకుళం జిల్లాలో ఆలయ అర్చకుల బ్రేక్ డ్యాన్స్...

సాధారణంగా ఆలయాల్లో పనిచేసే అర్చకులంటే ఏదో సంప్రదాయబద్ధంగా, ఆచారాలు పాటిస్తూ ఓ టైపులో ఉంటారని అనుకుంటాం. కానీ శ్రీకాకుళం జిల్లా మందస గ్రామంలోని శ్రీ వాసుదేవ పెరుమాళ్ ఆలయ అర్చకులు మాత్రం డిఫరెంట్. వాసుదేవ పెరుమాళ్ స్వామివారిబ్రహ్మోత్సవాల సందరరేగా ఆలయ అర్చకులు డీజే పాటలకు బ్రేక్ డ్యాన్స్ చేసి చూపరులను విస్మయానికి గురిచేశారు. స్వామివారి ఊరేగింపులో అర్చకులు ఎంతో ఉత్సాహంగా డ్యాన్సులు చేస్తూ ఎంజాయ్ చేశారు. వారిలో ఒకరు పాములా మెలికలు తిరుగుతూ షేక్ డ్యాన్స్ ను కూడా మిక్స్ చేశారు. గ్రామంలోని కుర్రకారుతో పోటీ పడుతూ ఆ అర్చకులు తమ డ్యాన్స్ టాలెంట్ ను ప్రదర్శించడం విశేషం. ఇన్నాళ్లు తమలో ఉన్న కళను అందరికీ చూపించాలన్న కసితో వాళ్లు డ్యాన్స్ చేసినట్టుగా అనిపిస్తోంది. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.




# ప్రకృతి వ్యవసాయానికి మార్గదర్శిగా బాలచంద్ర





**కడప చీఫ్ బ్యూరో పల్లె వెలుగు** రసాయనిక వ్యవసాయం సర్వసాధారణమైన ఈ రోజుల్లో, చెన్నూరు మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన దండబోయిన బాలచంద్ర, ప్రక ృతి వ్యవసాయానికి ఆదర్శంగా నిలిచారు. జువాలజీలో బీఎస్సీ పూర్తి చేసి, తొమ్మిదేళ్ల వ్యవసాయ అనుభవాన్ని కలిగి ఉన్న బాలచంద్ర, ప్రక ృతి వ్యవసాయాన్ని స్వీకరించి, పర్యావరణానికి అనుకూలమైన విధానాలు లాభదాయకమని నిరూపించారు. తన తండ్రి నుంచి ఐదు ఎకరాల భూమిని స్వీకరించిన బాలచంద్ర, సంప్రదాయ వ్యవసాయం చేస్తుండగా, రసాయనిక వ్యవసాయంలోని లోపాలను గమనించారు. అధిక పెట్టుబడులు, తక్కువ దిగుబడులు, నేల నాణ్యత తగ్గడం, వ్యవసాయ ఖర్చులు పెరగడం, రసాయనాల ప్రభావంతో భూమి నశించడం, ఈ పరిస్థితులన్నీ రైతుగా తన ప్రయాణంలో ఆయనను ఆలోచనలో పడేశాయి. 2018లో గుంటూరులో ప్రభుత్వం జీరో బడ్జెట్ ప్రక ృతి వ్యవసాయం నిర్వహించిన సుభాష్ పాలేకర్ శిక్షణలో పాల్గొని, మహారాష్ట్రలో ప్రక ృతి వ్యవసాయ విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం, ప్రక ృతి వ్యవసాయాన్ని స్వీకరించాలని నిర?యించుకున్నారు. అలాగే యూట్యూబ్ వీడియోలు మరియు వేద వ్యవసాయ పద్ధతుల అధ్యయనం ద్వారా మరింత జ్ఞానం సంపాదించారు. ప్రస్తుతం బాలచంద్ర తన భూమిలో పసుపు, వరి వంటి ప్రధాన పంటలతో పాటు, టమోటా, మిరప, కాకర, వంకాయ వంటి అంతర పంటలను సాగు చేస్తున్నారు, ముఖ్యంగా రెండు ఎకరాల్లో సాగు చేస్తున్న పసుపు పంట అతని విజయం గురించి ప్రతిబింబిస్తోంది. ప్రక ృతి వ్యవసాయాన్ని అనుసరిస్తూ, పసుపు నాటడానికి ముందు పసుపు కొమ్ములను బీజామ ృతంతో శుద్ధి చేయడం వల్ల మొలక శాతం పెరిగింది, అలాగే భూమి ద్వారా విత్తనం ద్వారా పంటలకు సంక్రమించే తెగులు అరికట్టింది. ఎకరాకి 400 కిలోల చొప్పున మొత్తం 800 కిలోల ఘనజీవామ ృతం విత్తనంతో పాటు కలిపి వేసుకోవడం ద్వారా విత్తనానికి కావలసిన తేమ అంది సమర్థవంతంగా మొలకెత్తడానికి దోహదపడింది. అలాగే జీవ ఉద్దీపన (%ఎఆశీ-ర్‌ఱఎబశ్రీఖత్%) చేయించి తద్వారా భూమిని సారవంతం చేసింది. ద్రవజీవామ ృతాన్ని ప్రతి 15 రోజులకు ఒకసారి నీటితో కలిపి పొలంలో వాడటం ద్వారా మొక్కలకు ఆరోగ్యకరమైన వ ృద్ధి కలిగింది. అదనంగా, దశపరి? కషాయం, పంచగవ్య గ్రోత్ ప్రమోటర్లు, మట్టి ద్రావణం వాడటం వల్ల తెగుళ్లను నివారించగలిగారు, ప్రక ృతి వ్యవసాయానికి మారిన తరువాత బాలచంద్ర అదుతే ఫలితాలను సాధించారు. రూ.2.7 లక్షల పెట్టుబడితో పసుపు సాగు ప్రారంభించినప్పటికీ, రూ.10 లక్షలకు పైగా ఆదాయం వచ్చే అవకాశముందని అంచనా వేస్తున్నారు. మహారాష్ట్ర, బెంగుళూరు, భోపాల్ వంటి ప్రాంతాల నుండి అతని పసుపు పంటకు డిమాండ్ పెరిగింది, మహారాష్ట్రకు చెందిన ఒక సంస్థ 25 క్వింటాళ్ల పసుపు కొమ్ములకు ముందస్తు ఆర్డర్ ఇచ్చింది. బాలచంద్ర వ్యవసాయ పద్ధతుల్లో తేడా స్పష్టంగా కనిపిస్తోంది. తన పొలంలో జూన్ 27న నాటిన పసుపు పంట ఇప్పటికీ నిలకడగా పెరుగుతోంది, కానీ ఇతని కంటే తరువాత నాటిన ఇతర రైతుల పొలాలు వాలి పోయాయి, ఇది ప్రక ృతి వ్యవసాయం ఎంత ప్రతిస్పందనీయమైనదో నిరూపిస్తోంది. అలాగే, బాలచంద్ర పొలంలో పండిన పసుపు కొమ్ములు బరువులో, నాణ్యతలో విశేషంగా మెరుగుపడినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. బాలచంద్ర విజయాన్ని పలువురు జిల్లా యంత్రాంగం గుర్తించారు. రిపబ్లిక్ డే ప్రదర్శనలో తన ఉత్పత్తిని ప్రదర్శించి, వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చేకూరి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ ప్రశంసించారు, ప్రొద్దుటూరు, గుంతకల్, వరంగల్ ప్రాంతాలకు వెళ్లి రైతులకు ప్రక ృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నారు. అతని విజయాన్ని చూసి గ్రామంలోని మరికొందరు రైతులు వచ్చే సీజన్ లో ప్రక ృతి వ్యవసాయం ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.

**డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా కలెక్టర్, వైఎస్ఆర్ జిల్లాలి.**
**లక్ష ఎకరాలను సేంద్రియ పద్ధతిలో సాగులో తేనున్నాం..!**

జిల్లాలో వచ్చే ఏడాదిలోపు లక్ష ఎకరాలను సేంద్రియ పద్ధతిలో సాగులోకి తేవాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నాం. జిల్లా నీటి యాజమాన్య సంస్థ, వ్యవసాయ అనుబంధ శాఖల సమన్వయంతో గ్రామాల్లో ఉద్యాన పంటల సాగును పెంపొందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. వ్యవసాయంలో అంతరాగేమైన ఉద్యాన, ప్రక ృతి సాగు, పాడి, మత్స్య సంపదను గ్రామాల్లో అభివ ృద్ధి చేసే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. సాగులోకి తీసుకువచ్చిన వ్యవసాయ భూముల్లో సహజ పద్ధతుల ద్వారానే సేంద్రియ వ్యవసాయ సాగును అనుసరించి దిగుబడులను సాధించాలని సూచించారు. సేంద్రియ సాగుబడిలో పండించిన దిగుబడులకు ఇప్పుడిప్పుడే పట్టణ ప్రాంత ప్రజల నుండి ఆదరణ మరింత పెరుగుతోంది. భవిష్య తరాలకు ప్రక ృతి వ్యవసాయం యొక్క అవసరం, ఆవశ్యకత ఎంతో ఉంది. ప్రక ృతి వ్యవసాయ సాగుబడి, అందులో లాభాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్త ృత స్థాయి అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సేంద్రియ పద్ధతిలో ఆరోగ్యకర దిగుబడులను ఉత్పత్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపాలి. మన ఇంటి పరిసరాల్లోనే.. మనకు సరిపడా కూరగాయలను పండించుకోవచ్చు. తడి,పొడి చెత్త వేరు చేసుకుని.. ఇంటివద్దే సేంద్రియ ఎరువును తయారు చేసుకోవాలి. అంతేకాకుండా.. 5 అంతస్తుల పంటల విధానం, ఎస్సి, ఎస్టీ భూముల్లో ప్రకృతి వ్యవసాయం, సుస్థిర మెట్ట సేద్య పద్ధతి, స్వయం సహాయక సంఘ సభ్యులకు న్యూట్రీ గార్డెన్స్, అంగన్వాడీ కేంద్రాలలో న్యూట్రీ గార్డెన్స్ పెంపకంపై ద ృష్టి సారించాం.



**దండబోయిన బాలచంద్ర, రైతు** "రసాయనాలను ఉపయోగించి నేలను పాడుచేయవద్దు. తల్లి తొమ్మిది నెలలు మాత్రమే మమ్మల్ని మోయగలదు, కానీ భూమి మన జీవితకాలం మనకు పోషణ ఇస్తుంది. అందుకే, భూమిని కాపాడండి, ప్రక ృతిని సంరక్షించండి" అని బాలచంద్ర రైతులకు సందేశం ఇస్తున్నారు. భవిష్యత్తులో ప్రక ృతి వ్యవసాయాన్ని మరింతగా ప్రచారం చేసేందుకు, మరింత మంది రైతులను ప్రక ృతి వ్యవసాయ విధానాల్లో శిక్షణ ఇచ్చేందుకు, ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించేందుకు బాలచంద్ర క ృషిచేస్తున్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని తన జీవన విధానంగా స్వీకరించి, రైతులకు మార్గదర్శకత్వం అందిస్తూ, భారతీయ వ్యవసాయానికి కొత్త ఆశను కలిగిస్తున్న బాలచంద్ర, నిజమైన మార్పు తెచ్చే రైతుగా నిలిచారు.-

# నిబంధనలకు విరుద్ధంగా నడిచే డయాగ్నస్టిక్స్,స్కానింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలి.

ప్రొద్దుటూరు పల్లె వెలుగు , ప్రతినిధి,ఫిబ్రవరి, 25 ప్రొద్దుటూరు పట్టణంలో ప్రభుత్వ నిభందనలు కు విరుద్ధంగా నడుస్తున్న డయాగ్నస్టిక్ మరియు స్కానింగ్ సెంటర్ల పై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని %ణ్ఖీ×% జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ తెలిపారు.మంగళవారం నాడు స్థానిక కార్యాలయం లో విలేఖరుల సమావేశం నిర్వహించారు ఈ సందరరేగా శివకుమార్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా స్కానింగ్ సెంటర్లు, డయాగ్నస్టిక్ సెంటర్లు నడుస్తున్నాయని అన్నారు.ప్రధానంగా వీటిలో టెస్టింగ్ కి వచ్చిన వారితో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారు అన్నారు.నిభందనలు ప్రకారం ధరల పట్టిక వుండాలని,అలాగే టెస్టు లు చేయించుకున్న వారికి కట్టిన డబ్బులు రశీదులు ఇవ్వాలని అలాగే స్కానింగ్, డయాగ్నస్టిక్ సెన్టర్లలో క్యాలిపై వారిని పెట్టుకోవాలని వున్నా ఎక్కడా నిభందనలు అమలు కావడం లేదన్నారు.ప్రొద్దుటూరు పట్టణంలో చుట్టుప్రక్కల జమ్మలమడుగు, మైదుకూరు,ఎర్రగుంట్ల,చాగలమర్రి వంటి సుదూర ప్రాంతాల నుండి పేద,మధ్యతరగతి ప్రజలు వస్తుంటారని వారి దగ్గరి నుండి సెంటర్ల యాజమాన్యం వారిని నిలువుదోపిడీ చేస్తున్నారని అన్నారు.అలాగే హాస్పిటల్ కన్సాల్టెంట్ల ద్వారా కమిషన్ ద్వారా హాస్పిటల్స్ నుండి స్కానింగ్, డయాగ్నస్టిక్స్ సెంటర్లకు డాక్టర్లు చీటిలి రాసి పంపుతున్నారని అన్నారు.ఇక్కడే కాదని జిల్లా వ్యాప్తంగా ఇదే తంతు నడుస్తున్నదని అన్నారు.ఇదంతా జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు రెగ్యులర్ గా తనిఖీలు నిర్వహించాకపోవడంతో నే ఇదంతా జరుగుతున్నదని అన్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు.సమావేశంలో ప్రొద్దుటూరు పట్టణ ,కార్యదర్శులు మేరీ కుమార్, విశ్వనాథ్ లు పాల్గొన్నారు




# అన్ని ఆలయాల్లోలాగా ఈ క్షేత్రంలో నిత్య పూజలు జరుగవు.






మంత్రాలయం ఫిబ్రవరి 25 పల్లె వెలుగు (ప్రతినిధి) సంగమేశ్వర ఆలయం ఎక్కువ రోజులు శ్రీశైలం ప్రాజెక్టు నీటిలో మునిగి వుండడమే కారణం. మరో విషయం వేల సంవత్సరాల క్రితం సంగమేశ్వరాలయంలో ప్రతిష్ఠించిన వేపలింగం ఇప్పటికీ చెక్కుచెదరకపోవడం ఒకింత ఆశ్చర్యం కలిగించక మానదు. ఆలయం ప్రాంగణం లోని అనేక ఉపాలయాల్లో దేవతా మూర్తులు పూజలు అందుకునే వారు. ఆ ఆలయాలన్నీ శిథిలమవడంతో కర్నూలు జిల్లాలోని అనేక ఆలయాలకు వాటిని తరలించారు. వాటితో పాటు పల్లవ సాంప్రదాయంలో నిర్మితమైన రథం కూడా ఉండేది. దాన్ని పురాతత్వ శాఖ వారు జగన్నాథ గుట్టకు తరలించారు. ఈఆలయం మొదట నది ఒడ్డున ఉండేది. శ్రీశైలం డ్యామ్ నిర్మాణం తరువాత సంగమేశ్వరాలయం 23 ఏళ్లపాటు నీటిలోనే మునిగిపోయింది. అసలు ఇక్కడ ఆలయం ఉందనే విషయాన్ని కూడా జనం మర్చిపోయారు. 2003 తరువాత శ్రీశైలం డ్యామ్ నీటిమట్టం పడిపోయిన కాలంలో మాత్రమే ఆలయం నీటి నుంచి బయటపడింది . అప్పటి నుంచి తిరిగి ఆలయంలో పూజలు ప్రారంభం అయ్యాయి. ప్రపంచంలో 7 నదులు ఒకేచోట కలిసే ఏకైక ప్రదేశం సంగమేశ్వరం. కర్నూలు జిల్లా కొత్తపల్లి మండలంలో తుంగ, భద్ర, క్రిష?, వేణి, భీమ, మలాప హరిణి, భవనాసి నదులు కలిసే ప్రదేశాన్నే సంగమేశ్వరం అంటున్నారు. ఈనదుల్లో భవనాసి నది మాత్రమే పురుషుడి పేరున్న నది, మిగిలినవన్నీ స్త్రీ పేర్లున్న నదులే. భవనాసి తూర్పు నుంచి పశ్చిమానికి ప్రవహిస్తే మిగిలిన నదులన్నీ పశ్చిమం నుంచి తూర్పుకు వెళ్తాయి.ఈ నదులన్నీ కలసి జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తిపీఠం శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని తాకుతూ ప్రవహించి చివరికి సముద్రంలో కలసిపోతాయి. కర్నూలు నుంచి 55 కిలోమీటర్లు, నందికోట్కూరు నుంచి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈక్షేత్రానికి వివిధ మార్గాల ద్వారా చేరవచ్చు. నందికోట్కూరుకు 16 కిలోమీటర్ల దూరంలో వున్న 'మచ్చుమర్రి' గ్రామానికి బస్సుల ద్వారా చేరుకుని , అక్కడినుంచి 6 కిలోమీటర్ల దూరంలో వున్న సంగమేశ్వరం ఆలయానికి ఆటోలు, జీపులలో వెళ్ళవచ్చు. కర్నూలు జిల్లా ఆత్మకూరు నుంచి కపిలేశ్వరమునకు బస్సులో చేరుకుని అక్కడి నుంచి 5 కిలో మీటర్ల దూరంలోవున్న ఈ క్షేత్రానికి ఆటోలు, జీపులలో చేరవచ్చు. స్వంతవాహనాల్లో బస్సులో ప్రయాణించి అక్కడి నుంచి బోటు ద్వారా సంగమేశ్వరం చేరుకోవచ్చు.

# రాయలసీమ సమగ్ర అభివృద్ధి జరగకపోవడానికి కారణం మన ప్రజాప్రతినిధులే అంటూ మార్చి 9న పొద్దుటూరులో జరగబోయే జిల్లా సదస్సు జయప్రదం చేయాలి.

## రాయలసీమను రత్నాలసీమగా మారుస్తామని మాటలను నిలబెట్టాలి.

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ఫిబ్రవరి, 25 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందరరేగా గంజికుంట నాగరాజు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో రాయలసీమ ప్రాంత అభివ ృద్ధి వెనుకబాటుకు కారణం, పూర్తి సమగ్ర అభివ ృద్ధిపై రాయలసీమను రతనాలసీమగా మారుస్తామంటూనే ఒకవైపు రీల్స్ లో ప్యాక్షన్ జోన్ గా చూపిస్తూ రియల్ లో రతనాల సీమ అంటూ ప్రజాసభల్లో కల్లిబల్లి మాటలు చెప్పిన నాయకులకు సవాలు విసురుతూ రాయలసీమను రతనాలసీమగా మార్చాలంటూ మార్చిన నెల 9వ తేదీన పొద్దుటూరులో జరగబోయే సదస్సును రాజకీయాలకతీతంగా రైతు, నిరుద్యోగయువత,విద్యార్థులందరూ కుల, మతాలక తీతంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు, ఈరోజు పట్టణంలోని స్థానిక కార్యకర్తలతో కలిసి ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ... రాయలసీమకు కన్నీళ్లు కోస్తాకు నీళ్ళా...?. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు, ప్రస్తుతం రాష్ట్రాన్ని ముఖ్యమంత్రిగా పాలిస్తున్న,గత 40 సంవత్సరాలుగా పాలించిన వారు 90 శాతం రాయలసీమ ప్రాంత రాజకీయ నాయకులైన నీలం సంజీవరెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, ఎన్టీ రామారావు, వైయస్.రాజశేఖర్ రెడ్డి, నారా చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి వంటి వారు ఈ ప్రాంతం నుంచి ఎన్నికై పాలించిన రాయలసీమ అభివ ృద్ధి విషయంలో ఏ విభాగంలో కూడా 20% కూడా జరగలేదని రాయలసీమ ప్రాంతంలో రాజకీయ పార్టీలకు నాయకత్వం వహిస్తున్న నాయకులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రాంత సమస్యలను వారి భవిష్యత్తు ఎన్నికల కోసం ఉపయోగించుకుని ఉద్యమించడం, అధికారంలోకి వస్తూనే వారి రాజకీయ శో ప్రయోజనాల కోసం ఈ ప్రాంత సమస్యలను గాలికి వదిలి వేయడం జరుగుతా ఉందని ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు నిధులన్నీ కూడా హైదరాబాద్ అభివ ృద్ధికి వినియోగిస్తే రాష్ట్రం విడిపోయిన తర్వాత గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విశాఖపట్నం, కోస్తా ప్రాంత అభివ ృద్ధికి వినియోగిస్తే గతము,ఇప్పుడు పాలిస్తున్న చంద్రబాబు గారు అమరావతి, పోలవరం తప్ప రాయలసీమలో ప్రాంతంలో పెండింగ్లో ఉన్నటువంటి సాగునీటి ప్రాజెక్టుల విషయంలో గాని,నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పించే ఫ్యాక్టరీల విషయంలో గాని ఇతర మౌలిక వసతుల అభివ ృద్ధిలోపే విషయంలో కూడా నిధుల కేటాయింపునకు ద ృష్టి సారించడం లేదని ప్రస్తుత ప్రభుత్వం రాజధాని అమరావతి అభివ ృద్ధి కోసం రాయలసీమ ప్రాంత జిల్లా కేంద్రాలలో ఉన్నటువంటి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వంటి రాష్ట్రస్థాయి ప్రధాన కార్యాలయలను కూడా అమరావతికి తరలించి మరింత వెనుకబాటుకు ప్రయత్నిస్తున్న ఈ తరుణంలో ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజానికం రాజకీయాలకతీతంగా పార్టీలకతీతంగా ఐక్యమై సమస్యల పరిష్కారం కోసం, ఈప్రాంత అభివ ృద్ధి కోసం ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు తో పాటు నాయకులు కార్యకర్తలు రమణ రామ్మోహన్ రాజు తదితరులు.



# రంజాన్ సందర్భంగా మసీదులలో మౌలిక వసతులు కల్పించండి

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎస్ ఇరాన్ భాషా



ప్రొద్దుటూరు, పల్లె వెలుగు , ప్రతినిధి, ఫిబ్రవరి 25 ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభం సందరరేగా ఈనెల 28 నుండి మార్చి 28 వరకు ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మసీదులలో మరియు పరిసర ప్రాంతాలలో తగిన మౌలిక వసతులు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ విజ్ఞప్తి మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మల్లి కార్జున ను కలిసి ఆయన వినతిపత్రం అందించారు. సందరరేగా ముస్లిం సోదరులకు ఇబ్బం దులు లేకుండా ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని అన్ని మసీదులలో తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రధానంగా నీటి వసతి, మసీదు పరిసర ప్రాంతాలలో పారిశుధ్యాన్ని మెరుగుపరచి ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసుకునేందుకు ఎలాంటి అసపర్యానికి గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అలాగే రంజాన్ పర్వదినం సందరరేగా కొర్రపాడు రోడ్డులో గల ఈద్గా మైదానంలో నమాజ్ కొరకు ముస్లింలు అతిపెద్ద ఎత్తున రానున్నారని, ఈ నేపథ్యంలో వజు కొరకు నీటి వసతి, తాగునీటి వసతి, చలువ పందిర్లు కూలర్లు, మైక్ సెట్టింగ్ అలాగే మైదానాన్ని శుభ్రపరిచి అవసరమైన సౌకర్యాలు కల్పించవలసినదిగా కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

# సిపిఐ భూ పోరాటాలకు అండగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్డి విజయ జ్యోతి

## గుడిసె వాసుల సమస్యలను ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాను సంవత్సర కాలంగా కాపురమున్న గుడిసె వాసులపై రెవిన్యూ అధికారులు ఒత్తిడి ఆపాలి

బద్వేల్ ఫిబ్రవరి 25 పల్లె వెలుగు : బద్వేల్ నియోజకవర్గం లోని గోపవరం మండలం పి పి కుంట వద్ద గల సంవత్సర కాలంగా ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని అదేవిధంగా బద్వేల్ మండలం సి కొత్తపల్లి గ్రామ పొలంలో పేదలు చిన్నపాటి రేకుల షెడ్లు తీసుకొని నివసిస్తున్న పేదలపై రెవెన్యూ అధికారులు కన్నెర్ర చేస్తూ గుడిసెలను రూములను కూల్చివేస్తామని చెప్పడం హేయమైన చర్యని దీన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి తెలిపారు మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో పి పి కుంట, సి కొత్తపల్లి జరుగుతున్న భూ పోరాటాలను ఐదు రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాలను ఆమెసందర్శించారు ఈ దీక్షలు ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ..... గోపవరం మండలం పి పి కుంట వద్ద సంవత్సర కాలంగా ఇండ్లు లేనినిరుపేదలు సర్వేనెంబర్ 15 61 నందు దాదాపు 400 కుటుంబాల వారు జీవనం సాగిస్తున్నారని మౌలిక సౌకర్యాలైన కరెంటు నీళ్లు రోడ్లు లేకపోయిన చిమ్మ చీకట్లో పేదల బ్రతుకులు సాగిస్తూ ఉంటే అలాంటి వారిపై రెవెన్యూ పోలీస్ అధికారులు వాటిని కూల్చివేస్తామని హెచ్చరిక జారీ చేయడం సరికాదని వారి న్యాయబద్ధమైన సమస్యకు కాంగ్రెస్ పార్టీ అండదండగా ఉంటుందని ఆమె తెలిపారు అదే విధంగా సి కొత్తపల్లి గ్రామ పొలంలో 250 ఎకరాలు అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేసి కంచెలు వేసుకొని జామాయిల్ చెట్లు, జామ మామిడి చేసుకుని అనుభవిస్తూ ఉంటే కనీసం వాటిని స్వాధీనం చేసుకోకపోగా ఏ ఒక్కరి పైన ఒక కేసైనా కట్టినారా అని ఆ ప్రశ్నించారు పాలకులకు అధికారులకు చిత్తశుద్ధి ఉంటే కబ్జాదారుల భరతం పట్టి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని ఆమె కోరారు నిజమైనటువంటి ప్రజలకు అండగా దండగ ఉండేది కేవలం కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీ అని ఈ పేదల సమస్యలపై జిల్లా కలెక్టర్ గారి ద ృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారం కోసం క ృషి చేస్తారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో పి.పి కుంట భూ పోరాట కన్వీనర్ పీ.వీ రమణ సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య మహిళా సమైక్య నాయకురాలు విజయమ్మ నాయకులు వెంకటయ్య ఓబులేసు గురయ్య ఓబులమ్మ లక్ష్మమ్మ సుబ్బరాయుడు శివ నరసింహ రామసుబ్బారెడ్డి నరసయ్య రవి తదితరులు పాల్గొన్నారు




# మురుగునీటి కాలువల్లో చెత్త వేస్తే జరిమానాలు విధించండి.

## కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి చీప్ బ్యూరో ఫిబ్రవరి 25 పల్లె వెలుగు మురుగునీటి కాలువల్లో ఎవరైనా చెత్త వేస్తే జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని సప్తగిరి నగర, యశోదానగర్, ప్రశాంత్ నగర్, రైల్వే కాలని తదితర ప్రాంతాల్లో హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి పారిశుధ్య పనులను పరిశీలించి, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. భూగర్భ డ్రైనేజీ కాలువలు ఓవర్ ఫ్లో అవుతున్నాయని పిర్యాదు చేశారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ మురుగునీటి కాలువల్లో చెత్తాచెదారం వేయడం వలన కాలువల్లో ఇరుక్కు పోవడంతో ఓవర్ ఫ్లో అవుతున్నాయని సిబ్బంది తెలిపారని అన్నారు. ప్రజలు అవగాహనతో వ్యవహరించాలని చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా మా సిబ్బందికి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని అన్నారు. కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఎవరైనా చెత్త వేస్తే జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య సిబ్బంది ప్రతిరోజూ క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని అన్నారు. ఎక్కడైనా భూగర్భ డ్రైనేజీ కాలువలు ఓవర్ ఫ్లో ఐతే సిబ్బంది వెంటనే పరిష్కరించాలని అన్నారు. పారిశుద్ధ్య నిర్వాహణకై ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారులు ప్రతి నిత్యం పర్యవేక్షణ చేయాలని అన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, డి.ఈ.ప్రసాద్, ఏసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు , శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ఆత్మస్థైర్యం తో ఏదైనా సాధించగలరు

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: చీప్ బ్యూరో ఫిబ్రవరి 25,పల్లె వెలుగు విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఏదైనా సాధించగలరని, జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులు నూరు శాతం ఫలితాలను సాధించేందుకు క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని గూగుల్ మీట్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి రామక ృష? మిషన్ నుండి స్వామి సేవ్యానంద్ పాల్గొని పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈరోజు పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని జిల్లా అంతట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 13 వేల మంది విద్యార్థులకు గూగుల్ మీట్ ద్వారా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 1500 మంది ఉపాధ్యాయులు కూడా పాల్గొనడం జరిగిందన్నారు. విద్యార్థులు ఆత్మస్థైర్యంతో చదివితే సాధించలేనిది ఏమీ లేదని, జిల్లాలో 10వ తరగతి పరీక్ష ఫలితాలు నూరు శాతం సాధించే దిశగా స్వామీజీతో విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జీవితంలో ముందుకు సాగాలంటే పిల్లలకు ధైర్యం అవసరం అన్నారు. ఖచ్చితంగా పిల్లలు ప్రతి అంశాన్ని గుర్తు పెట్టుకోవాలని, ముఖ్యమైన అంశాలను సైడ్ హెడ్డింగ్స్ గా వ్రాయాలన్నారు. చదువుతోపాటు మానసికంగా, ధైర్యంగా ఉండటానికి స్వామీజీ



మాటలు దోహదపడతాయన్నారు. స్వామీజీ తెలియజేసిన విషయాలు పదవ తరగతి పరీక్షల వరకే కాదని, జీవితంలో ఎదుర్కొనే సమస్యలకు కూడా పరిష్కారంగా ఉపయోగపడతాయాన్నారు. రాజమండ్రి రామక ృష? మిషన్ నుండి స్వామి సేవ్యానంద్ విద్యార్థులతో గూగుల్ మీట్ ద్వారా మాట్లాడుతూ సమస్త శక్తి మీలోనే ఉంటుందని, మీరు ఏదైనా సాధించగలరని స్వామి వివేకానందని గుర్తు చేస్తూ తెలిపారు. శక్తి అనేది ప్రతి ఒక్కరిలో సమానంగానే ఉంటుందని, మనం ఏదీ ఆలోచిస్తే అదే జరుగుతుందన్నారు. నేను సాధించగలను అని ఎప్పుడు అనుకుంటూ ఉండాలన్నారు. దీనికి ఉపమానంగా “గొర్రె సింహం” కథను ఉదహరించారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హత గల ఉపాధ్యాయులతో మెరుగైన బోధన జరుగుతుందని, అలాగే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కూడా బాగా అభివ ృద్ధి చెందాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదవడం ఎంతో ఉత్తమమైనదని, నాణ్యతగల విద్య, స్వతహాగా జీవించగలిగే తెలివితేటలు అలవడతా యన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నామంటే జీవితంలో ఏదో పెద్దది సాధించగలుగుతాం అనేది కచ్చితంగా చెప్పవచ్చన్నారు. పదో తరగతి పరీక్షలో వచ్చిన మార్కులే పైతరగతులలో, ఉన్నత స్థానాలను పొందటంలో దోహదపడతాయన్నారు. చెడు ఆలోచలను నియంత్రించాలని, ఒక విషయంపై ఆలోచన చేసి దాని గురించే కలగనాలని, దాని గురించి ఆలోచించాలని అప్పుడే లక్ష్యాన్ని కచ్చితంగా సాధించగలుగుతామన్నారు. ప్రతి పనికి టైం మేనేజ్మెంట్ చాలా ముఖ్యమన్నారు. 24 గంటలు సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కొంతమంది ఇష్టమైన సబ్జెక్టుకు మాత్రమే ఎక్కువ సమయాన్ని కేటాయిస్తారని, అది సరైనది కాదని, మీకు ఏ సబ్జెక్ట్ ను అయితే కష్టంగా భావిస్తారో ఆ సబ్జెక్టుపై ఎక్కువ సమయాన్ని కేటాయించి అన్ని సబ్జెక్టులు సమానంగా ఉండేలా చూసుకోవాలన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండి చదువుపై ఏకాగ్రత చూపాలన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే ప్రతి వేకువజామున లేవడం, కులమతాలకు అతీతంగా వారికి ఇష్టమైన భగవంతుని ఫోటో చూడడం, తల్లిదండ్రులను చూడడం, స్నానం చేసే ముందే పది నుండి 20 నిమిషాల్లో వరకు యోగాను అభ్యసించాలన్నారు. యోగా సాధన వలన ఏకాగ్రత పెరుగుతుందని, తక్కువ సమయంలో ఎక్కువ పాఠాలు చదవడానికి దోహదపడుతుందన్నారు. స్నానం చేసిన వెంటనే ఒకటి, రెండు నిమిషాలు ఏ ఆలోచన లేకుండా కళ్ళు మూసుకుని ధ్యానం చేయాలని విద్యార్థులకు హితవు పలికారు. ఇలా సాధనం చేయడం వల్ల ప్రతి విద్యార్థులో ఆత్మస్థైర్యం ఏకాగ్రత పెరిగి మంచి ఫలితాలను సాధించగలుగుతారని తెలిపారు. పరీక్ష రాసే అరగంట ముందు మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని, ఏమి చదవకూడదని సూచించారు. పరీక్షలు మనల్ని నిరూపించుకోవడానికి ఉన్న ఒక అవకాశంగా మాత్రమే ఫీల్ అవ్వాలని తెలిపారు. గూగుల్ మీట్ లో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లాలోని పాఠశాలల ఉపాధ్యాయులు, పదవ తరగతి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# టి.డి.ఆర్. బాండ్ల ధ్రువీకరణ వేగవంతం చేయండి.

## కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి చీప్ బ్యూరో ఫిబ్రవరి 25 పల్లె వెలుగు టి.డి.ఆర్. బాండ్ల ధ్రువీకరణ పనులు వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. టి.డి. ఆర్. బాండ్ల ధ్రువీకరణ, స్థల యాజ మానుల గుర్తింపు, ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్, ఫైళ్ల పరిష్కారం తదితర అంశాలపై టౌన్ ప్లానింగ్ అధికా రులు, కార్యదర్శులతో మంగళ వారం సమావేశం నిర్వహిం చారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ టి.డి.ఆర్. బాండ్లు అందేలా వారి యొక్క ధ్రువపత్రాలు పరిశీలన చేయాలని అన్నారు. మీరు స్వయంగా వెళ్లి స్థల యజమానిని గుర్తించి పరిశీలన చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఒక ప్రత్యేక లాగిన్ చేయించి, రిజిస్టర్ చేయించాలని అన్నారు. టి.డి.ఆర్. బాండ్లు ద ృవీకరణలో పారదర్శకంగా వ్యవహరించాలని, ఏదైనా పొరపాట్లకు తావిస్తే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయకుండా చూడాలని అన్నారు. నగరంలో అనధికార భవన నిర్మాణాలు జరకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రభుత్వ భూముల పర్యవేక్షణ మనందరి బాధ్యతగా పని చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్. ఫైళ్లు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి.సి.పి. మాహాపాత్ర, ఏ.సి.పి.లు బాలాజి, మూర్తి, టి.పి.బి.ఓ. లు మధు, వంశీ, ప్లానింగ్ కార్యదర్శులు, రోడ్డు ఇన్చార్జి లు ఉన్నారు.



# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

ఏలూరు, చీప్ బ్యూరో ఫిబ్రవరి,25:పల్లె వెలుగు ఎలక్ట్రానిక ఓటింగ్ మిషన్ల గోడౌన్ ను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తనిఖీ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఈవిఎం యంత్రాలు, వివిప్యాట్ లు భద్రపరిచిన గోడౌన్ ను తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖిలో భాగంగా ఈవిఎం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. అనంతరం సెక్యూరిటీ లాగ్ బుక్ ను పరిశీలించి అందులో సంతకం చేశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ విజయకుమార్, సిబ్బంది ఉన్నారు



# కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలి

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 25 . పల్లె వెలుగు ఏపి అంటే అమరావతి పోలవరం కాదు.. ఇది "అందరి ప్రదేశ్" ... అని పాలకులు గుర్తెరగాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాయలసీమలో మరమ్మత్తులకు నోచుకోక శిథిలావస్థలో వున్న ప్రాజెక్టులకు నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం అమరావతిలో వందల కోట్లు ఖర్చుతో నూతన రిజర్వాయర్లను నిర్మించ తలపెట్టిన ప్రభుత్వ తీరు పట్ల రాయలసీమ సమాజం ఆగ్రహం వ్యక్తం చెస్తోందన్నారు.క ృషా?నది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని కోరుతూ రాయలసీమ సాగునీటి సాధన సమితి ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం నంద్యాలలో వందలాది మంది రైతులతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి వైసిపి, సిపిఐ, సిపిఎం, ముస్లిం లీగ్, ఎఐకెయస్ తో పాటు రైతు, వాణిజ్య,వర్తక, కార్మిక సంఘాలతో పాటు ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించి ర్యాలీలో పాల్గొన్నారు. నంద్యాలలో పెద్ద బండ దగ్గర ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం నుండి గాంధీ చౌక్ కల్పనా సెంటర్ శ్రీనివాస నగర్ సెంటర్ మీదుగా తాలూకా ఆఫీస్ కార్యాలయం వరకు జరిగిన కార్యక్రమంలో పలు సెంటర్స్ లో రాజకీయ పార్టీ ప్రతినిధులు ప్రజాసంఘాల ప్రతినిధులు వెనకబడిన ప్రాంతాల ప్రభుత్వ ఆలక్ష్యాన్ని తీవ్రంగా నిరసించారు. రాయలసీమ పట్ల పాలకుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజా సంఘాలకు అడుగడుగునా స్థానిక ప్రజలు స్వాగతం పలకడమే కాకుండా అనేక ప్రదేశాల్లో మంచినీళ్లు, మజ్జిగ ఏర్పాటు ప్రజల ఆశల, ఆకాంక్షల స్థాయిని తెలుపుతుందని వక్తలు పేర్కొన్నారు. ర్యాలీ సందరరేగా పెల్లుబికిన ప్రజల ఆశల, ఆకాంక్షలను ప్రభుత్వం అర్థం చేసుకొని వెనుకబడిన ప్రాంతాల అభివ ృద్ధికి దోహదపడుతుందన్న భావనను ఈ సందరరేగా వక్తలు వ్యక్తపరిచారు. ఈ సందరరేగా సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ పట్టిసీమ ద్వారా క ృషా? డెల్టాకు 80 టీఎంసీ ల నీరందిస్తున్న నేపథ్యంలో శ్రీశైలం రిజర్వాయర్ నుండి క ృషా? డెల్టాకు నీరివ్వవలసిన అవసరం లేదు...నాగార్జునసాగర్ - ప్రకాశం బ్యారేజి మధ్యన క ృషా?నది ఉపనదులైన పాలేరు, మున్నేరు, మూసీల నుండి వచ్చే క ృషా? జలాలు నిలువ ఉంచుకోవడానికి క ృషా? డెల్టాకు పులిచింతల రిజర్వాయర్ వుంది..ఈ నేపథ్యంలో బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం శ్రీశైలం రిజర్వాయర్ లో విద్యుత్ ఉత్పత్తి నాగార్జునసాగర్ ఆయకట్టుకు హక్కుగా కేటాయించిన క ృషా? జలాల పరిమాణానికి లోబడే నీటి విడుదల చేయవలసి వుండగా శ్రీశైలం ప్రాజెక్టు నుండి వందలాది టీఎంసీ ల నీటిని దిగువకు విడుదల చేస్తూ శ్రీశైలం రిజర్వాయర్ ను ఎండగడ్తూ రాయలసీమకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బొజ్జా మండిపడ్డారు. శ్రీశైలం రిజర్వాయర్ కనీస నీటిమట్టం 854 అడుగులుగా రూల్ కర్వ్ ని రూపొందించిందనీ..క్యారీ ఓవర్ గా 60 టీఎంసీ లను శ్రీశైలం ప్రాజెక్టులో నిలువ ఉంచుకునే హక్కును బచావత్ ట్రిబ్యునల్ కల్పించిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ దశాబ్దాలుగా ఏనాడు కూడా శ్రీశైలం ప్రాజెక్టు విధివిధానాలను ఏ ప్రభుత్వం కూడా పాటించలేదని దుయ్యబట్టారు. జనవరి 6, 2021 మరియు జులై 6, 2021 న విజయవాడలో అఖిలపక్ష సమావేశంలో క ృషా?నది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానానికి ఆనాడు తెలుగుదేశం పార్టీ కూడా పూర్తి మద్దతు ఇచ్చిందని నేడు అదే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మాటమార్చి విజయవాడలో ఏర్పాటు చేస్తామని ప్రకటించడాన్ని రాయలసీమ సమాజం దిగ్రారేతికి గురైందని తెలిపారు. ఈ ఫిబ్రవరి 9, 10 తేదీలలో విజయవాడలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో తీసుకున్న నిర?యాలను రాష్ట్ర కార్యదర్శి రామక ృష? ఆద్వర్యంలో జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు గారికి విపులంగా తెలియచేయడం జరిగిందనీ అందులో భాగంగా క ృషా?నది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని మంత్రి గారిని కోరామని తెలిపారు. అయితే అఖిలపక్ష నాయకులు చేసిన విజ్ఞప్తిని ఏ మాత్రం పరిగణలోకి తీసుకోకుండాన విజయవాడలో ఏర్పాటు చేస్తామని ఏకపక్షంగా ప్రకటించిన ప్రభుత్వ చర్యను తీవ్రంగా తప్పుపట్టారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలను గౌరవిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలే గానీ ఏకపక్ష



నిర?యాలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయకూడదని ప్రభుత్వానికి హితవు పలికారు.రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి పాలకులు ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి నియంతలా వ్యవహరించడం మంచి పరిణామం కాదనీ, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను గౌరవించి నిర?యాలను తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.క ృషా?నది జలాల పర్యవేక్షణలో అత్యంత క్రియాశీలకంగా వున్న శ్రీశైలం ప్రాజెక్టు ఉన్న కర్నూలులోనే క ృషా?నది యాజమాన్య బోర్డును ఏర్పాటు చేయాలని రాయలసీమ సమాజం కోరుకుంటున్నదనీ, అందుకు విరుద్ధ చర్యలు పాలకులు తీసుకుంటే రాయలసీమ వ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని బొజ్జా హెచ్చరించారు.ర్యాలీ అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేరిట వ్రాసిన లేఖను నంద్యాల తహశీల్దారు ప్రియదర్శిని కి అందచేయడమైనది.ఈ ర్యాలీలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, పార్టీ నాయకులు రంగనాయకులు, పార్టీ రాజశేఖర్, రైతు నాయకులు ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి, బెక్కం రామసుబ్బారెడ్డి, కొండారెడ్డి, ఐఎంఎల్ పార్టీ నాయకులు సలాం, వైసీపీ నాయకులు సోమశేఖర రెడ్డి, జానో జాగో ముస్లిం వేదిక జాతీయ కార్యదర్శి సయ్యద్ మహబూబ్ భాష, క్రిష్టియన్ నాయకులు జాన్, వ్యాపార సంఘం నాయకులు సత్యనారాయణ, న్యాయవాదులు శంకరయ్య, నాగక ృషా?రెడ్డి, కరిమద్దెల ఈశ్వరరెడ్డిలతో పాటు అనేక ప్రజా సంఘాలు, రైతులు పాల్గొన్నారు.

## రిసెప్షన్ సెంటర్ విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలి..

### ఎన్నికల్లో జోనల్ అధికారులపాత్ర కీలకం..

### జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.



ఏలూరు చీఫ్ బ్యూరో,ఫిబ్రవరి,25: పల్లె వెలుగు తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి రిసెప్షన్ సెంటర్ విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో రిసెప్షన్ సెంటర్ లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి, మరియు సెక్టార్ అధికారులు, రూట్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసిన పిదప రిసెప్షన్ సెంటర్లో పోలింగ్ సామాగ్రి స్వీకరణ ప్రక్రియను అత్యంత శ్రద్ధతో నిర్వర్తించాలన్నారు. రిసెప్షన్ సెంటర్ కు చేరే బ్యాలెట్ బాక్సులతోపాటు బ్యాలెట్ పేపర్ అక్కౌంట్, పివో డైరీ, పేపర్ సీల్ అక్కౌంట్ ఇతర డిక్లరేషన్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. స్టాట్యూటరీకి సంబంధించి 7 రకాల పత్రాలతోకూడిన ప్యాకెట్, నాన్ స్టాట్యూటరీకి సంబందించి 6 పత్రాలతో కూడిన సీళు కవర్లను జాగ్రత్తగా తీసుకొని పరిశీలించాలన్నారు. అదే విధంగా పివో హ్యాండ్ బుక్, ఇతర ఎన్నికల సామాగ్రికి సంబంధించి 6 రకాల వస్తువులను కూడా స్వీకరించవలసివుంటుందన్నారు. ప్రతి డాక్యుమెంట్ ను పరిశీలించుకోవాలని, పరిశీలన అనంతరం వెంటనే బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూం కు చేరవేయాలన్నారు. అదే విధంగా మైక్రోఅబ్జర్వర్ నివేదికను, వెబ్ కాస్టింగ్ కు సంబంధించిన రిపోర్టును కూడా సేకరించాలన్నారు. అనంతరం జోనల్ అధికారులు సెక్టార్ అధికారులతో కలెక్టర్ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఎన్నికల్లో జోనల్ అధికారులపాత్ర కీలకమన్నారు. వారి పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్ల కు సంబంధించి ప్రతి 2 గంటలకు ఒకసారి పోలింగ్ నమోదు వివరాలు తెలియజేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ సిబ్బందిపై పూర్తిస్థాయిలో అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే వాహనాలను, తిరిగి రిసెప్షన్ కేంద్రాలకు వచ్చే వాహనాలను మార్గమధ్యంలో ఎక్కడా నిలుపుదల చేయకూడదన్నారు. సెక్టార్ అధికారులు వారికి నిర్దేశించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. రిసెప్షన్ సెంటర్ లో పోలింగ్ సామాగ్రి స్వీకరణపై మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాస్, ఫణిలతో పాటు డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిసిఓ శ్రీనివాస్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. క ృపావరం, డ్వామా పిడి సుబ్బారావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్, దేవకిదేవి, మున్సిపల్ కమీషనరు ఎ. భానుప్రతాప్, హౌసింగ్ పిడి సత్యనారాయణ, పౌర సరఫరాల సంస్థ డిఎం వి. శ్రీలక్ష్మి, సెట్ వెల్ సిఇఓ ప్రభాకర్, ఎడి సర్వే అన్సారి, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలీల కూలి రేట్ల నిధులను విడుదల చేయాలని 7వ రోజు సమ్మె



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 25 . పల్లె వెలుగు సివిల్ సప్లై హమాలీల కూలి రేట్లు పెంచి వెంటనే ఇవ్వాలని, 13 నెలలుగా పెండింగ్లో ఉన్న కూలీల నిధులను వెంటనే విడుదల చేయకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సిఐటియు పట్టణ కార్యదర్శి కె. మహమ్మద్ గౌస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రెండవ రోజు సివిల్ సప్లై గోడౌన్ హమాలీ కార్మికులు ఎమ్. ల్. యస్ పాయింట్ దగ్గర నిరసన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి గోపాల్, స్వాములు తో పాటు మరో ముప్పై ఐదు మంది కార్మికులు పాల్గొనడం జరిగింది.అనంతరం సిఐటియు పట్టణ కార్యదర్శి కె. మహమ్మద్ గౌస్,యూనియన్ కార్యదర్శి గోపాల్ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 9 నెలలు కావస్తున్న నేటి వరకు గత ప్రభుత్వం పెంచిన కూలిరెట్ల ను విడుదల చేయడంలో నిర్లక్ష్యం తగదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. శివరాత్రి, రంజాన్ పండుగలు వస్తావున్నా ప్రభుత్వం కార్మికుల గురించి ఆలోచన చేయడం లేదని ఎం తినాలో పిల్లలకు ఎం పెట్టాలో అర్థము కావడం లేదని ఆందోళన చెందుతున్నామని అన్నారు.గత 13 నెలలుగా పెండింగ్లో ఉన్న కూలీల నిధులను విడుదల చేయకపోవడం వలన హమాలి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ప్రతి ఒక్కరికి ప్రతినెల బియ్యం సరఫరా కావాలంటే రేయింబవళ్లు కష్టపడుతున్న కూలీల పట్ల ఇంత నిర్లక్ష్యం సరైంది కాదని అందరికీ బియ్యం సరఫరా చేసి కడుపు నింపుతున్న కూలీల పట్ల కడుపు నింపాల్సిన ప్రభుత్వం కడుపు మాడుస్తుందని పనిచేయండి అని నిమ్మకు నిరెత్తినట్లు నిర్లక్ష్యంగా ఉండడం సరైంది కాదని, ఇప్పటికే పెండింగ్లో ఉన్న ఈపీఎఫ్ కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె ఈనెల 28 వరకు నిర్వహించడం జరుగుతుందని అప్పటికి పరిష్కారం కాకపోతే మార్చి 7న విజయవాడలోని డిఎం కార్యాలయం ముట్టడి చేయడం జరుగుతుందని, అప్పటికి దిగి రాకపోతే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులంతా నిరవధిక సమ్మె కైనా దిగాల్సి వస్తుందని ప్రజల ఇబ్బందులు పడతారని ప్రభుత్వం పైన తీవ్ర వ్యతిరేకత వస్తుంది వెంటనే ప్రభుత్వం కళ్లు తెరిచి సివిల్ సప్లై హమాలీ కూలిరేట్లను పెంచి వెంటనే అమలు చేయాలని అన్నారు.

## .మున్సిపల్ ఉద్యోగ కార్మికుల పెండింగ్ లో ఉన్న సరదాగా లీవుల ఎన్కాష్మెంట్, డి ఏ లు విడుదల చేయాలి



పల్లె వెలుగు , ఫిబ్రవరి,25 మున్సిపల్ ఉద్యోగ కార్మికుల పెండింగ్ లో ఉన్న సరదాగా లీవుల ఎన్కాష్మెంట్, డి ఏ లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నేడు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు బి రామయ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ ఇతర డిపార్ట్మెంట్ల ఉద్యోగులకు చెల్లించాల్సిన గత3 సంవత్సరాల సరెండర్ లీవ్ ల ఎన్కాష్మెంట్ సొమ్ము విడుదలయ్యాయి కానీ మున్సిపల్ సిబ్బంది మాత్రం డి ఎలతో కలిపి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదన్నారు. ఉద్యోగ కార్మికులు నూతన కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారని నాడు స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పదేపదే గుర్తు చేస్తు%శీ%టారు కానీ ఆచరణలో వీరికి పెండింగ్ బెనిఫిట్స్ విడుదల చేయలేదన్నారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు ఏర్పాటు అయిన మంత్రివర్గం ఆప్కాస్ ద్వారా వేతనాలందుతున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు సిబ్బందిని ఇకనుంచి రెండు ప్రైవేట్ బడా ఏజెన్సీలకు నిర్వహణకు ఇస్తామని ప్రకటన చేశారని దీని మూలంగా గతంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు ఆయా బయటి కంపెనీ వారు సరిగ్గా వేతనాలు చెల్లించినటువంటి దాఖలాలు గానీ పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా జమ చేసినటువంటి దాఖలాలు లేవని కనుక ఆయా మున్సిపల్ కమిషనర్లకే ప్రిన్సిపాల్ అథారిటీగా ఈ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికుల బాధ్యత జేయాలని, స్థానిక మున్సిపాలిటీ నుంచి నేరుగా థర్డ్ పార్టీ లేకుండా ఔట్సోర్సింగ్ వారికి వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో ఫిబ్రవరి 28 న రౌండ్ టేబుల్ సమావేశం జరిపి మార్చి మూడవ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదుట రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహించి మార్చి 6న చలో విజయవాడ చేపడతామని వారు తెలిపారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి రామయ్య మధులు మాట్లాడుతూ 2011 న జరిగిన జనగణన అనంతరం గత 14 ఏళ్లుగా తిరిగి జరగలేదని దీనితో జనాభా పెరిగిందని పట్టణం విస్తరించిందన్నారు. ప్రొద్దుటూరు రేపు మాపో కార్పొరేషన్ అయ్యే స్థితిలో నెలకొని ఉన్నాయన్నారు. కానీ ఊరికి తగినంత పంది కార్మికులు లేకపోవడం, పర్మినెంట్ కార్మికులు రిటైర్డ్ అవడం వారి స్థానంలో నూతన రిక్రూట్మెంట్లు లేకపోవడం ఫలితంగా పారిశుధ్య సేవలకు తీరని అంతరాయం కలుగుతోందని తక్షణం కార్మికుల శాతాన్ని పెంచాలని వారు డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో స్కూల్ స్వీపర్స్ ఉన్నారని వీరి వేతనాలు కూడా పెంచాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వం పై ఉందని వారన్నారు. ధర్నా అనంతరం కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈధర్నా కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ సహాయ కార్యదర్శి విజయనిర్మల, ప్రమిళ రాణి, ఉపాధ్యక్షులు గురుమూర్తి, రాజేష్,వెంకట లక్ష్మమ్మ, నాగమ్మ సమితి సభ్యులు బజ్జా ప్రసాద్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి పై అధికారులకు తెలియజేయాలి..



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ఫిబ్రవరి, 25 భూమిలేని నిరుపేదలకు సాగు కొరకు భూమిని ఇప్పించే విధంగా చర్యలు తీసుకోని న్యాయం చేయాలి... రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ విన్నపం.... స్థానిక పొద్దుటూరు పట్టణంలో మండల తహసిల్దార్ కార్యాలయంలోని రాజుపాలెం ఇన్చార్జ్ తహసిల్దార్ గంగయ్య సార్ గారికి రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాజుపాలెం మండలంలోని పర్లపాడు గ్రామంలో ప్రభుత్వ భూములు మిగులు భూములు నిరుపయోగంగా ఉన్న భూములు అన్యాక్రాంతాలకు గురైన ప్రభుత్వ భూములపై విచారణ చేసి ఇటువంటి భూములను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి భూమిలేని నిరుపేదలకు సాగు చేసుకునేందుకు కొంత భూమిని ఇప్పించే విధంగా చర్యలు తీసుకొని భూమిలేని నిరుపేదలకు న్యాయం చేయాలని ఈ సందరరేగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు బయ్యన్న పాల్గొన్నారు...

## నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ ఎంపికైన విద్యార్థులు



శిరివెళ్ళ: పల్లె వెలుగు సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న తాళ్లూరి నందిని, నాజియా ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు విజయ్ కుమార్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయ బ ృందం మరియు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన ఏఎస్పి జావళి.



మహానంది,ఫిబ్రవరి 25పల్లె వెలుగు - నంద్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని నంద్యాల ఏఎస్పి మంద జావళి పేర్కొన్నారు.మహానందిలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.క్యూలైన్ల నిర్వహణ,పార్కింగ్ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ తదితర అంశాలపై దేవస్థా నం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి,మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి,దేవస్థానం సిబ్బందితో చర్చిం చారు.మహాశివరాత్రి ఉత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కరా? టక తమిళనాడు నుంచి వేలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉంద న్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామన్నారు.స్థానిక వ్యాపారస్తులు భక్తులకు ఇబ్బంది కలవకుండా తమ వ్యాపారాలను చేసుకోవాలని సూచించారు.మహానందిలో రెండు చోట్ల పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్సవాల్లో నిరంతర నిఘా ఉంటుందని డ్రోన్లను వినియోగించి గస్తి నిర్వహిస్తామన్నారు.ఆకతాయిల కదిలికపై నిఘా ఏర్పాటు ఏర్పాటు చేశామని,అల్లర్లకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఉత్సవాల విజయవంతానికి భక్తుల సహకారం అందించాలని కోరారు.అనంతరం శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు,ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి,దేవిక,దేవస్థానం అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను త్వరతగతిన పరిష్కరించేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలి

### -ఎన్.ఎం.డి ఫిరోజ్



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 25 . పల్లె వెలుగు :నంద్యాల వార్డు పర్యటనలో భాగంగా స్థానిక 13 వ వార్డు , నాగులకట్ట , టెక్క , భరత్ మాత టెంపుల్ వీధి , 20 వ వార్డు లలితనగర్ నందు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పర్యటించి ప్రజలు అడిగి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని , త్రాగునీరుకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని , వార్డులలో క ృంగిపోయిన కరెంటు స్తంభాలు, వేలాడుతూ కరెంటు తీగలు వీధి దిపాలు లేక రాత్రుల్లో ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని . వర్షం పడితే ఇళ్ల మధ్యలో వర్షపు నీరు నిల్వ ఉండటం , పార్క్ మొత్తం కంపతో నిండిపోవడం , కంప చెట్లు ఏపుగా పెరగడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని. అందుకే మన ఊరు మన బాధ్యత అను కార్యక్రమంలో భాగంగా ఎన్ఎండి ఫిరోజ్ 13 ,20 వార్డులలో పర్యటనకు చేరుకోవడంతో వార్డు నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఎన్ఎండి ఫిరోజ్ వార్డు మొత్తం ఇంటింటికి తిరిగి ప్రజలను నేరుగా కలుసుకొని వాళ్ళ సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఈ సందరరేగా వార్డు ప్రజలు తమ వార్డులో ఉన్న వివిధ సమస్యలను ఎన్ఎండి ఫిరోజ్ ద ృష్టికి తీసుకురావడం జరిగింది. ఎన్ఎండి ఫిరోజ్ ఏళ్ల తరబడిగా నెలకొన్న కఠిన సమస్యల గురించి ప్రభుత్వ అధికారులతో అక్కడికక్కడే చర్చించి వాటిని త్వరతగతిన పరిష్కరించేందుకు ప్రణాళికలను సిద్ధం చేయ్యాలని రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ద ృష్టికి తీసుకువచ్చి వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించేలా క ృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 13 వ వార్డు ఇంచార్జి మధు సాయి , 20 వార్డు ఇంచార్జి సుంకన్న , వెంకటేశ్వర్లు, రాధాక ృష?, మునియార్ ఖలీల్ , కామిని మల్లికార్జున , దీపక్ రెడ్డి , బాల వీరయ్య ,రుద్ర , 19 వార్డు పొన్నపురం కాలనీ ఇంచార్జి షేక్ మున్న , తోటరామయ్య , రాంరెడ్డి , 41 వ వార్డు టిడిపి నాయకురాలు పద్మ , పావని మరియు టిడిపి నాయకులు , కార్యకర్తలు , ప్రజలు మున్సిపల్ అధికారులు , సచివాలయ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



## శ్రీశైలంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన

### - డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్

శ్రీశైలం. ఫిబ్రవరి 25 . (నంది పత్రిక ): శ్రీశైలంలో జరుగుచున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందరరేగా అక్కడ ఏర్పాటు చేసిన భద్రత చర్యలను నంద్యాల జిల్లా ఇంచార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ పరిశీలించారు.శ్రీశైలం దేవస్థానంలోని క్యూ లైన్ లు ,గుడి పరిసరాలు పరిశీలించారు. సిసి కెమెరాల కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కర్నూల్ రేంజ్ డీఐజీ తో పాటు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ , డీఎస్పీ రామాంజి నాయక్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి ఉన్నారు.



# మహాశివరాత్రిని పురస్కరించుకొని ఇస్కాల గ్రామ లో నందుల తిరుణాల.

**పాములపాడు ఫిబ్రవరి 25 పల్లె వెలుగు –** పాములపాడు మండలంలోని, ఇస్కాల గ్రామంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని ఈనెల 26, 27, 28 తేదీలలో నందుల తిరుణాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందరరేగా గ్రామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇస్కాల గ్రామం దగ్గర భవనాసి వాగు ఒడ్డున ఉన్న నందీశ్వర ఆలయం దగ్గర జరుగు తిరునాల కార్యక్రమాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 26వ తేదీ బుధవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎర్రగుడూరు చింతల శివారెడ్డి కుమారులచే ఉచిత అల్పాహారము, ఖ్యాతం.రామక ృష? వారు ఉచితంగా మజ్జిగ సరఫరా చేస్తారన్నారు. రాత్రి 7 గంటల నుండి ప్రొద్దుటూరు హనుమాన్ చెక్కభజన బ ృందం వారిచే భజన కార్యక్రమం ఉంటుందన్నారు. 27వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటల నుండి నందీశ్వర స్వామి రథోత్సవము, నందికొల్ల ఉత్సవము జరుగుతుందని, కార్యక్రమంలో మాస్టర్ నారాయణ బ ృందం వారిచే మ్యూజిక్ బ్యాండ్ ఉంటుందన్నారు. 28వ తేదీ శుక్రవారం ఏర్వ.ప్రతాపరెడ్డి దాత సహకారంతో రాష్ట్రస్థాయి వ ృషభ రాజుల పాలబండలాగుడు పద్యాలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలలో ఎంట్రీ ఫీజు 500 రూపాయలు కట్టవలెనన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి– 40,016/–, రెండవ బహుమతి– 30,016/–, మూడో బహుమతి– 20,016/–, నాలుగో బహుమతి– 15,116/–, ఐదవ బహుమతి– 10,016/–, ఆరవ బహుమతి– 5,016 లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ బండ లాగుడు పందాలలో పాల్గొన్న వారికి ఇస్కాల గ్రామ దుర్రోల్ల పెద్ద లక్ష్మయ్య, అక్కమ్మ లు ఉచిత భోజన వసతి కల్పిస్తారు. మరిన్ని వివరాలకు నందీశ్వర ఆలయం రైతు సంఘం, గ్రామ కమిటీ–9866513812, 8309925564, 9550561950 నెంబర్లకు ఫోన్ చేసి కనుక్కోవచ్చునన్నారు.



# కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పాములపాడు మండల అధ్యక్షుడిగా సయ్యద్.షేక్షావలి నియామకం.

**పాములపాడు ఫిబ్రవరి 25 పల్లె వెలుగు :–** కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పాములపాడు మండల అధ్యక్షుడిగా సయ్యద్.షేక్షావలి నీ అధిష్టానం ఉత్తర్వులు మేరకు నియామక పత్రాన్ని నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షుడు జే.లక్ష్మీ నరసింహ యాదవ్ఈరోజుఇవ్వడంజరిగింది. ఈ సందరరేగా నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జె.లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ, యువ నేత రాహుల్ గాంధీ, ఆంధ్రప్రదేశ్ ఏఐసిసి అధ్యక్షురాలు వైఎస్. షర్మిల రెడ్డి ఉత్తర్వుల మేరకు అన్ని కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందరరేగా విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పాములపాడు మండల అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన ఎస్.షేక్షావలి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలా రెడ్డి, నందికొట్కూరు నియోజవర్గ మాజీ



ఎమ్మెల్యే తోగూరు.ఆర్థర్, నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నందికొట్కూరు

నియోజవర్గ ఇన్చార్జి తేనె.నాగరాజు ల సహకారంతో నాకు ఈ అవకాశం రావడం జరిగిందని, వారిద్దరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నా మీద నమ్మకంతో నన్ను కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మైనార్టీలలో రాజకీయ, సామాజిక, ఆర్థిక చేతనం తీసుకొచ్చేందుకు నేను కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం మైనార్టీలకు అందించే సంక్షేమ పథకాలు వారికి సక్రమంగా అందించేందుకు మైనార్టీ సెల్ కృషి చేస్తుందని అన్నారు. అదేవిధంగా ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉస్మాన్ భాష,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జూటూరు తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తలారి రాముడు కుటుంబానికి న్యాయం చేయాలి

## సిఐటియు

**డోన్, ఫిబ్రవరి 25.పల్లె వెలుగు** డోన్ డివిజన్,అవుకు మండలం,ఉప్పలపాడు గ్రామంలో భూ సర్వేలో భాగంగా విధులు నిర్వహిస్తూ విద్యుత్ ప్రమాదానికి గురై మ ృతి చెందిన ఉప్పలపాడు గ్రామ విఆర్ఎ తలారి రాముడు (56) కుటుంబానికి న్యాయం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం, ఎపి.గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం డోన్ డివిజన్ నాయకులు టి.రామచంద్రుడు,ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి బి.రామనాయుడు,డోన్ మండల ఉపాధ్యక్షులు శివశంకర వరప్రసాద్, సహాయ కార్యదర్శి రంగయ్య డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం డోన్ ఆర్డీవో కార్యాలయం నందు డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి జి.అంజన్ బాబు కి వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ అవుకు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో భూ సమగ్ర సర్వేలో భాగంగా సోమవారం భూములను సర్వే చేసేందుకు రెవెన్యూ సిబ్బందితో కలిసి వెళు తున్న సమయంలో తలారి రాముడు భుజంపై ఉన్న భూములను కొలతలు కొలిచే ఇనుప పరికరం రోవర్ పొలంలో క్రిందకు వేలాడుతున్న విద్యుత్తు తీగలకు తగలడంతో అక్కడికక్కడే మ ృతి చెందిన విషయం తెలిసిందేనన్నారు.తలారి రాముడు ఉప్పలపాడు గ్రామంలో గత 30 సంవత్సరాలుగా గ్రామ రెవెన్యూ సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్నాడ న్నారు.అతనికి భార్య తలారి లక్ష్మీదేవి,ఒక కుమారుడు,ఇద్దరు కుమార్తెలు సంతానం ఉండగా వారిలో కుమారుడు రవి కుమార్,కుమార్తె రాజేశ్వరి పుట్టుకతోనే వికలాంగులని వారు జీవితాంతం మంచానికే పరిమితం అని ఆవేదన వ్యక్తం చేశారు.కావున తలారి రాముడు కుటుంబంలో ఒకరికి తక్షణమే ఉద్యోగం ఇవ్వాలని,50 లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని,అదేవిధంగా విద్యుత్ తీగలు క్రిందకు వేలాడుతున్నా పట్టించుకోక నిర్లక్ష్యంగా వ్యవహరించి తలారి రాముడు మ



ృతికి కారకులైన విద్యుత్ అధికారులపై సమగ్ర విచారణ జరిపించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డోన్,ప్యాపిలి విఆర్ఎలు రవికుమార్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ తోనే మాదిగలకు ఆత్మగౌరవం



## ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహళ్లి మహదేవ్

**గోనెగండ్ల పల్లె వెలుగు ఫిబ్రవరి 25** పద్మశ్రీ మందకృష? మాదిగ నేత ృత్వంలోని ఎమ్మార్పీఎస్ పోరాటాల ఫలితంగానే తెలుగు రాష్ట్రాలలో మాదిగలకు ఆత్మగౌరవం దక్కిందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) జిల్లా ఉపాధ్యక్షులు గంజహళ్లి పసెద్దుల మహదేవ్ మాదిగ పేర్కొన్నారు. ఆయన మంగళవారం గోనెగండ్ల మండలంలోని కులుమాల, చిన్న మరివీడు గ్రామాలలో పర్యటించి ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ (ఎం.ఎస్.పి) గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఆయన ఈ సందరరేగా మాట్లాడుతూ 30 ఏళ్ల మాదిగల సుదీర్ఘ పోరాట ఫలితంగా 2024 ఆగస్టు 1 సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిందని ఈ సందరరేగా గుర్తు చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, హక్కుల సాధన, సమస్యల పరిష్కారం మహాజన సోషలిస్టు పార్టీ అధినేత మందకృష? మాదిగ తోనే సాధ్యమన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీలను కలుపుకొని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశించిన బహుజనుల రాజ్యాధికారం వైపు కృష? మాదిగ నాయకత్వంలో పయనిస్తామని స్పష్టం చేశారు. అనంతరం మాదిగ వాడల్లో సమావేశాలు నిర్వహించి గ్రామ కమిటీలను పూర్తి కార్యవర్గంతో ఎన్నుకున్నారు. కులుమాల గ్రామ ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులుగా సుధాకర్ మాదిగ, అధ్యక్షులుగా పెద్దయ్య మాదిగ, ఉపాధ్యక్షులుగా ఏసుదాసు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్ మాదిగ, సహాయ కార్యదర్శిగా భాస్కర్ మాదిగ, కోశాధికారిగా సుందర రాజు మాదిగ, అలాగే మహాజన సోషలిస్టు పార్టీ గ్రామ గౌరవ అధ్యక్షులుగా పెద్ద రంగన్న మాదిగ, అధ్యక్షులుగా కృపానందన్ మాదిగ, ఉపాధ్యక్షులుగా రంగస్వామి మాదిగ, ప్రధాన కార్యదర్శిగా జయన్న మాదిగ, కోశాధికారిగా దేవరాజు మాదిగ లను ఎన్నుకున్నారు. చిన్న మర్రివీడు గ్రామ ఎమ్మార్పీఎస్ గౌరవాధ్యక్షులుగా యోహాను మాదిగ, అధ్యక్షులుగా రాజశేఖర్ మాదిగ, ఉపాధ్యక్షులుగా బజారి మాదిగ, ప్రధాన కార్యదర్శిగా చిన్న గంగన్న మాదిగ, కోశాధికారిగా కృష? మాదిగ లను అలాగే మహాజన సోషలిస్టు పార్టీ గ్రామ గౌరవాధ్యక్షులుగా పెద్ద గంగన్న మాదిగ, అధ్యక్షులుగా క్రిస్టఫర్ మాదిగ, ఉపాధ్యక్షులుగా సుదర్శనం మాదిగ, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు మాదిగ, కోశాధికారిగా చిన్న బజారీ మాదిగలను ఎన్నుకున్నారు.

# టీచర్స్ అండ్ లెక్చరర్స్ ను వేధిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 25** కర్నూలు జిల్లాలోని ప్రైవేట్ టీచర్లు మరియు లెక్చరర్స్ లకు 12 నెలల జీతము సెలవు దినములు అడ్మిషన్లు ఒత్తిడి లేకుండా విద్య సంస్థలకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఆదేశాలు ఇవ్వాలని డీఈఓ ని జిల్లా అధ్యక్షులు చాంద్ భాషా కోరారు అలాగే ప్రైవేట్ టీచర్లను అర్ధాంతరంగా ఉద్యోగాలను తొలగించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యం. సిద్ధరాముడు నాయకులు ఎర్రన్న భాష అబ్దుల్ భాష మధు తదితరులు పాల్గొన్నారు



# ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య ఉండాలి

## మండల వ్యవసాయ అధికారి ఎస్ . రామమోహన్

**మద్రిపాడు ఫిబ్రవరి 25 పల్లె వెలుగు :** మద్రిపాడు మండలంలోని మద్రిపాడు మరియు పల్లవోలు గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమంలో సమావేశం నిర్వహించి ప్రతి రైతు రైతు సేవా కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకో వాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి ఎస్ . రామమోహన్ తెలియజేశారు. విశిష్ట గుర్తింపు సంఖ్య ఉంటేనే వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న అన్ని పథకాలలో రాయితీలు వర్తిస్తాయని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ కె వెంకటేశ్వర్లు వి ఎ ఎ లు లహరి,సురేష్ మరియు రైతులు పాల్గొన్నారు.



# రుద్రవరంలో 4వ రోజు కొనసాగుతున్న పారవేట ఉత్సవాలు.

## అన్నదానం ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యులు

**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 25 పల్లె వెలుగు** అహోబిల లక్ష్మీనరసింహస్వామి పారవేట ఉత్సవాలు మండల కేంద్రం రుద్రవరంలో కొనసాగుతున్నాయి. పారవేట ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గ్రామంలోని అమ్మవారి శాల వైపు స్వామివారి ఉత్సవమూర్తుల పల్లకి రాగ ఆర్యవైశ్యులందరూ స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించి అనంతరం ఉదయం ఫలహారం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చోలవేటి సూర్యనారాయణ, కోశాధికారి పెరుమాళ్ల నరసింహయ్య, కమిటీ మెంబర్లు బింగుమల్ల సురేష్, ఈపూరి రాజు, నల్లగట్ల సుబ్బ నరసయ్య, బోనగిరి కృష?మూర్తి, బైసానీ భరత్, పెరుమళ్ల వెంకట సురేంద్ర, జటూరు యశ్వంత్ మరియు ఆర్యవైశ్య సోదరులు, తదితరులు పాల్గొన్నారు. పారవేట ఉత్సవాల సందరరేగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉత్సవాల సందరరేగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై వరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



# "నంద్యాలలో గ్రాండ్ సైన్స్ కార్నివల్ శాస్త్రవేత్తల ప్రేరణ!"

**పల్లె వెలుగు నంద్యాల వ్యవసాయ విలేఖరి:–** నంద్యాల పట్టణం కాలనీ లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ కార్నివల్ ఫెస్ట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా డాక్టర్ మంజునాథ సీనియర్ సైంటిస్ట్ ముఖ్య అతిథిగా హాజరై సైన్స్ కార్నివల్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందరరేగా సైంటిస్ట్ డాక్టర్ మంజునాథ మరియు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకుబ్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే అన్వేషించే అభిలాష ఉండేదనీ ఆ అభిరుచి ఇవాళ తనని ఈ రోజు ఒక ప్రముఖ సైంటిస్ట్ గా నిలిపిందని తెలిపారు అలాగే... "చిన్నారుల మెదడుల్లో శోధించు – సాధించు" అనే తత్వాన్ని పెంపొందిస్తూ విజ్ఞానం ద్వారా శోధనలు చేస్తూ, భవిష్యత్‌ను నిర్మించుకునేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న రన్నారు ఈ సైన్స్ ఫెస్టులో విద్యార్థులు వివిధ విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టులను రూపొందించి, వాటి ప్రాముఖ్యతను స్వయంగా వివరించడం ఎంతో అభినందనియమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి పాఠశాలలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. "శాస్త్ర విజ్ఞానం మాత్రమే భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేయగలదు, కొత్త అవకా శాలను అందించగలదని డాక్టర్ మంజునాథ ఈ సందరరేగా తెలిపారు. అనంతరం, సైన్స్ ఫెయిర్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థుల విజేతలకు బహుమతులను అందజేస్తూ, "ఈ చిన్నారులు శాస్త్ర పరిశోధనల పట్ల ఆసక్తిని కొనసాగిస్తూ, భవిష్యత్‌లో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ డాక్టర్ .యాకుబ్ , కరెస్పాండంట్ ఇషాక్ వలి ,%ూ్రాఖూహీూ% జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి వివిధ పాఠశాలల కరెస్పాండెంట్స్ , హుస్సేన్ ,మొయిన్ , షాహీంషా వలి, హుస్సేన్ బాషా, ఉత్తెజ్ , ఖాజాహుస్సేన్ , మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# రెండు సిమ్ కార్డులు ఉన్నవాళ్లకి ట్రాయ్ గుడ్ న్యూస్

**పాములపాడు ఫిబ్రవరి 25 పల్లె వెలుగు –** రెండు సిమ్ కార్డులు ఉన్నవాళ్లకి, లేక ఒకే సిమ్ కార్డు ఉన్న వాళ్లకి కూడా ట్రాయ్ గుడ్ న్యూస్ చెప్పిందని, ఇకమీదట వీళ్లు పూర్తి నెలవారి రీఛార్జి చేసుకోవాల్సిన అవసరం లేదని ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ కురువ.రమేష్ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ %ద% తెలుగుదేశం పార్టీ నందికొట్కూరు నియోజవర్గ యువనేత కురువ.రమేష్ మాట్లాడుతూ టెలికాం అథారిటీ ఆఫ్ ఇండియా సిమ్ కార్డు నెంబర్లు రద్దు కాకుండా కేవలం 20 రూపాయల రీఛార్జ్ చేసుకుంటే, కంపెనీలను బట్టి 30 రోజులు, 60 రోజులు, 90 రోజులు, 120 రోజులు వరకు ఉంటాయని, ఇన్కమింగ్ కాల్స్ కూడా వస్తా యన్నారు. గతంలో సిమ్ కార్డులు వాడిన, వాడకపోయినా 28 రోజులకు 150 రూపాయలు, 200, 250, 300, 350 రూపాయల వరకు రీఛార్జి చేసుకోవలసిన పరిస్థితి ఉండేది అన్నారు. దీని కారణంగా చాలామంది రెండు సిమ్ కార్డులకు డబ్బులు వేసుకోలేక పోవడం వలన, ఒక నెంబరు (రద్దు అయిపోయేది)ఎగిరిపోయేది అన్నారు. 12 సంవత్సరాల ముందు ప్రతి సిమ్ కార్డుకు ఎటువంటి బ్యాలెన్స్ లేకపోయినా ఇన్ కమింగ్ కాల్స్ వచ్చేవని, కేవలము అవుట్ గోయింగ్ కాల్స్ కు మాత్రమే రీఛార్జి చేసుకునే పరిస్థితి ఉండేది అన్నారు. ఇప్పుడు ట్రాయ్ తీసుకున్న నిర?యంతో సెల్ ఫోన్లు వాడే వారందరికీ ఇది మంచి గుడ్ న్యూస్ అన్నారు.




# కొలుములపల్లి లో పొలం పిలుస్తోంది కార్యక్రమం.

**బేతంచెర్ల ఫిబ్రవరి 25పల్లె వెలుగు** మంగళవారం నాడు బేతంచెర్ల మండలం కొలుములపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో డోన్ ఎడిఎ అశోక్ వర్ధన్ రెడ్డి పాల్గొన్నారని బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలోఎడిఎ అశోక్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు కూడా విశిష్ట సంఖ్య (యునిక్ ఐడి ) కోసం రైతు సేవ కేంద్రం లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ కిరణ్ కుమార్, ఏఈవోలు మధు , మహమ్మద్ ఎంపీఈవోలు తైశీన్ బేగం మరియు చైతన్య పాల్గొన్నారని తిలియ జేశారు.



# ముగిసిన శిక్షణ తరగతులు

**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 25** మండల కేంద్రం నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అంగాన్ వాడి సిబ్బందికి పిపి–1,పిపి–2 పై శిక్షణ తరగతులు మంగళవారం ముగిశాయి. సిబ్బందికి శిక్షణ ధ ృవీకరణ పత్రాలను ఎంఇఓ–2రాఘునాథ్ చేతుల మీద అందజేశారు. ఈకార్యక్రమంలో డీఆర్పీ నాగరాజు, ఉమేష్,ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుధావతి,సుచరిత,అంగాన్ వాడి సిబ్బంది పాల్గొన్నారు



# ఇటుకులు బట్టీలపై తాహాశీల్దార్ కు ఫిర్యాదు చేస్తే నిర్లక్ష్యం

## కార్యాలయాని కే పరిమితమైన తాహాశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 25** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా,ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ఇటుకుల బట్టీలపై చర్యలు తీసుకోవాలని తాహాశీల్దార్ కు ఫిర్యాదు చేస్తే స్పందించడం లేదని, కార్యాలయానికి పరిమితమైన తాహాశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామని ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నరసింహారెడ్డి, విజేంద్ర తెలిపారు. అనంతరం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటుకుల బట్టి యజమానులు ఇతర రాష్ట్రాల నుండి ఒప్పంద కూలీలు తీసుకొచ్చి ఆ కూలీలకు కనీస భద్రత, బీమా సౌకర్యం, ఇళ్ల సౌకర్యం లేకుండా పాటు బాల కార్మికులైన వారి పిల్లలతో 24 గంటలు పని చేయిస్తున్నారని, ఒప్పంద కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలపై పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని తాహాశీల్దార్ కి గత 10 రోజుల క్రితం స్పందన కార్యక్రమంలో ఫిర్యా దు చేస్తే ఏమాత్రం ఇప్పటివరకు ఇటుకుల బట్టీల వైపు కన్నెత్తి చూడడం లేదని,ఆయన కు ఆదాయంపై ఉన్న శ్రద్ధ పిటిషన్లు పరిష్కరించాలని లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇటుకల బట్టిలో 8 మంది కార్మికులు మరణించిన దీనిపైన సమగ్ర విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇటుకుల బట్టి యజమానులు ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ నిబంధనగా ప్రకారంగా గనుల శాఖ, పరిశ్రమల శాఖ, రెవెన్యూ, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ, అటవీ శాఖ రవాణా శాఖల అనుమతులు ఉండాలి, వాటిని ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలని నిబంధన ఉన్న ఆ నిబంధనలను గాలికి వదిలి జాతీయ రహదారి పక్కన నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పటికైనా తాహసిల్దార్ కార్యాలయానికి పరిమితం కాకుండా కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు ఇచ్చిన ఇటుకల బట్టీల ఫిర్యాదులను క్షుణ?ంగా పరిశీలించాలని అనుమతి లేని బట్టీలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ పట్టణ సహాయ కార్యదర్శి వీరేష్ నరసింహులు, వీరాంజనేయులు,శివ,తదితరులు పాల్గొన్నారు



# మెట్ట ప్రాంత రైతులకు అండాదండా అన్ని ఆయనే

### తన చిరకాల కళ మెట్ట పాలాల్లో సోమశిల జలాలు పరవళ్లు హై లెవెల్ కెనాల్ పూర్తిచేసి మెట్ట ప్రాంతరైతులకు సాగుత్రాగు నీరివ్వాలి

మర్రిపాడు ఫిబ్రవరి 25 పల్లె వెలుగు : అతనొక సాధారణ వ్యక్తి.. వెనుకపడ్డ మెట్ట ప్రాంత రైతుల కోసం తన శక్తి వంచన కృషిచేసి అహర్నిశలు మెట్ట ప్రాంత రైతుల యొక్క జీవనోపాధిపై వారు పడుతున్న కష్టాలను ప్రభుత్వాల చెంతకు దరిచేర్చే దిశగా ప్రతినిత్యం అడుగులు వేస్తూ.. సామాన్యుడి పట్ల అండగా.. దండగా..నిలబడి నిత్యం ప్రజల కోసం పరితపిస్తూ తన 40 ఏళ్ల పోరాట ఉద్యమ జీవితాన్ని మెట్ట ప్రాంత రైతులకు సేవకే అంకితం చేస్తూ .. కష్టం వచ్చింది అని తన వద్దకు చేరిన ప్రతి సామాన్య మానవుడికి అందుబాటులో ఉంటూ.. ప్రజాసేవకే తన జీవితం అంకితం అంటూ నిలబడ్డాడు.. నిలబడుతూ వచ్చారు. ఆ ఉద్యమకారుడు మరెవరో కాదు మర్రిపాడు మండల రైతుసంఘం నాయకుడు మూలివెంగయ్య అని చెప్పుకోవడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. మర్రిపాడు మండలం అసలే జిల్లాలోకల్లా వెనుకబడిన మండలం సరైన నీటి వనరులు లేక వలసలు వెళ్లిన గ్రామాలు లేకపోలేదు. అదే మండలం భీమవరం గ్రామానికి చెందిన రైతు సంఘం నాయకులు మూలివెంగయ్య అనే ఉద్యమకారుడు మండలంలో తనకు ఊహ తెలిసినప్పటినుండి రైతుల పడుతున్న కష్టనష్టాలను తన ప్రశ్నించే గొంతుకతో ప్రభుత్వాలకు వినపడేలా పలు ఉద్యమాలు నిరసనలు రూపంలో తెలిపిన సందరాలేు లేకపోలేదు. గత కొన్ని సంవత్సరాల నుండి ఆనం సంజీవరెడ్డి హై లెవెల్ కెనాల్ ద్వారా మెట్ట ప్రాంత రైతులైన మర్రిపాడు మండల వాసులకు సాగునీటిని అందించేందుకు మొదలుపెట్టిన ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతులకు నీరు అందించాలని పలుమార్లు ఉద్యమాలు నిరసనలు మరియు ప్రభుత్వాల పెద్దల యొక్క ద ృష్టికి చేర్చే దిశగా ఆయన ప్రముఖ పాత్ర పోషించిన ఘటనలు మరువలేనివి. ఏమీ ఆశించకుండా ప్రజల కోసమే ప్రజల బాగోగుల కోసమే అనునిత్యం శ్రమిస్తూ వారి గురించి ఆలోచిస్తూ ఉండటం అందరివల్ల సాధ్యపడని విషయమే అని చెప్పుకోవచ్చు. గత ప్రభుత్వాల మాదిరి కాకుండా ప్రస్తుత మంత్రి నారా లోకేష్ యువకగళం పాదయాత్రలో ఇచ్చిన హామీల ప్రకారం హై లెవెల్ కెనాల్ పనులను సత్వరమే పూర్తి చేసి ఇచ్చిన మాట ప్రకారం మెట్ట ప్రాంత రైతులకు సాగునీరుని అందించే దిశగా అడుగులు వేయాలని ప్రస్తుత ప్రభుత్వాన్ని తన ప్రశ్నించే గొంతుకతో డిమాండ్ చేస్తున్నారు. వారికి అండగా మండల పెట్టప్రాంత రైతులు పూర్తి మద్దతు తెలుపుతూ ఆయన వెంటే మా పయనం అంటూ మెట్టప్రాంత రైతులు ఆయన వెంట అడుగులు వేస్తూ ఉన్నారు. మెట్ట ప్రాంత రైతుల యొక్క ఆశైన సాగుత్రాగు నీరు అందించి



రైతుల ద ృష్టిలో పాలకులు చిరస్థాయిగా నిలిచి పోతారో..? లేక గత ప్రభుత్వాల మాదిరే కాలయాపన చేస్తూ సద్దిపుచ్చుకుం టారో వేచి చూడాలి మరి.!

## గోపవరం మండలం పిపి కుంట వద్ద గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్న ఎక్సేంజ్ అధికారులు...




పల్లె వెలుగు ప్రతినిధి, ఫిబ్రవరి, 25 వారి వద్ద నుండి సుమారు కేజీకి పైగా గంజాయి స్వాధీనం అదుపులోకి తీసుకున్న ఎక్సేంజ్ అధికారులు..... ఈ నేపథ్యంలో .స్మగ్లర్ల నుంచి ఎక్కడ ఎక్కడ విక్రయిస్తారు స్కూల్లో వద్దన లేక కాలేజీల వద్దనా అనే కోణంలో కీలక సమాచారం.రాబట్టే ప్రయత్నంలో ఎక్స్చేంజ్ పోలీస్ అధికారులు

## శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం



కొత్తపల్లి: పల్లె వెలుగు శివరాత్రి పర్వదినమును పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొలను భారతి పుణ్యక్షేత్రంలో ఈనెల 25 నుంచి 26 వరకు శాలివాహన (కుమ్మర్ల)సంఘం ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా కొలను భారతి పుణ్యక్షేత్రంలో జాగరణ సందర్భంగా అల్పాహారము, ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 25, 26 రెండు రోజులపాటు క్షేత్రంలో వచ్చిన భక్తాదులకు అల్పాహారము, అన్నదాన కార్యక్రమం ఉంటాయని తెలిపారు. ప్రతి ఏడాది శాలివాహన సంఘం ఆధ్వర్యంలో దాదాపు 15 ఏళ్ల నుంచి శివరాత్రి సందర్భంగా క్షేత్రంలో అన్నదాన న పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# యాగంటిలో ధ్వజారోహణతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



### ఉచిత లడ్డు ప్రసాద పంపిణీకి శ్రీకారం

బనగానపల్లె ఫిబ్రవరి 25 పల్లె వెలుగు: బనగానపల్లె మండలం ఎర్రమల కొండల్లో వెలసిన మహిమాన్విత శైవ క్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో మంగళవారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణంతో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 25 నుండి మార్చి ఒకటి వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి అంకురార్పణలో భాగంగా గరాలేయంలో శ్రీ ఉమామహేశ్వరస్వామి విగ్రహాలకు, ఎదురుగాఉన్న అలంకార మండపంలోని స్వామివారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలతోపాటు గణపతి పూజ, పుణ్యాహవచనం, త్రిశూల చండీశ్వరార్చన, దీక్ష కంకణధారణలను భక్తి శ్రద్ధలతో చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్తంభం వద్ద ఉత్సవ మూర్తులను కొలువుదీర్చి ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, ముఖ్య అర్చకుడు సత్యనారాయణ శర్మ, సహాయ అర్చకులు లోక్ నాథశర్మ దేవేంద్ర శర్మ, రాఘవేంద్రశర్మ, వేద పండితులు కిషోర్ శర్మలు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానించేందుకు వీలుగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రుడు, పాలకమండలి సభ్యులు, సిబ్బంది ప్రసాద్,రమేష్ బాబు పాల్గొన్నారు.

**ఉచిత ఉచిత లడ్డు ప్రసాదం పంపిణీ** బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సొంత నిధులు వెచ్చించి మూడు రోజులపాటు ఉచితంగా లడ్డూ ప్రసాదం అందించనున్నారు మంగళవారం ఈ లడ్డు ప్రసాద పంపిణీకి



శ్రీకారం చుట్టారు. అదేవిధంగా 25 నుంచి %--% 27 వరకు యాగంటి విచ్చేసే భక్తుల వాహనాలకు టోల్ గేట్ ఫీజు లేకుండా ఫ్రీ ఎంట్రీ సదుపాయం కల్పిస్తున్నారు.భక్తులు క్యూ లైన్లో ఎండతాకిడి తగలకుండా రూ.15 లక్షలతో ఎయిర్ కూలర్లను మరమ్మత్తులు చేశారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల వసతి సదుపాయాలు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను ఆలయ అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

## చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించాలి. ఎంఈఓ చిన్న మద్దిలేటి

### ముగిసిన అంగన్వాడి జ్ఞాన జ్యోతి శిక్షణ తరగతులు



జూపాడు బంగ్లా ఫిబ్రవరి 25 పల్లె వెలుగు అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికహారం అందించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఈఓ చిన్న మద్దిలేటి అన్నారు . మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంగన్వాడి టీచర్ల ఆరవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఎంఈఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ మొదలయ్యేది అంగన్వాడీల దగ్గర అన్నారు. చిన్న పిల్లలకి శారీరిక మానసిక వికాసానికి మెరుగులు దిద్దుతూ పాఠశాలలకు విద్యార్థులను పంపేది అంగన్వాడీల నుంచి అని తెలిపారు. చిన్నారుల%శీ%దరూ ఇష్టముతో బడికి వచ్చే అలవాటును పెంపొందించాలన్నారు. మూడు నుంచి 8 సంవత్సరాల మధ్య వయసు కలిగిన విద్యార్థుల్లో గ్రహణ శక్తి ఎక్కువగా ఉంటుందని. వారికి అక్షరాలు, అంకెలు, పరిచయం చేయాలని సూచించారు. ఆట ,పాట, మాటల ద్వారా బోధన చేస్తూ విద్యార్థుల్లో వివిధ అంశాల పట్ల అవగాహన కల్పించాలని కోరారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి విషయాలన్నిటినీ అంగన్వాడి సెంటర్ లో అమలు చేసి కార్యక్రమాన్ని విజంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఆర్పీలు అంగన్వాడి సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# సొంత భూమి కలిగిన ప్రతి రైతు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి

### -మండల వ్యవసాయ అధికారి కె మహేష్




కొత్తపల్లి: పల్లె వెలుగు: సొంత భూమి కలిగిన ప్రతి రైతు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె మహేష్ అన్నారు మండలంలోని గుమ్మడాపురం మరియు శివపురం గ్రామాల నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు విశిష్ట సంఖ్య నమోదు కొరకు రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలని లేనిచో ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ మరియు పంట నష్టపరిహారాన్ని పొందలేరు ఈ ఫార్మర్ రెసిస్ట్రీ కొరకు రైతులు 1. ఆధార్ కార్డ్ 2. పొలం పాస్ పుస్తకం 3. ఆధార్కు లింకు చేయబడినటువంటి ఫోను వీటిని తీసుకొని రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించవలెను అన్నారు ఈనెల చివరి వరకు గడువు ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు అలాగే వేసవికాలం సమీపిస్తున్నందున పొలాల్లో పంట పూర్తి చేసుకున్న రైతులు లో దుక్కులు చేసుకోవాల్సిందిగా సూచించారు వేసవిలో లోతుగా దుక్కులు దున్నడం వల్ల భూమిలో నిద్ర వస్తా దశలో ఉన్న పురుగులు ఎండవేడికి నశిస్తాయి భూమిలో తేమ నిల్వశక్తి పెరుగుతుంది, నేల కోతకు గురి కాకుండా ఉంటుంది దీంతో పంటకు మేలు చేస్తుంది కావున రైతులందరూ పంట పూర్తి చేసుకున్న వెంటనే లోతుక్కులు చేసుకోవాలని తెలియజేశారు.భూసార పరీక్షలు భూసార పరీక్షలు చేయడం వల్ల నేల పరిస్థితులను తెలుసుకోవచ్చు. మరియు భూమిలో పోషకాల నిలువ స్థాయి తెలుస్తుంది. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బి శివమ్మ బాయి, బి మౌనిక, పశుసంవర్ధక సహాయకులు సరిత, సారా మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మల్యాల మిడ్తూరు గ్రామాల్లో పొలంబడి.

నందికొట్కూరు ఫిబ్రవరి 25పల్లె వెలుగు నందికొట్కూరు మరియు మిడుతూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏపీ ఎస్ఓపి సీఏ డాక్టర్ ఎం ప్రతాప్ రెడ్డి, నందికొట్కూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు సి. విజయ శేఖర్ లు మండల వ్యవసాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమము చేపట్టారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా మల్యాల గ్రామం మరియు మిడుతూరు గ్రామాలలో సెనగ పంట పొలాలను సందర్శించి పప్పు సెనగ పంటను పరిశీలించారు. అనంతరం పప్పు సెనగ శాంపిల్ టెస్టింగ్ కొరకు పంపించినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్షావలి మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## నంద్యాల పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ నూతన మండలాల అధ్యక్షుల నియమాకం

### -జిల్లా అధ్యక్షులు జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 25 . పల్లె వెలుగు :ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పీసీసీ ప్రసిడెంట్ వైస్ షర్మిలా రెడ్డి,మరియు నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్ ఈరోజు నంద్యాల పార్లమెంట్ పరిధిలో ఉన్న నంద్యాల టౌన్, నంద్యాల పార్లమెంట్ లో ఉన్నా అల్ మండల నూతన అధ్యక్షులు నియమించడం జరిగింది. నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో, మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాల వైఫల్యాలపై ప్రజల ద్రుష్టికి తీసుకోని వెళ్లాలని అలాగే త్వరలో జిల్లా అధ్యక్షులు జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్ నియోజకవర్గ స్థాయిలో, మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు అల్ మండలాల అధ్యక్షులకు శిక్షణ తరగతులను కూడ ఏర్పాటు చేయనున్నారని తెలియజేశారు.నంద్యాల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులుగా పఠాన్ సలీం ఖాన్, ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులుగా సుధీర్ పాల్,ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ రూరల్ హుస్సేన్ బాష,నందికొట్కూరు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులుగా షేక్ ఇంతియాజ్ బాష,నందికొట్కూరు కాంగ్రెస్ పార్టీ రూరల్ అధ్యక్షులు బొల్లవరం మనోహర్,డోన్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాదరబోయిని శేఖర్,డోన్ రూరల్ మహబూబ్ హుస్సేన్,చాగలమర్రి మండలం అధ్యక్షులు గౌస్,దొర్నిపాడు మండలం అధ్యక్షులు మీరావలి,రుద్రవరం అధ్యక్షులు పవన్, సిరివెళ్ల మండలం అధ్యక్షులు,జమాల్,శ్రీశైలంమండలం అధ్యక్షులు గలాది వెంకటయ్య,ఆత్మకూరు షేక్ ముంతాజ్ బీ,వెలుగోడు ముల్లా అక్బర్ సాహెబ్,బండిఆత్మకూరు బియ్యగారి జాహీద్,మహానంది శంసూర్,మిడుతూరు దర్జీ రియాజ్ రెహమాన్,కొత్తపల్లి షేక్ ఆతవుల్లా,పాములపాడు సయ్యద్ షేక్ షా ఆలి,జూపాడుబంగ్లా గోరంట్ల రామసుందర రెడ్డి,పగిడాల షేక్ అల్లాబకాస్,పాణ్యం మండలం అధ్యక్షులు గోపాల్ గుర్రమని,గడివేముల మండలం అధ్యక్షులు శ్రీనివాసులు,ఓర్వకల్ మండలం అధ్యక్షులు విశ్వేశ్వర రెడ్డి,కల్లూరు చెన్నయ్య,బనగానపల్లె మండలం అధ్యక్షులు షేక్షా వలి,కోవెలకుంట్ల మండలం అధ్యక్షులు పాపన్న యాదవ్,ఔక్ మండలం అధ్యక్షులు సత్యం,కొలిమిగుండ్ల మండలం అధ్యక్షులు ఓబులేసు,సంజామల మండలం అధ్యక్షులు నాగేష్,ప్యాపీలి మండలం అధ్యక్షులు సెనగల మహేందర్ నాయుడు,బెతంచెర్ల మండలం అధ్యక్షులు ధోని రామాంజినేయులు యాదవ్ ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నియమించింది.

## ఆరో తరగతి లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



జూపాడుబంగ్లా ఫిబ్రవరి 25 పల్లె వెలుగు 2025-26 విద్యా సంవత్సరంనికి ఆంధ్ర ప్రదేశ్ ఆదర్శ పాఠశాల 6 వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు . తేదీ 25-2-2025 నుండి తేదీ 31-3-2025 వరకు ఆన్లైన్ లో అప్లికేషన్స్ స్వీకరిస్తారు. తేదీ 20-4-2025 న మోడల్ స్కూల్, జూపాడు బంగ్లా నందు ఉదయం 10 గంల నుండి 12 గంల వరకు ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తారు. ఎంట్రన్స్ తెలుగు మరియు ఇంగ్లీష్ మాధ్యమం లో నిర్వహించబడును . అడ్మిషన్ కోరువారు ఆన్లైన్లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. ఓసి, బీసీ విద్యార్థులకు రూ 150/- మరియు %ాజ, ాు% విద్యార్థులకు రూ 75/- రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. ఆన్లన్లో అప్లై చేసేటప్పుడు జిల్లా: నంద్యాల మరియు స్కూల్: ఏ పి మోడల్ స్కూల్, జాపాడు బంగ్లా, సెలెక్ట్ చేసుకోవాలి. అప్లై చేసిన నకలు కాపీ మోడల్ స్కూల్ఆఫీస్నందుఇవ్వాలి.వివరాలకు మోడల్ స్కూల్ ఆఫీస్ నందుసంప్రదించగలరు.

## వైపిపీఎం పాఠశాలలో ఘనంగా నిర్వహించిన సరస్వతి పూజ కార్యక్రమం




ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 25 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సరస్వతి పూజ మరియు వీడ్కోలు కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల పూర్వ విద్యార్థి మరియు ప్రస్తుత నంద్యాల డివిజన్ విద్యాశాఖ అధికారి శంకర్ ప్రసాద్ , పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయుడు ప్రస్తుత డోన్ డివిజన్ విద్యాశాఖ అధికారి ఎస్ వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి, విద్యార్థులను ఆశీర్వదిస్తూ, తమ సందేశాన్ని వినిపించారు, తమ పాఠశాలలో నిషా?తులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రత్యేక తరగతుల నిర్వహణ ద్వారా పిల్లలకు పరీక్షకు సంబంధించిన అన్ని రకాలైన మెలకువలు నేర్పారని, విద్యార్థులు కష్టపడి మంచి మార్కులు సాధించి ఉన్నత చదువులు చదవాలని, తద్వారా పాఠశాలకి మంచి పేరు తీసుకురావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుద్రవరం ఎంఈఓ పి వీర రాఘవయ్య తమ సందేశంలో తెలిపారు. మధ్యాహ్నం భోజనం అనంతరం ఏర్పాటు చేయబడిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులందరూ చురుగ్గా పాల్గొని ఎంతో ఉల్లాసాన్ని సంతోషాన్ని పొందారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.

### వి రఘురామూర్తి ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు.

నందికొట్కూరు ఫిబ్రవరి 25 పల్లె వెలుగు మున్సిపల్ ఉద్యోగ కార్మికవేత్తనాల చెల్లింపు, పన్నుల అప్పగింత నిర్వహణ, సాంఘిక భద్రత తదితర అంశాల నిర్వహణ పూర్తిస్థాయిలో మున్సిపల్ శాఖ నే పూర్తి బాధ్యత కలిగి ఉండాలని, ప్రైవేట్ కంపెనీ ఏజెన్సీలకు అప్పచెప్పవద్దని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నిటిని అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రఘురామమూర్తి ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు రఘురామూర్తి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రఘురామమూర్తి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మార్చి మూడవ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు, 6 తేదీన రాష్ట్రవ్యాప్తంగా చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఔట్సోర్సింగ్ పరిశుద్ధ ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ మరియు అలాగే మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాలను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు గోవింద నాగేశ్వరరావు, తిమ్మయ్య, సత్య రాజ్, శ్యామ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ ఏర్పాట్లతో ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి

## ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలు చేయాలి కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ లాంటివి జరగకూడదు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు...**ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా, ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ లోని మిని కానారేన్స్ హాల్ లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి నెల 17 నుండి 31 వ తేదీ వరకు జరిగే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు, మార్చి 17 నుండి 28 వరకు జరిగే పదవ తరగతి ఓపెన్ పరీక్షలకు, మార్చి 3 నుండి మార్చి 15 వ తేది వరకు జరిగే ఇంటర్మీడియేట్ ఓపెన్ పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, పరీక్షల నిర్వహణలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగరాదని పరీక్షల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.. కర్నూలు జిల్లాకు సంబంధించి అన్నిటికీ కలిపి 172 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో 40,776 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. గత రెండు మూడు సంవత్సరాలలో జరిగిన ఇన్సిడెంట్లను ద ృష్టిలో పెట్టుకొని సమస్యాత్మకంగా గుర్తించిన సెంటర్ల వివరాల లిస్టును పోలీసు అధికారులకు, తహసిల్దార్లకు ఇవ్వాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.. ఫ్లయింగ్ స్క్వాడ్ బ ృందాల ఏర్పాటుకు సంబంధించిన ప్రొసీడింగ్ లు ఇచ్చేందుకు డిఆర్ఓ తో కో అర్డినేట్ చేసుకోవాలని కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు.. ప్రతి పరీక్ష కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్స్ దగర అర్మ్డ్ గార్డ్స్ ని ఏర్పాటు చేయాలని, పేపర్ డిస్ట్రిబ్యూషన్ కి ఎస్కార్ట్ తో వెళ్లాలని, పరీక్ష కేంద్రాల పరిధిలో ఉన్న జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాల్సిందిగా కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సౌకర్యం ఉండాలని, పరీక్షా కేంద్రంలో త్రాగు నీటి వసతి కల్పించాలని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సరైన సమయానికి చేరుకునేందుకు అవసరమైన బస్సు సదుపాయాలు కల్పించాలని, రవాణా విషయంలో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల దగ్గర మెడికల్ స్టాఫ్ తో పాటు, ఓఆర్ఎస్, మెడికల్ కిట్లు ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. ప్రశ్నపత్రం లీకేలు కి సంబంధించి ఎలాంటి వదంతులు వచ్చినా వెంటనే కలెక్టర్,



సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారికి తెలియజేయాలని కలెక్టర్ సమాచార శాఖ అధికారులను ఆదేశించారు.. 10వ తరగతి పరీక్షలలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్, మాస్ కాపీయింగ్ జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖలకు కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు...

జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు సంబంధించి పరీక్షల నిర్వహణకు 172 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో 40,776 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. సమస్యాత్మకంగా ఉన్న పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం వారు సీసీ కెమెరాలు ఇవ్వడం జరిగిందని వాటిని కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

సమీక్షలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పశుగ్రాసం దగ్ధం





**కొత్తపల్లి :పల్లె వెలుగు.** మండల కేంద్రంలో పశువుల మేతకోసం సిద్ధంగా ఉంచుకున్న పశు గ్రాసం దగ్ధమైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే గ్రామానికి చెందిన ప్రాతకోట వెంకటరమణ, జి. మల్లయ్యలు ఖరీఫ్ పండించిన వరి గడ్డిని సుమారు 40 ట్రాక్టర్లు లింగాపురం గ్రామం వెల్లే దారిలోని కల్లం దొడ్డిలలో వేసుకున్నారు. మంగళవారం ఆ వరి గడ్డిని వాములు వేసుకొనేందుకు సిద్ధంగా ఉంచుకున్నారు. వారు కల్లం దగ్గర నుంచి భోజనం చేసేందుకు ఇంటికి వెల్లారు.అప్పటికే కల్లంలో పెద్ద పెద్ద మంటలు చెలరేగాయి. కొంత మంది స్థానికులు చూసి వారికి చెప్పారు. వారు అక్కడికి వెల్లే సరికి పశుగ్రాసం మొత్తం మంటల్లో కాలి బూడిదపాలైంది. స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకురావడంతో పక్కన ఉన్న గడ్డివాములకు ముప్పుతప్పిందని గ్రామస్తులు. తెలిపారు.ఎవరైనా దూమపానం చేసేందుకు వేసిన నిప్పు అయిఉంటుందా, కావాలనే ఏవరైనా నిప్పు పెట్టారా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం ఆరు గడ్డివాములు ఈ ప్రమాదంలో కాలిపోగా సుమారు రూ.2లక్షలు ఆస్తినష్టం వాటిల్లిందని బాధితులు వాపోతున్నారు..

# రైతులు రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## - ఉద్యానవన శాఖ అధికారి చందన



**కొత్తపల్లి: పల్లె వెలుగు** మండలంలోని రైతులు ఉద్యానవన శాఖ ద్వారా ప్రభుత్వం అందించే రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారి చందన సూచించారు. మంగళవారం మండల పరిధిలోని గోకవరం గ్రామంలో కూరగాయల తోటలను ఎం పి ఈ ఓ ఇమ్రాన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందరరేగా హార్టికల్చర్ ఏవో చందన మాట్లాడుతూ కూరగాయలు పంటలను వేసుకున్న రైతులకు ఉద్యాన శాఖ నుండి రాయితీలను అందిస్తున్నామన్నారు. ఈ పండించిన కూరగాయలను వారం నుండి పది రోజుల వరకు నిలువ చేసుకునేందుకు సబ్జీ కూలర్లను రాయితీతో అందిస్తున్నామన్నారు. సబ్జి కూలర్లు కరెంట్ గాని సోలార్ పవర్ గాని అవసరం లేకుండా కేవలం నీటితో పనిచేసే పరికరం అన్నారు. ఉద్యాన శాఖ తరపు నుండి వీటికి 50 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. రైతులు ఉద్యాన శాఖ నుండి అందించే పథకాలను సద్వినియం చేసు కోవాలని అన్నారు. అదేవిధంగా మామిడి తోటలలో వచ్చే చీడపీడలపై,పూత పిందె సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శాస్త్రవేత్తలతో రైతు అవగాహన సదస్సును మార్చి ఒకటవ తేదీన నిర్వహిస్తున్నామన్నారు. మామిడి రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు.

# చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడి టీచర్లు పునాది.




## - సోమశేఖర్, ఎంఈఓ 2 అబ్రహం.

**బేతంచెర్ల ఫిబ్రవరి 25 పల్లె వెలుగు..** ప్రస్తుత సమాజంలోఉన్నటువంటి చిన్నారుల భవిష్యత్తుకుఅంగన్వాడీ టీచర్లే పునాది అని బేతంచర్ల మండలంఎం ఈఓసోమశేఖర్,ఎంఈఓ 2 అబ్రహం లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు ప్రవేశపెట్టిన జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం ఈనెల 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు వారం రోజులపాటు బేతంచెర్ల జడ్పీ హైస్కూల్ నందు డిఆర్పిలు వెంకటేశ్వర్ నాయక్, సోమన్న నాగరాజు, రేణుక లతో అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు తిప్పమ్మ రాధమ్మ, ఈశ్వరమ్మ ల సహకారంతో అంగన్వాడి టీచర్లు వారం రోజులపాటు శిక్షణ కార్యక్రమంలో చాలా చురుగ్గా పాల్గొన్నారు. శిక్షణ ఇస్తున్నటువంటి డిఆర్పిలు నేర్పించిన సూచనలు, సలహాలు, మెలకువలను చిన్నారులకు ప్రతిరోజు నేర్పిస్తే, భవిష్యత్తులో ఆ చిన్నారులు మంచి ఉన్నత చదువులు చదవడానికి దోహద పడుతుందని సూపర్వైజర్లు రాధమ్మ, తిప్పమ్మ,ఈశ్వరమ్మలు అన్నారు. చివరి రోజు అయిన బుధవారం నాడు అంగన్వాడి టీచర్లకు వారం రోజులపాటు శిక్షణ ఇచ్చిటు వంటి డిఆర్పిలను ఎంఈఓ లను అంగన్వాడీ టీచర్లు శాలువలతో పూల బొకెన్లతో సన్మానించడం జరిగింది. ఈ సందరరేగా ఎంఈఓలు సోమశేఖర్, అబ్రహం, డిఆర్పిలు వెంకటేశ్వర నాయక్, సోమన్న రేణుక, నాగరాజులు మాట్లాడుతూ వారం రోజులు ప్రభుత్వం ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్న ఈ శిక్షణ కార్యక్రమంలో ఇచ్చిన సలహాలను సూచనలను పిల్లలకు ఆటపాటలతో విద్యాబుద్ధులు నేర్పిస్తే మంచి ఫౌండేషన్ ఏర్పడుతుందని వారు అన్నారు. అంగన్వాడి సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లకు సలహాలు ఇస్తూ అంగన్వాడి సెంటర్లను శుభ్రం చేసుకుంటూ ప్రతిరోజు ఆరోగ్య




సూత్రాలను పాటిస్తూ,చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికరమైన ఆహారాన్ని అందిస్తూ, విద్యను నేర్పిస్తే మంచి ఫలితం చూడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి, శే భా రాణి, లక్ష్మీదేవి, విజయలక్ష్మి అనూష సంతోష ఎన్ కె నాగలక్ష్మి,మధురవాణి ,శ్రీదేవి, జ్యోతి ,మరియమ్మ, శోభారాణి, సరళ , శ్యామల, పద్మావతి, రాధమ్మ, అరుణ, రమాదేవి, గుల్జార్ బి, సుబ్బలక్ష్మి, రాధాదేవి, మేరీ, కళావతి, ఆదిలక్ష్మి, సరస్వతి, నారాయణమ్మ, రామ తులసి, మల్లేశ్వరి, కే లక్ష్మీదేవి, అంజలి, తదితరులు అధిక సంఖ్యలో అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# పిల్లలు ఆరోగ్యంగా ఉండే అలవాట్లను నేర్పాలి.

## మండల విద్యాధికారి రామసుబ్బయ్య.



**మహానంది,ఫిబ్రవరి 25 పల్లె వెలుగు..** పిల్లలు చిన్నతనం నుండే ఆరోగ్యంగా ఉండే అలవాట్లను నేర్పించాలని మండల విద్యాధికారి రామసుబ్బయ్య పేర్కొన్నారు. మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ ఎఫ్ ఎల్ ఎన్ జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆఖరిరోజు మండలంలోని అంగన్వాడి టీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందరరేగా నూతన గరవేతి వేడుక, అన్నప్రాసన, పోషణ వేడుక, ప్రీ స్కూల్ యాక్టివిటీస్, ప్రజా ఆరోగ్య కార్యక్రమం అనే ఐదు అంశాలపై తరగతులను నిర్వహించారు.గరవేతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారి కుటుంబ సభ్యులు ముందుగానే జాగ్రత్తపడి ఆసుపత్రిలో కాన్పులు అయ్యే విధంగా చర్యలు, గరవేతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారం అలవాట్లు, పోషణ పెంపకంలో తీసుకోవాల్సిన అంశాలు,ప్రీస్కూల్ యాక్టివిటీస్ లో పిల్లలు ఉత్సాహంతో చదువుపట్ల శ్రద్ధతో నిర్వహించే అంశాలపై వివరించారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత ను మండలంలోని అంగన్వాడీ టీచర్లు గరవేతి వేడుకను నిర్వహించారు.ఆటలు పాటలు, సాంస్క ృతిక కార్యక్రమాలు, యోగ కార్యక్రమాలు టీచర్ల ద్వారా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యాధికారి-2 నారాయణ, ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, రీసెర్చ్ పర్సన్స్ బాలస్వామి , గోపాలక ృష? రాజశేఖర్, సిఆర్పి తిమ్మయ్య, అంగనవాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో విధులు నిర్వహించాలి ఏఎస్పీ జావలి



**మహానంది ఫిబ్రవరి 25 పల్లె వెలుగు.-** మహానందీశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని ఏఎస్పి జావలి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం పోలీస్ స్టేషన్లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు.4 గురు సీఐలు,8 ఎస్ ఐ లు,98 పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసామన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసులు రెడ్డి,ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి

## - ఎంపీడీవో మేరీ



**కొత్తపల్లి: పల్లె వెలుగు** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం విద్యార్థులకు వడ్డించాలని ఎంపీడీఓ మేరి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలోని ఎంపీపీ పాఠశాలను తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థుల హాజరును పరిశీలించారు. విద్యార్థులతో సదుపాయాలపై ఆరా తీశారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలు అర్థవంతంగా ఉన్నాయాలేదా అని ఆరా తీశారు. విద్యార్థులకు వడ్డించే భోజనాన్ని పరిశీలించారు. వంటగది పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రూచికరమైన, నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం వడ్డించాలని సూచించారు.

# కేజీవీపీలో ఘనంగా సరస్వతి పూజ కార్యక్రమం.

**మద్రిపాడు ఫిబ్రవరి 25 పల్లె వెలుగు :** మద్రిపాడు మండల కేంద్రం లోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో ఘనంగా చదువుల తల్లి సరస్వతి దేవి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు సంగీత న ృత్యల తో అందరినీ అలరించారు.సందరరేగా ప్రిన్సిపల్ లక్ష్మీదేవి మాట్లాడుతూ విద్యసంవత్సరంలో మంచి ఫలితాలు సాధించాలని పూజారిచే ప్రత్యేక పూజలు చేయించడం జరిగింది అని విద్యార్థినీలు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి విద్యాలయానికి మంచి పేరు తీసుకరావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ సరస్వతి దేవి పూజకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని లు పాల్గొన్నారు.



# వెలుగోడులో ఉచిత చికెన్ మేల




**పల్లె వెలుగు.. వెలుగోడు:** పట్టణంలోని స్థానిక మదీనా చికెన్ సెంటర్ యాజమాన్యం షంషీర్ అలీ, జన్నత్ అలీ, ఫిరదోస్ అలీ ఆధ్వర్యంలో ఉచితంగా చికెన్ పకోడా - ఉడికిన గుడ్డు పంపిణీ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ నేడు తమ వంతు సహాయంగా పట్టణ ప్రజానీకానికి 200 కేజీల చికెన్ పకోడా, వుండికించిన 5 వేల కోడిగుడ్లు ఉచితంగా అందజేశారని అన్నారు. ఉచితంగా పంపిణీ చేస్తున్నందుకు ప్రజలు గుమి కూడారు. ఒక గంటలోపే అన్ని పంపిణీ చేశామని మదిన చికెన్ యాజమాన్యం తెలిపారు.

# హైదరాబాద్ జూపార్క్‌లో పెరగనున్న ధరలు

హైదరాబాద్‌లోని నెహ్రూ జంతు ప్రదర్శనశాలలో టిక్కెట్ ధరలు పెరగనున్నాయి. ఈ మేరకు పార్కులో జరిగిన జూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ 13వ గవర్నరింగ్ బాడీలో కీలక నిర?యం తీసుకున్నారు. పెరిగిన ధరలు ఏప్రిల్ 1 నుండి అమల్లోకి వస్తాయని నెహ్రూ జూపార్క్ క్యురేటర్ జె.వసంత ఈరోజు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇకపై జూపార్కు సందర్శనకు ప్రవేశ రుసుము పెద్దలకు రూ.100, పిల్లలకు రూ.40 చొప్పున వసూలు చేయనున్నారు. ఫొటో కెమెరాకు అనుమతి ఇస్తే రూ.150, వీడియో కెమెరా రూ.2,500, సినిమా చిత్రీకరణ కోసం రూ.10 వేలు ఛార్జీని వసూలు చేయనున్నారు. జూపార్కులో రైలు ప్రయాణానికి పెద్దలకైతే రూ.80, పిల్లలకైతే రూ.40గా నిర?యించారు. బ్యాటరీ ఆపరేటెడ్ వాహనం ఎక్కితే పెద్దలకు రూ.120, పిల్లలకు రూ.70 చొప్పున నిర?యించారు. సఫారీ పార్కు డ్రైవ్ సీఎన్జీ బస్సు 20 నిమిషాలకు ఏసీ అయితే రూ.150, నాన్-ఏసీ అయితే రూ.100 చొప్పున వసూలు చేయనున్నారు. 11 సీట్లు కలిగిన కొత్త బ్యాటరీ ఆపరేటెడ్ వాహనం 60 నిమిషాలకు రూ.3,300, 14 సీట్ల బీవోవీ ఎక్స్‌క్లూజివ్ వాహనం అయితే రూ.4,000 వసూలు చేయనున్నారు.

# పాఠశాలల్లో కర్ర భయం

## - చట్టాన్ని ఉల్లంఘిస్తున్న ఉపాధ్యాయులు!




**పల్లె వెలుగు. ఇంచార్జి అనంతపురం ఫిబ్రవరి 25:-** 2%అ౧% రోడ్ లో ఘటన %--% పాఠశాల యాజమాన్యం స్పందించని పరిస్థితి పిల్లలు తరగతి గదిలో కర్రతో భయపడుతున్నారు. 2ఎన్డి రోడ్డలో ట్రిటినిలో జరిగిన ఈ సంఘటనలో ఉపాధ్యాయులు కర్రను ఉపయోగించడం ద్వారా విద్యార్థులపై భయాందోళనలు పెరిగాయి. చట్టం ప్రకారం పాఠశాలలో కర్రను ఉపయోగించకూడదు. అయితే, ఈ నిబంధనలను అమలు చేయకపోవడంతో చిన్న పిల్లలు ఉపాధ్యాయులు మరియు పాఠశాలల పట్ల భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ ఘటనపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కానీ, పాఠశాల యాజమాన్యం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. విద్యార్థుల భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



# మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా మహానందీశ్వరుని బ్రహ్మోత్సవాలు



## ఉదయం సూర్యప్రభ వాహనం,రాత్రి సింహ వాహనంపై కొలువై భక్తులకు దర్శనమిచ్చిన స్వామివార్లు


మహానంది ఫిబ్రవరి 25 పల్లె వెలుగు.- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివారు ఉదయం సూర్యప్రభ వాహనంపై,రాత్రి సింహ వాహనంపై కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర్ అవధాని బృందం,రుత్వికులు ఉదయం నుంచి రాత్రి వరకు విశేష పూజలు చేశారు. మహానందీశ్వర స్వామి గరాలేయంలో విశేష రుద్రాభిషేకం అమ్మవారికి అర్చనలు నిర్వహించారు. అనంతరం స్థానిక అలంకార మండపంలో స్వామి అమ్మవార్లకు విశేష అలంకరణ చేసి సూర్యప్రభ వాహనంపై చేశారు.రాత్రి మహానందీ శ్వర దంపతులు సింహ వాహనంపై కొలువై ఆలయ ప్రాంగణంలో విహరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఓం నమో మహానందీశ్వ రాయ అంటూ భక్తులు భక్తితో ప్రణమిల్లారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో వై మధు, ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి,దేవిక, దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# మల్లన్న స్వామికి గజవాహన సేవ



శ్రీశైలం ఫిబ్రవరి 25 పల్లె వెలుగు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా (25.02.2025) రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు గజవాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో గజవాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడుతాయి. గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య న ృత్యం, ముంబాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత న ృత్యం, వీరభద్రడోలు కుణిత, జాంజ్ పథక్ ( కరా?టక డోలు) కాళికా న ృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గౌరవన ృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు న ృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి.

## గౌరవ హైకోర్టు అడ్వకేట్ కాకర్ల చంద్రశేఖర్ గారిని ఆఫీసు నందు మర్యాదపూర్వకంగా కలిసిన నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు.



పల్లె వెలుగు.కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం లోని గాంధీ నగర్ లోని గల ఆఫీసు నందు గౌరవ హైకోర్టు అడ్వకేట్ కాకర్ల చంద్రశేఖర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రజా సమస్యలను గూర్చి చర్చించడం జరిగింది. ఎమ్మిగనూరులో తాసిల్దార్ ఆఫీస్ లోని పేరుకుపోయిన అవినీతిని గురించి మరియు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు నందు పేరుకుపోయిన అవినీతి గురించి చర్చించి వాటిపై ఉన్నతాధికారులకు అలాగే అవసరమైతే హైకోర్టు నందు కూడా అప్పిలు చేసి సామాన్య ప్రజలకు న్యాయాన్ని అందించే దిశగా వారు చర్చలు జరిపారు. గౌరవ హైకోర్టు అడ్వకేట్ కాకర్ల చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ అర్ధరాత్రి మహిళ ఒంటరిగా సంచరించిన రోజే స్వాతంత్రం వచ్చినట్లునే గాంధీజీ గారు ఎలా అయితే పేర్కొన్నారు అలాగే ప్రతి సామాన్యునికి న్యాయం అందిన రోజే నాకు కూడా స్వాతంత్రం వచ్చిన రోజు అని ఆయన పేర్కొన్నారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షుడు సుమాల చార్లెస్ మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయంలో దళారుల మధ్యవర్తిత్వం ఎక్కువైందని వారిని కట్టడి చేయకపోతే ఇదే అంశాన్ని అవసరం అయితే ఉన్నత అధికారుల గారి ద ృష్టికి తీసుకువెళతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకుడు ప్రసన్నకుమార్ యేసు రాజు మరియు రమేష్ లు పాల్గొనడం జరిగింది.

# "నంద్యాలలో గ్రాండ్ సైన్స్ కార్నివల్ శాస్త్రవేత్తల ప్రేరణ!"

పల్లె వెలుగు. నంద్యాల వ్యవసాయ రిపోర్టర్ ఫిబ్రవరి25:- నంద్యాల పట్టణం %చీ+ూ% కాలనీ లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ కార్నివల్ ఫెస్ట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా %ణతీ% మంజునాథ సీనియర్ సైంటిస్ట్ ముఖ్య అతిథిగా హాజరై సైన్స్ కార్నివల్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు

ఈ సందరరేగా సైంటిస్ట్ %ణతీ% మంజునాథ మరియు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకుబ్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే అన్వేషించే అభిలాష ఉండేదనీ ఆ అభిరుచి ఇవాళ తనని ఈ రోజు ఒక ప్రముఖ సైంటిస్ట్ గా నిలిపిందని తెలిపారు అలాగే... "చిన్నారుల మెదడుల్లో శోధించు - సాధించు" అనే తత్వాన్ని పెంపొందిస్తూ విజ్ఞానం ద్వారా శోధనలు చేస్తూ, భవిష్యత్‌ను నిర్మించుకునేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న రన్నారు ఈ సైన్స్ ఫెస్టులో విద్యార్థులు వివిధ విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టులను రూపొందించి, వాటి ప్రాముఖ్యతను స్వయంగా వివరించడం ఎంతో అభినందనియమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి పాఠశాలలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. "శాస్త్ర విజ్ఞానం మాత్రమే భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేయగలదు, కొత్త అవకాశాలను అందించగలదని %ణతీ% మంజునాథ ఈ సందరరేగా తెలిపారు. అనంతరం, సైన్స్ ఫెయిర్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థుల విజేతలకు బహుమతులను అందజేస్తూ, "ఈ చిన్నారులు శాస్త్ర పరిశోధనల పట్ల ఆసక్తిని కొనసాగిస్తూ, భవిష్యత్‌లో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ డాక్టర్ .యాకుబ్ , కరెస్పాండంట్ ఇషాక్ వలి ,%ూాాాఖూహీూ% జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి వివిధ పాఠశాలల కరెస్పాండెంట్స్ , హుస్సేన్ ,మొయిన్ , షాహీంషా వలి, హుస్సేన్ బాషా, ఉత్తేజ్ , ఖాజాహుస్సేన్ , మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఈశ్వర్ రెడ్డి నగర్: శరవేగంగా సీసీ రోడ్ల నిర్మాణం



ప్రొద్దుటూరు పల్లె వెలుగు. ఫిబ్రవరి 25 ప్రొద్దుటూరు మండలం ఈశ్వర్ రెడ్డి నగర్ గ్రామ పంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీంతో కాలనీ వాసులు చాలా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుతం వచ్చిన 6 నెలలలోనే మా కాలనీలో రోడ్లు వేయించారని ఉన్నతాధికారులకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# శ్రీశైలంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన... కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్





## నంద్యాల జిల్లా ఇంచార్జి ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్

(శ్రీశైలం ఫిబ్రవరి 25 పల్లె వెలుగు.)శ్రీశైలంలో జరుగుచున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందరరేగా అక్కడ ఏర్పాటు చేసిన భద్రత చర్యలను నంద్యాల జిల్లా ఇంచార్జి ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ %ఖూా% కలిసి కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ %ఖూా% పరిశీలించారు. శ్రీశైలం దేవస్థానంలోని క్యూ లైన్ లు ,గుడి పరిసరాలు పరిశీలించారు. కెమెరాల కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ రేంజ్ డీఐజీ గారితో పాటు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ , డీఎస్పీ రామాంజి నాయక్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి ఉన్నారు.

## శివరాత్రి సందర్భంగా ప్రజలకు అన్ని విధాలుగా సహకరించండి డి.ఎస్.పి ఎం ఉపేంద్ర,



నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 25 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో శివరాత్రి సందరరేగా, గురజాల లో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి , బందోబస్తు వచ్చినటువంటి సిబ్బందికి తగిన సూచనలు జారీ చేసి, మరియు బందోబస్తు ఏర్పాటును సమీక్షించిన, ఎమ్మిగనూరు డిఎస్పి శ్రీ ఎం ఉపేంద్ర బాబు ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఆదోని సబ్ డివిజన్ సంబంధించినటువంటి సిబ్బంది ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ సిఐ బీవీ మధుసూదన్ నందవరం ఎస్సై వి శ్రీనివాసులు , పాల్గొన్నారు. ఎండోమెంట్ డిపార్ట్మెంట్ అధికారి పి సి రాంప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## ఎమ్మిగనూరు ఆర్టీసీ కండక్టర్ డ్రైవర్ దురాషేలు

### సాక్షి గణపతి వద్ద బస్సు ఆఫీ దిగు అంటున్న కండక్టర్

(శ్రీశైలం ఫిబ్రవరి 25 పల్లె వెలుగు.) శ్రీశైలంలో ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో బస్టాండ్ లో ఎనిమిదిన్నర గంటల సమయంలో నా పేరు వెల్లటూరి వెంకట శివుడు తండ్రి పుల్లన్న నివాసము శ్రీశైలం దేవస్థానం ఈరోజు అనగా 25వ తేదీన ఉదయం 8గంటల 30 నిమిషాల సమయంలో నేను శ్రీశైలం నుండి ఆత్మకూరుకు వచ్చుచున్నాను ఎమ్మిగనూరు బస్సు ఏపీ 39 జెడ్ 0799నెంబర్ గల బస్సును నేను ఎక్కడం జరిగింది అందులో సీట్ కెపాసిట్ పూర్తి కానప్పటికీ నేను సీట్లో కూర్చొని ఉండగా సీట్లు లేవు నీవు బస్సు దిగు వెళ్లిపో అని కండక్టర్ డ్రైవరు ఇరువురు దిగిపోవాలంటే నాతో గొడవ పడ్డారు నాకు అర్జెంటుగా పని ఉన్నది సీట్లు లేకుండా నిలబడి వెళ్తాను ఆత్మకూరుకి అంటే కూడా వినకుండా నేను సీట్లు ఉన్నాయి కదా అని అడగగా ఇది రిజర్వేషన్ దోర్నాలలో రిజర్వేషన్ ఉన్నవి అంటూ సాక్షి గణపతి వద్దకు రాగానే నన్ను ఫారెస్ట్ లో బస్సు ఆపి దిగిపొమ్మని నన్ను దిగవలసినదిగా ఒత్తిడి చేసి నాపట్ల కండక్టర్ వెంకటేశ్వర్లు అసభ్యకరంగా మాట్లాడుతూ ఒక విధంగా నన్ను ప్రయాణికుని అని చూడకుండా నన్ను ఇబ్బందులకు గురి చేయడంతో పాటు కనీసం మర్యాద లేకుండా ప్రవర్తించడంతో అతి తక్కువ మందితో బస్సును నడిచే విధంగా ఆర్టిసి సంస్థకు నష్టం వచ్చేలాగా తన విధులు విధానాలను కొనసాగించాడు తమ ఆర్టీసీ సంస్థకు చెడ్డ పేరు తీసుకువచ్చే విధంగా నడుచుకుంటున్నాడు కావున ఇతనిపై తగు చర్యలు తీసుకొని మరో కస్టమర్స్ కు ఇలాంటి కండక్టర్లతో డ్రైవర్లతో కష్టాలు రాకుండా ఆర్టీసీ ప్రయాణం మాత్రమే కొనసాగించాలని ఇలాంటి కండక్టర్లు ఉండడం వల్లనే ఎక్కువ శాతం ప్రజలు కరా?టక బస్సులకు టికెట్ తీసుకొని పయనిస్తున్నారు శ్రీశైలంలో 20 మంది ప్రజాప్రయాణికులను సీటు కెపాసిటీ లేదని దించిన కండక్టర్ 20 మంది అంటే ఆర్టీసీకి 5000 నష్టం వాటిల్లినట్టే కదా కనుక శ్రీశైలంలో కొంతమందిని ఆర్టీసీ అధికారులను శ్రీశైలం బస్టాండ్ లో ఉంచి బస్సు యాత్రికులకు ఇబ్బంది కరం లేకుండా బస్సులు ఎక్కించుకునే విధానంగా చూడవలయునని మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడమని మరియు తమ ఆర్టీసీ సిబ్బంది వారు తమ విధివిధానాలను అతిక్రమించకుండా చూడమని వారు బాధ్యతగా వ్యవహరించగా విధి విధానాలను చూడాలని మరియు ఆర్టీసీ సంస్థకు నష్టం వాటిల్లకుండా చూడమని కోరుచున్నాము అలాగే ఆత్మకూర్ ఆర్టీసీ బస్టాండ్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది టికెట్ మీద డ్రైవర్ నెంబర్ 427332. సర్వీస్ నెంబర్ 51248



# జర్నలిస్టుల దాడుల కమిటీ పునరుద్ధరణకి సహకరిస్తా - కలెక్టర్ దివాకర





## - టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద బీమా పత్రాలు అందజేత..

**ములుగు జిల్లా న్యూస పల్లె వెలుగు ఫిబ్రవరి 25** ములుగు జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన కమిటీని త్వరలో పునరుద్ధరిస్తానని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అంద చేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను ములుగు జిల్లా సభ్యులకు ఈరోజు కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ నీ కలిసి జర్నలిస్టుల దాడుల కమిటీనీ పునరుద్ధరించాలని వినతి పత్రాన్ని అందజేసారు.ఈ సందరరేగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మరియు విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం పట్ల తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ నాయకులను కలెక్టర్ ఈ సందరరేగా అభినందించారు.టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు గల సమస్యలను మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ నీ కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్, గౌరవ అధ్యక్షులు పదమటింటి నగేష్,ఉపాధ్యక్షుడు నగపురి హరినాథ్ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు, ఈసీ మెంబర్ అనిల్ కుమార్, సంపంగి సాంబరాజు, గంగ్రత్ విజయకుమార్,పెండెం భిక్షపతి,చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సంస్థ నంద్యాల పట్టణ నవనంది క్లబ్ నూతన అధ్యక్ష, కార్యదర్శి నియామకం...



**నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 25 పల్లె వెలుగు.)** వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సంస్థకు సంబంధించి అన్ని జిల్లాల్లో అన్ని పట్టణాల్లో నూతన క్లబ్బులు ఏర్పాటులో భాగంగా ఉమ్మడి జిల్లాల (కర్నూల్ %ఢ%నంద్యాల )గవర్నర్ ఆర్యన్ బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్త, కార్యదర్శి ఆర్యన్ మలిపెద్ది నాగరాజుల ఆధ్వర్యంలో రాయలసీమలోనే ప్రప్రదమంగా నంద్యాలపట్టణ నవనంది జాగృతి ఇంటర్నేషనల్ క్లబ్ ను ఏర్పాటు చేయడమైనది.ఈ క్లబ్ కు నూతన ప్రధమ అధ్యక్షుడిగా ఆర్యన్ కూరాకు శ్రీనివాస దత్తాత్రేయ, కార్యదర్శి గా ఆర్యన్ వల్లంకొండ సుబ్రహ్మణ్యం లను నియమించడమైనది.ఈ సందరరేగా వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సంస్థ లిఇంటర్నేషనల్ కోశాధికారి ఆర్యన్ డాక్టర్ సుంకు చంద్రశేఖర్ గుప్త చేతుల మీదుగా నూతన అధ్యక్ష కార్యదర్శులకు నియామకపు పత్రము అందజేయడమైనది. త్వరలోనే క్లబ్ యొక్క కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేయాలని తెలిపారు.

# నస్యం ఫ్యామిలీతోనే నంద్యాల అభివృద్ధి

**నందనవనంగా మారుతున్న 38వ వార్డు వై.యస్.**

**ఆర్ నగర్ నందమూరి నగర్**

**వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు**




**నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 25 పల్లె వెలుగు** నంద్యాల టౌన్ స్థానిక 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్%ఢ% నందమూరి నగర్ వార్డు నందు నస్యం ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది అని వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అధికారం వచ్చిన కొద్దీ రోజుల లోపే నస్యం ఫ్యామిలీ ఆధ్వర్యంలో వార్డు ఎంతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు రమణ,జాఫర్, మహేష్,చరణ్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొడ్రాయి ఉత్సవాలకు హాజరైన వరంగల్ ఎంపీ కడియం కావ్య.

**కేసముద్రం, ఫిబ్రవరి 25 పల్లె వెలుగు** మండలంలోని కల్వల గ్రామంలో సోమ, మంగళవారాల్లో నిర్వహించిన బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవాలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. గ్రామానికి చెందిన జిలకర ఏకాంతం ఆహ్వానం మేరకు విచ్చేసిన వరంగల్ ఎంపీ గ్రామ దేవత, బొడ్రాయికి కొబ్బరికాయ కొట్టి గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ సందరరేగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఎంపీని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు బండారు దయాకర్, పెరుమాండ్ల ఎల్లా గౌడ్, కూరెల్లి సతీష్, దామర కొండ ప్రవీణ్, కొంతం శ్రీను, పెరుమాండ్ల చరణ్ గౌడ్, ధరావత్ రవి, వేముల శ్రీనివాస్ రెడ్డి, కనుకుల రాంబాబు, జిలకర శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## రామలింగేశ్వర స్వామి ఆలయానికి రేకుల షెడ్డు ఏర్పాటు.




**కేసముద్రం, ఫిబ్రవరి 25పల్లె వెలుగు:** ఇనుగుర్తి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ప్రసిద్ధ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి గ్రామానికి చెందిన ముత్యాల కేతమ్మ ఉప్పలయ్య ల కుమారుడు ముత్యాల రమేష్ నర్మద నర్మద దంపతులు రూ.15 వేలతో ఆలయానికి రేకుల షెడ్డును ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి సందరరేగా శివుడికి ప్రతి సంవత్సరం కళ్యాణోత్సవం సందరరేగా లక్ష్మీపురం చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వచ్చే భక్తులకు సౌకర్యముగా ఉండేందుకు రేకుల షెడ్డు ఏర్పాటు చేసిన దాత ముత్యాల రమేష్ నర్మద దంపతులను పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.



# వేం నరేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి కవితకు లేదు.

**బిఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ అభివృద్ధి శూన్యం.**

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు**



**కేసముద్రం, ఫిబ్రవరి 25 పల్లె వెలుగు::** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి లను విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు లేదని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం మార్కెట్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు అధ్యక్షతన, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఇతర నాయకులతో కలిసి నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడిన మాటలను ఖండించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ డిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో తీహార్ జైలుకు పోయి తెలంగాణ పరువును బజారు పాలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి కాదన్నారు. మహబూబాబాద్ జిల్లాకి చెందిన 25 మంది మిర్చి రైతులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. మిర్చి పంట ధర కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందని, మాట్లాడే ముందు ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. బిఆర్ఎస్ బిజెపితో ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీలా ఉండే మీకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాకే మహబూబాబాద్ నియోజవర్గం అభివృద్ధి పథం వైపు నడుస్తుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసముద్రం మండలానికి చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృధి ఓర్వలేక స్థానిక నాయకులు కవితని తీసుకొచ్చి ప్రజల మీద కపట ప్రేమ చూపుతున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఎంత మంది రైతుల ప్రాణాలు పొట్టనపెట్టుకునారో ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దశ్రు నాయక్, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మాజీ పీఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, బండారు దయాకర్, వేముల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరక్టర్స్ వసంత రావు, ఓలం రమేష్, ఎండీ అయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, దామరకొండ ప్రవీణ్, మాజీ ఉప్ప సర్పంచ్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, సామ సుధాకర్, వేణు, బెలియా, కనుకుల రాంబాబు, తరాల సుధాకర్, బాలు, బోడ విక్కి, బనిశెట్టి వెంకటేష్, బాల, శ్రీనివాస్, తోట అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న కూరగాయల ప్రసాద దంపతులు”



**శ్రీకాళహస్తి ప్రతినిధి ఫిబ్రవరి 25 పల్లె వెలుగు** శ్రీ కాళహస్తి క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని స్వామి అమ్మవార్ల కళ్యాణం అనంతరం ఉత్సవ మూర్తులు కొండ చుట్టూ (గిరి ప్రదక్షిణ) లో అమ్మవార్లు విడిది చేయు అంజూరు మండపం. శ్రీకాళహస్తీశ్వర క్షేత్రంలో మార్కెట్ ప్రసాద్ దంపతులు పాల్గొనడం జరిగింది.

## మాజీ ఉపసర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

**కేసముద్రం, ఫిబ్రవరి 25 పల్లె వెలుగు:** ఇనుగుర్తి మండల పరిధిలోని లాలు తండా గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ నరేందర్ లాల్ తండ్రి మృతి చెందగ మంగళవారం నరేందర్ కుటుంబానికి మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ పరామర్శించి, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యమయ్యాయి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యమయ్యాయని ఆలే రు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో అప్పులబాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మంద రాంచంద్రయ్య కుటుంబ సభ్యులను ఆమె మం గళవారం పరామర్శించారు. రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యమయ్యాయి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యమయ్యాయని ఆలే రు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో అప్పులబాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మంద రాంచంద్రయ్య కుటుంబ సభ్యులను ఆమె మం గళవారం పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడారు. అన్నం పెట్టే రైతు నేలమీద లేకపోతే భవిష్యత్‌లో కరు వు కాటకాలతో అల్లాడిపోయే ప్రమాదముందన్నారు. రాష్ట్రంలో అధికారుల లెక్కల ప్రకారం 434 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అధికారుల దృష్టికి, బయటకు రాని రైతు ఆత్మహత్యలు ఇంకా ఎన్నో ఉన్నాయన్నా రు. కేసీఆర్ ప్రభుత్వం రైతును రాజును చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మనోధైర్యానిచ్చే ప్రయత్నం చేయాలని, రైతుల అవసరాలను తీర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నెపురెడ్డి నరేందర్‌రెడ్డి, శాగర్ల పరమేశ్, మాజీ సర్పంచ్‌లు నాంసాని సత్యనారాయణ, వీరంతల గోవిందాచారి, ఇమ్మడి మల్లప్ప, మాజీ ఎంపీటీసీలు పలుగు ల నవీన్‌కుమార్, తలారి శ్రీనివాస్, యాకుబ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## శివరాత్రి ఏర్పాట్లపై మంత్రి కొండా సురేఖ సమీక్ష, ఏర్పాట్లపై ఆదేశాలు

రేపు మహాశివరాత్రి సందరరేగా రాష్ట్రవ్యాప్తంగా శైవాలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ మంత్రి కొండా సురేఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శివరాత్రి సందరరేగా ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. వేములవాడ, కాళేశ్వరం, కీసర, ఏడుపాయలు, రామప్ప, పానగల్లు, పాలకుర్తి, వరంగల్ వేయి స్థంభాల గుడి, కాశిబుగ్గ శివాలయం, భద్రకాళి ఆలయం తదితర దేవాలయాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు ఆయా దేవాలయాల్లోని ఏర్పాట్లపై అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం రుద్రాభిషేకం, సామూహిక బిల్వార్చన, రుద్ర హెూమం, ప్రవచనాలతో పాటు క్యూలైన్ మేనేజ్‌మెంట్, తాగునీటి వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, విద్యుత్ వసతి, వాహనాల పార్కింగ్, విద్యుద్దీపాల అలంకరణ, చలువ పందిళ్లు, తాత్కాలిక మరుగుదొడ్లు వంటి వాటిని ఏర్పాటు చేయాలన్నారు.

# ములుగు సన్రైజర్స్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఎస్ ఎస్ సి విద్యార్థుల వీడ్కోలు సమావేశం






**ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**

**హాజరైన హైకోర్టు మాజీ ఏజీపీ గౌతం కుమార్, డీఎస్ఓ జయదేవ్, డాక్టర్ పోరిక రవీందర్**

ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 25 పల్లె వెలుగు:

ములుగు జిల్లా కేంద్రంలోని సన్ రైజ్ పాఠశాల విద్యార్థులు కష్టాన్ని ఇష్టంగా చేసుకొని చదువులో గొప్పగా రాణించి ప్రయోజకులు కావాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి ములుగు పట్టణంలోని సన్రైజర్స్ హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు అధ్యక్షతన జరిగిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు, పాఠశాల ఐదవ వార్షికోత్సవ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు మాజీ ఏజీపీ గౌతమ్ కుమార్, జిల్లా విద్యాశాఖ డిఎస్ఓ అప్పని జయదేవ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పోరిక రవీందర్, ఎండి ఫిజీషియన్ డాక్టర్ శ్రావణ్ కుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరైన సమావేశంలో డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ సరాసరి వంద సంవత్సరాల జీవితంలో మొదటి ఇరవై ఐదు సంవత్సరాలు కష్టపడి చదువుల్లో రాణించినట్లయితే మిగతా డెబ్బై ఐదు సంవత్సరాలు హ్యాపీగా జీవించవచ్చని, మొదటి 25 సంవత్సరాలను ఎంజాయ్ గా తీసుకుంటే మిగతా 75 సంవత్సరాలు కష్టపడాల్సి వస్తుందని కాబట్టి విద్యార్థులు ఒక ప్రణాళికతో, పట్టుదలతో ముందుకు పోవాల్సిన ఆవశ్యకత ఉందని వివరించారు. పరీక్ష హాల్లోకి పోయేముందు ఎలాంటి భయం, సంకోచం లేకుండా పోవాలని చక్కనైన రైటింగ్ స్కిల్స్ తో పేపర్ ప్రజెంటేషన్ చేయాలని సూచించారు. మనం తలుచుకుంటే ఏది కష్టమైంది కాదని కష్టాన్ని ఇష్టంగా భావిస్తే అన్ని సులభమేనని అన్నారు. తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను గౌరవిస్తూ వారి ఆశీస్సులతో ముందుకెళ్లాలని అలాంటివారే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని ఆయన పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కాలేజీ చదువుల్లో ఇష్టమైన గ్రూపును ఎంచుకోవాలని, వయసును ప్రభావితం చేసే కొన్ని అంశాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేస్తూ విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గొప్ప ఆశయం కోసం చక్కగా చదువుకోవాలని అన్నారు. ములుగు మారుమూల ప్రాంతంలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ఉత్తమ విద్యను అందిస్తూ, నైతిక విలువలను నూరిపోస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అనేక కష్టనష్టాలను ఓర్చుకొని విజయవంతంగా పాఠశాలను నిర్వహిస్తున్న కరస్పాండెంట్ పేట్టెం రాజును అభినందించారు. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు తీసుకురావడానికి కృషి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయబృందాన్ని, సిబ్బందిని అభినందించారు. పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లలు చేసిన పాదపూజ కార్యక్రమం గొప్ప అభినందన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్, ఎన్హెచ్ఆర్సి సోషల్ మీడియా టీం కోడిపాక రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, తెలంగాణ ఉద్యమ నాయకులు కోగిల మహేష్, విద్యాశాఖ ప్రతినిధులు విక్రమ్ కుమార్, అంగోతు రాజు, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బలుగూరి జనార్ధన్, పాఠశాల ఫౌండర్ భరత్ కుమార్, మాజీ విఆర్ఓ సూరయ్య, సముద్రాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఎంతో అలరించాయి. 10వ తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు చేసిన పాదపూజ కార్యక్రమం ఎంతో ఎమోషన్, ట్రెడిషన్ గా ముచ్చట గొలిపిందని పలువురు అతిథులు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి విద్యా సంస్థలో నిర్వహించాలని వారు పేర్కొన్నారు.







## వెంకటాపురం మండలం బీఎస్పీ పార్టీ లో చేరికలు

**బహుజన్ సమాజ్ పార్టీ( బి ఎస్ పి )ములుగు జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ**



ములుగు జిల్లా న్యూస్ ఫిబ్రవరి 25 పల్లె వెలుగు: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా %జుజ% మెంబర్ ధనాకర్ కృషితో, మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో సోడి గణేష్, కుర్సం రమేష్, వంకాయల సమ్మయ్య ముడు కుటుంబాలను చేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా %దీూ% పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రాజశేఖర్ వర్మ మాట్లాడుతూ ఈ మూడు కుటుంబాల వారు బహుజన్ సమాజ్ పార్టీ(%దీూ%)లో చేరడం ఎంతో శుభ పరిణామమని ప్రస్తుత పరిస్థితుల్లో బహుజన వాద రాజకీయాల్లో భాగస్వామ్యం అవ్వడం వారి చైతన్యానికి నిదర్శనం అన్నారు. ఈ కుటుంబాలకి బహుజన్ సమాజ్ పార్టీ(%దీూ%)నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. ఎస్టీ ఎస్సీ బీసీ రాజ్యాధికారానికై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్, భద్రాచలం నియోజకవర్గ ఉపాధ్యక్షులు కుమ్మరి రామ్ బాబు, ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు కటి నేత్రానందు, ప్రధాన కార్యదర్శి బొల్లే సతీష్ సోడి గణేష్, పాల్గొన్నారు.



# తు తు మంత్రంగా మంత్రి పి ఎ సస్పెండ్



**మళ్లీ వీధిలోకి తీసుకొని ఇసుక**


**మాఫియా దందా**

ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25పల్లె వెలుగు:

మంత్రి సీతక్క దగ్గర పనిచేస్తూ ఇసుక దందాలో చక్రం తిప్పిన పీఏ సుజిత్ రెడ్డి ఇటీవల సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం సుజిత్ రెడ్డి మళ్లీ విధుల్లో చేరినట్లు సమాచారం.సీఎం రేవంత్ రెడ్డి కుడి భుజంలా మారిన సుజిత్.. ఇటీవల భద్రాచలంలో పట్టుబడిన 16 ఇసుక లారీల వ్యవహారంలో ఆయన హస్తం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పుడు మళ్లీ బయటకొచ్చి రేవంత్ రెడ్డితో సుజిత్ రెడ్డి కలిసి తిరుగుతుండటంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రేవంత్ రెడ్డి సైతం సుజిత్‌ని పేరు పెట్టి పిలిచేంత ఇద్దరి మధ్య దగ్గర బంధం బలపడినట్లు తెలిసింది. సోమవారం మూడుజిల్లాలో సీఎం పర్యటలో సుజిత్ రెడ్డి ఒక్కసారిగా దర్శనం ఇచ్చాడు. దీంతో పైకి మాత్రమే సస్పెండ్‌లు.. లోపల మాత్రం అనుబంధాలంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.



# మహానందీశ్వరుని బ్రహ్మోత్సవాలు















printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com